నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

గురువారం | 17 ఆగస్టు 2017 | విజయవాడ

సంపుటి 10 | సంచిక 288

| పేజీలు 12+12 | వెల: రూ. 5.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష రుతువు, శ్రావణ మాసం, బహుళ, తిథి : దశమి ఉ. 11.03 నక్షత్రం : మృగశిర రా. 10.30, వర్జ్యం ఉ. 6.51 వరకు
రాహుకాలం: మ. 1.30 నుంచి 3.00 వరకు; దుర్ముహూర్తం: ఉ. 9.59 నుంచి 10.50 వరకు తిరిగి మ.3.05 నుండి 3.57 వరకు సూర్యోదయం: ఉ. 6.03 గం; సూర్యాస్తమయం: సా. 6.37 గం.

లవ్ జిహాద్‌పై ఎన్ఐఎ విచారణ



- కీలక ఆదేశాలు జారీ చేసిన సుప్రీం కోర్టు
- హిందూ అమ్మాయిలను ప్రేమలోకి దింపి జిహాదీలు ముస్లిం మతంలోకి మారుస్తున్నారని ఆరోపణలు
- కేరళలో పలు ఘటనలు వెలుగులోకి
- ఓ వివాహం చెల్లదని తీర్పిచ్చిన కేరళ హైకోర్టు
- సవాల్ చేసిన పిటిషనర్
- విచారించిన అత్యున్నత న్యాయస్థానం
- లవ్ జిహాదీపై సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఆదేశం

వివరాలు 11లో

ఎన్నికల్లో ఎవరికీ మద్దతివ్వను



- స్పష్టం చేసిన జనసేన అధినేత పవన్ కల్యాణ్
- జనసేన ఇంకా నిర్మాణ దశలోనే ఉంది
- నంద్యాల అసెంబ్లీ ఉప ఎన్నికల్లో తటస్థం
- కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లోనూ అదే వైఖరి
- 2019 వరకూ ఎటువంటి ఎన్నికల్లోనూ పోటీ చేసేది లేదు
- అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల నాటికి పూర్తి స్థాయి పార్టీగా జనసేన
- ప్రకటన విడుదల చేసిన పవన్ కల్యాణ్

6లో

టిడిపిలోకి గంగుల ప్రతాప్ రెడ్డి?



- నంద్యాల ఎన్నికలకు ముందు వైసీపీకి షాక్
- ఇప్పటికే గంగుల ప్రతాప్‌రెడ్డి సోదరుడు ప్రభాకర్‌రెడ్డికి ఎమ్మెల్సీ సీటిచ్చిన వైసిపి
- అచ్చెన్నాయుడితో కలిసి వచ్చి చంద్రబాబును కలిసిన గంగుల ప్రతాప్‌రెడ్డి
- త్వరలో తెలుగుదేశం పార్టీలో చేరే అవకాశం
- శిల్పా సోదరులు లేని లోటు గంగులతో తీరుతుందంటున్న టిడీపి శ్రేణులు

6లో

చైనా దిగుమతులపై తేలుతున్న లెక్కలు



- దిగుమతి సుంకాలను భారీగా పెంచాలని ఆలోచన
- ఇప్పటికే చైనా వస్తువులను నిషేధించాలని ప్రచారం
- స్మార్ట్‌ఫోన్ల వాడకంతో డేటా చౌర్యం
- జాగ్రత్తగా ఉండాలని కస్టమర్లకు కేంద్రం హెచ్చరిక
- తొలిసారిగా పడిపోయిన వివో, ఒప్పో స్మార్ట్‌ఫోన్ విక్రయాలు
- నిశితంగా పరిశీలిస్తున్న చైనా

వివరాలు 5లో

మా సైనికులు చొరబడలేదు

- లడఖ్‌లో అక్రమ చొరబాటుపై స్పందించిన చైనా
- ఇండియా అబద్ధాలు చెబుతోందన్న డ్రాగన్
- డోక్లాం సమస్యపై రెండు దేశాలూ చర్చించుకోవాలన్న అమెరికా

వివరాలు 11లో

వాడిగావేడిగా నంద్యాల

విశ్వసనీయతే ఆస్తి

- వైసీపీకి ఓటువేసి ధర్మాన్ని గెలిపించడండి
- అబద్ధాలు చెప్పడం నాకు చేతకాదు
- పేదల నోటిదగ్గరి కూడు లాక్కుంటున్న తెలుగుదేశం ప్రభుత్వం
- వైసిపికి ఓటు వేసి చంద్రబాబుకు బుద్ధి చెప్పండి
- నంద్యాల ఎన్నికల ప్రచారంలో జగన్



నంద్యాల, మేజర్‌న్యూస్‌: చంద్రబాబులా అబద్ధాలు చెప్పడం తనకు చేతకాదని, విశ్వస నీయతే తనకున్న ఆస్తి అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ధర్మాన్ని బతికించాలని, వైసీపీని గెలిపించాలని ఓటర్లను కోరారు. ధర్మానికి తోడుగా, అధర్మానికి వ్యతిరేకంగా ఓటు వేయాలని నంద్యాల ప్రజలను ఆయన అభ్యర్థించారు. ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా 8వ రోజు బుధవారం చింత అరుగులో ఆయన రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉప ఎన్నికలు వచ్చే వరకు చంద్రబాబు, ఆయన కొడుకు, మంత్రులను నంద్యాలలో ఎప్పుడైనా చూశారా అని ప్రశ్నించారు. మోసం చేయడం చంద్రబాబు నైజమని, ఎన్నికల్లో ఇచ్చిన మిగతా 6లో

వాళ్లవి కోతిచేష్టలు

- రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్న సీఎం చంద్రబాబు
- విపక్షాలు చెప్పేదంతా అవాస్తవాలే
- భూమా బిడ్డలను ఆశీర్వదించండి
- బ్రహ్మానందరెడ్డిని గెలిపించండి
- నంద్యాల రోడ్‌షోలో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ



(నంద్యాల నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : రాష్ట్రాభివద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు కష్టపడుతున్నారని సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకష్ణ అన్నారు. నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు నియోజకవర్గంలో ఆయన రోడ్ షో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరపురంలో ఆయన మాట్లాడుతూ నంద్యాల అభివద్ధికి తెలుగు దేశం ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఇప్పటికే ఎన్నో అభివద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. రైతులకు రుణాల నుంచి విముక్తి కల్పించిన ఘనత తెదేపా ప్రభుత్వా నిదేనని స్పష్టం చేశారు. ఎన్నికల్లో మిగతా 6లో

భారీ వర్షాలకు బెంగళూరు అతలాకుతలం



- నీట మునిగిన ఐటీ రాజధాని
- 127 ఏళ్లలో ఎన్నడూ లేనంత వర్షపాతం నమోదు
- 1890 తరువాత తొలిసారిగా రెండు రోజులు ఎడతెగని వర్షం
- నగరవ్యాప్తంగా సగటున 14 సెంటీ మీటర్ల వర్షపాతం
- నీట మునిగిన వేలాది అపార్ట్‌మెంట్లు
- సహాయక చర్యలు ప్రారంభించిన ప్రభుత్వం
- వేలమంది నిరాశ్రయులు
- ఆహారం, నీరు అందిస్తున్నామన్న ప్రభుత్వం

వివరాలు 11లో

కుంతియాపై కోమటిరెడ్డి అసంతృప్తి



- 2019 అసెంబ్లీ ఎన్నికల వరకూ ఉత్తమే కెప్టెనన్న కుంతియా
- కుంతియా వ్యాఖ్యలపై అసంతృప్తితో రగిలిపోతున్న సీనియర్లు
- ఆ అధికారం కుంతియాకు లేదంటున్న కోమటిరెడ్డి బ్రదర్స్
- పార్టీ క్యాడర్, ప్రజలకు చేరువగా ఉండే నాయకత్వం కావాలి
- త్వరలోనే రాహుల్, సోనియాల్ని కలుస్తానన్న కోమటిరెడ్డి

6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

ప్రాణాలు తీస్తున్న మోడీ



- చిన్నారులకు గాలిని కూడా ఇవ్వడం లేదు
- మోడీ ప్రభుత్వం వల్ల నేపాల్ దూరమైంది
- శ్రీలంకలో చైనా పోర్ట్ నిర్మిస్తోంది
- విరుచుకుపడ్డ రాహుల్
- ఇందిర క్యాంటీన్లు ప్రారంభం

బెంగళూరు : మంగళవారం ఎర్ర కోట వద్ద ప్రధాని నరేంద్ర మోడీ చేసిన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంపై కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ మండిపడ్డారు. చెప్పుకోవడానికి ఏమీ లేదు కాబట్టే మోడీ తన ప్రసంగ సమయాన్ని తగ్గించారని ఆయన అన్నారు. బుధవారం బెంగళూరులో పర్యటించిన రాహుల్ ఓ సభలో మాట్లాడుతూ, దేశంలో మిగతా 6లో

అమరావతిలో హెల్త్ సిటీ

- అమరావతి సమీపంలోని ఎర్రుబాలెంలో ఇండో - యూకే ఆధ్వర్యంలో వైద్య నగరం
- 150 ఎకరాల్లో మూడు దశల్లో నిర్మాణం
- మొత్తం వ్యయం రూ. 1500 కోట్లు
- తొలిదశలో 50 ఎకరాల్లో ఆసుపత్రి
- 2019లోపు అందుబాటులోకి



(అమరావతి నుంచి సూర్య ప్రధాన ప్రతినిధి) : నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు బుధవారం భూమిపూజ జరిగింది. గుంటూరు జిల్లా మంగళగిరి మండలం యర్రబాలెంలో ఇండో-యూకే ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హెల్త్ సిటీకి ఆ సంస్థ సీఈవో అజయ్ రాజన్ గుప్తా కుటుంబసభ్యులతో కలిసి భూమి పూజ చేశారు. మూడుదశల్లో 150 ఎకరాల్లో నిర్మించే ఆస్పత్రి నిర్మాణానికి మొత్తం రూ.1700 కోట్లు పెట్టుబడి పెట్టనున్నారు. మొదటి దశలో రూ.500కోట్ల వ్యయంతో 50 ఎకరాల్లో అత్యాధునిక ఆస్పత్రి నిర్మించనున్నారు. 2019లోపు తొలిదశ నిర్మాణాలు పూర్తిచేస్తారు. నిర్మాణానికి కావాల్సిన మౌలిక వసతులను సీఆర్‌డీఏ అధికారులు సమకూర్చుతారు. తొలిదశలో 250 పడకల ఆస్పత్రి నిర్మాణం చేయనున్నారు. ఇందులో 20శాతం భూములిచ్చిన రైతులు, స్థానికులకు ఉచితంగా వైద్యం అందించనున్నారు. 2022లోపు మూడు దశల్లో ఆస్పత్రి నిర్మాణం పూర్తికానుంది.

అంతే ఇంతే!



మన నాయకత్వంలో ఇదో అద్భుత విజయం సార్, నంద్యాల ప్రచారానికి వాకుడుందాం

బడుగుల ఉద్యమానికి ప్రభుత్వాలు కదిలేనా..?

- చట్ట సభల్లో రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో బీసీల ఆందోళన
- జనాభా దామాషాప్రకారం రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్
- తెలుగు రాష్ట్రాల్లోనూ జోరందుకున్న బీసీ సంఘాల ఉద్యమం
- ఏపీలో కాపులను బీసీ జాబితాలో కలుపుతామంటున్న బాబు సర్కార్
- రాజకీయ రిజర్వేషన్లు అక్కరలేదంటున్న ఏపీ డిప్యూటీ సీఎం చిన రాజప్ప
- ఉమ్మడి రాష్ట్రంలో ముస్లిం మైనారిటీలకు విద్య, ఉద్యోగ రంగాలకే మొదట రిజర్వేషన్లు
- కొంత మంది కోర్టును ఆశ్రయించడంతో బీసీలకు వర్తించే పథకాలన్నీ వర్తింపజేయాలని ఆదేశం
- బీసీ జాబితాలో చేర్చుతే యుద్ధమేనంటున్న బీసీ సంఘాలు



హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: తెలుగు రాష్ట్రాలలో జనాభా దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంఘాలు ఉద్యమాలను ఉధృతం చేశాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీలో సైతం ఆందోళనలను నిర్వహించి కేంద్రప్రభుత్వానికి బీసీల గొంతును వినిపించాయి. ప్రధాని నరేంద్రమోదీ సైతం బీసీల డిమాండ్లు న్యాయ సమ్మతమైనవేనని, బీసీ సంఘాల నేతలకు వివరించిన సంగతి తెలిసిందే. జాతీయ బీసీ కమిషన్ బిల్లు ఆమోదం కోసం చేస్తున్న కృషి అభినందనీయమని, అలాగే పార్లమెంటులో బీసీ బిల్లు ఆమోదం పొందేలా చొరవ తీసుకోవాలని బీసీ నేతలు ప్రధానికి మొరపెట్టుకున్నారు. ఒక వైపు జనాభా దామాషా ప్రకారం విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు పెంచాలని బీసీలు డిమాండ్ చేస్తుండగా మరో వైపు ఏపీలో బీసీల రిజర్వేషన్లకు గండి కొట్టే ప్రయత్నాలను మొదలు పెట్టింది బాబు సర్కార్. విద్యా, ఉద్యోగ రంగాలలో మాత్రమే రిజర్వేషన్లు కావాలని, రాజకీయ రిజర్వేషన్లు అక్కర లేదని ఏపీ డిప్యూటీ సీఎం చిన రాజప్ప మరో ప్రకటన చేశారు. దీంతో బీసీలు భగ్గు మంటున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కాపులను బీసీ జాబితాలో కలిపితే తమ సామాజిక వర్గానికి అన్యాయం జరుగుతుందని, ఇది చారిత్రాత్మక తప్పిదమని, దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తామని బీసీ సంక్షేమ సంఘం కోర్ గ్రూప్ కమిటీ సమావేశం హెచ్చరించింది. బుధవారం విద్యా నగర్‌లోని బీసీ భవన్‌లో జరిగిన అత్యవసర సమావేశానికి సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య, ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ , డాక్టర్ ర్యాగ అరుణ్, నీల వెంకటేశ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ



కాపులకు కేవలం విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు మాత్రమే కల్పిస్తామని, రాజకీయ రిజర్వేషన్ల (స్థానిక సంస్థల)ను కల్పించబోమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారని, కానీ ఇది ఆచరణలో మిగతా 6లో

అప్పుడు నాకు మీరెంత ముట్టజెప్పారు

ముద్రగడ పద్మనాభం

కిర్లంపూడి, మేజర్‌న్యూస్: తమ జాతి ఆకలి తీరుస్తానని చెప్పి, ఓట్లు వేయించుకుని మమ్మల్ని ఎండలో నిలబెట్టారని కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం విమర్శించారు. కిర్లంపూడిలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇచ్చిన హామీని గుర్తు చేయడానికి పాదయాత్ర చేయదలిస్తే మమ్మల్ని గృహ నిర్బంధంలో ఉంచుతున్నారన్నారు. మాటి మాటికి మీ వెనుక ఎవరో ఉన్నారని ముఖ్యమంత్రి గారు అంటున్నారు గతంలో తాను కాంగ్రెస్ పార్టీలో ఉండి ఉద్యమం నడిపించినప్పుడు నాకు చంద్రబాబు ఎంత ముట్టజెప్పారో చెప్పాలన్నారు. ఈ నెల 14 వ తేదీన శుభవార్త చెబుతారని ఆనందించాను.. కానీ మా జాతి చెవితో అతిపెద్ద కాలీఫ్లవర్ పువ్వులు పెట్టడం జరిగిందని వ్యాఖ్యానించారు. మాకు చెవిలో పువ్వులు పెట్టడం మాని, రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. తమరు అమరావతిలో నిర్మించుకున్న నూతన భవనాన్ని దోచుకోవటానికి మా జాతి అమరావతి రావటం లేదని, మా జాతికి ఇచ్చిన హామీలను గుర్తు చేయటానికి ఛలో అమరావతి నిర్ణయం తీసుకున్నామన్నారు. తమ జాతి ప్రజలను ఎండలో ఉంచి చంద్రబాబు సుఖాలు అనుభవిస్తున్నారని విమర్శించారు. తమ జాతి ఆగ్రహాన్ని కచ్చితంగా చంద్రబాబు చవిచూడాల్సి వస్తుందన్నారు. తమ కుమారుడు మంత్రి పదవి గురించి చంద్రబాబు తహతహలాడారే తమ జాతి రిజర్వేషన్ కోసం తహతహలాడటం తప్పా అని ప్రశ్నించారు. జిల్లాలో సెక్షన్ 30 ,144 సెక్షన్లు అమల్లో వున్నప్పుడు చంద్రబాబు బహిరంగ సభ ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. చట్టాలు సెక్షన్లు తమకు వర్తించవా అని నిలదీశారు. చట్టం అందరికీ చుట్టమే తమకు మాత్రమే కాదని వ్యంగ్యంగా మాట్లాడారు.

ఎవరన్నా వయస్సు పెరిగేకొద్దీ హుందాగా, నిజాయితీగా వ్యవహరిస్తారు కానీ చంద్రబాబు మాత్రం అందుకు విరుద్ధంగా అబద్ధాల చక్రవర్తిగా కొనసాగుతున్నారని విమర్శనాస్త్రాలు సంధించారు. కాకినాడ, నంద్యాల ఎన్నికల్లో ఓటు ఎలా వేయాలో ఆలోచించగలిగే విజ్ఞత మా జాతికి వుందని ఆయన అన్నారు

బాలకృష్ణ అమాయకుడు

- చంద్రబాబు రాసిచ్చిన స్క్రిప్ట్‌నే చెబుతున్నారు
- నంద్యాల ప్రచార రోడ్‌షోలో రోజా విమర్శ
- ముద్దులు పెట్టండి ... కడుపులు చేయండి అనే వారా విమర్శించేది
- బాలయ్యపై రోజా కౌంటర్ ఎటాక్
- కరవుకు ప్యాంట్, షర్ట్ వేస్తే అదే సీఎం
- చంద్రబాబుపై రోజా వివాదాస్పద వ్యాఖ్యలు



నంద్యాల, మేజర్‌న్యూస్: పిల్లనిచ్చిన మామకు వెన్నుపోటు పొడిచిన చరిత్ర చంద్రబాబు నాయుడిదని, అలాంటి చంద్రబాబుకు బాలకృష్ణ ప్రచారం చేయడం దారుణమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే రోజా అన్నారు. నంద్యాల ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా ఆమె బుధవారం పెదకొట్టాలలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా రోజా మాట్లాడుతూ. బాలకృష్ణ అమాయకుడని చంద్రబాబు రాసిచ్చిన స్క్రిప్ట్‌నే చదివారని చెప్పారు. ఓటమి భయంతోనే బాలకృష్ణను చంద్రబాబు వాడుకుంటున్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా బాలకృష్ణ మాట్లాడుతున్నారు. 21మంది ఎమ్మెల్యేలను కోట్ల రూపాయలిచ్చి చంద్రబాబు కొన్నారు. ఇప్పటివరకూ వారితో రాజీనామా చేయించలేదు. ఆ విషయం తెలుసుకోకుండా బాలకృష్ణ ప్రచారం చేస్తున్నారు. ఆయన రాజకీయాలు గురించి మాట్లాడేముందు వాస్తవాలు తెలుసుకోవాలి. ముందుగా చంద్రబాబు నిజ స్వరూపం ఏంటో గుర్తించాలి. ఇంకా ఆమె ఏమన్నారంటే "బాబు వెన్నుపోటుకు, జగన్ విశ్వసనీయతకు మధ్య ఎన్నిక జరుగుతుంది. చంద్రబాబు ఒత్తిడితోనే భూమా నాగిరెడ్డి చనిపోయారు. శోభా నాగిరెడ్డి చివరి రక్తపు బొట్టు వరకూ చంద్రబాబుకు వ్యతిరేకంగా పోరాడారు. కానీ ఇప్పుడు అఖిలప్రియ అవేమీ పట్టించుకోకుండా చంద్రబాబు పంచన చేరారు. నంద్యాల ప్రజలకు మంచి అవకాశం వచ్చింది. ఉప ఎన్నిక ద్వారా చంద్రబాబుకు తగిన బుద్ధి చెప్పాలి. ఎవరు కొడితే దిమ్మతిరిగి మైండ్ బ్లాంక్ అవుతుందో వాళ్లే నంద్యాల ప్రజలు. నంద్యాల దెబ్బకు చంద్రబాబు అబ్బా అనాలి. ఎదురు దెబ్బలు తింటూ, నైతిక విలువలతో ముందుకు వెళుతున్న జగనన్న నిలబెట్టిన శిల్పా మోహన్ రెడ్డి వెంట ఉందాం. న్యాయం, ధర్మం వైపు ఉందామని నిరూపించుకుందాం. వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్ రెడ్డికి ఓటు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపిద్దాం అని పిలుపునిచ్చారు. ఈ ప్రచారంలో పార్టీ ఎంపీ బుట్టా రేణుక కూడా పాల్గొన్నారు

నంద్యాల ఉప ఎన్నికకు సమయం దగ్గర పడుతున్నకొద్దీ రాష్ట్ర రాజకీయం రసవత్తరంగా మారుతోంది. అధికార, ప్రతిపక్ష నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఈ నేపథ్యంలోనే హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణపై వైసీపీ ఎమ్మెల్యే రోజా ఘాటైన వ్యాఖ్యలు చేశారు. నంద్యాల ఉపఎన్నిక ప్రచారం సందర్భంగా వైసీపీనుద్దేశించి బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలకు రోజా కౌంటర్ ఇచ్చారు. మహిళలను బాలకృష్ణ అగౌరవ పరుస్తున్నారని ఆరోపించారు. ఆడపిల్ల కనిపిస్తే ముద్దులు పెట్టండి, కడుపులు చేయండని అంటారు అలాంటి వ్యక్తికి వైసీపీని విమర్శించే స్థాయి లేదన్నారు. ఇదే సమయంలో బాలకృష్ణ అమాయకులు అని, ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్‌ను చదువుతారని వ్యాఖ్యానించారు. తల్లిపాలు తాగి రొమ్ములు గుద్దారని టీడీపీ నుంచి వైసీపీలోకి చేరిన శిల్పా చక్రపాణినుద్దేశించి బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలపై రోజా అంతే ఘాటుగా స్పందించారు. తల్లిపాలు తాగి రొమ్ములు గుద్ది టీడీపీలో చేరిన ఆదినారాయణ రెడ్డి, అఖిల ప్రియ, అమర్‌నాథ్ రెడ్డిలను పక్కన పెట్టుకొని బాలయ్య డైలాగ్‌లు కొడుతున్నారని రోజా విమర్శించారు. వైసీపీ నుంచి టీడీపీలోకి లాక్కున్న ఆ ముగ్గురిని పక్కన పెట్టుకొని టీడీపీని వదిలిన శిల్పా సోదరులపై కామెంట్ చేయడం ఘోరం అని వ్యాఖ్యానించారు. టీడీపీలోకి ఎందుకు వెళ్లారంటే చెప్పుకోలేని స్థితిలో భూమానాగిరెడ్డి కుటుంబం ఉందన్నారు. భూమా నాగిరెడ్డి మృతికి కారణమైన చంద్రబాబు పక్కన వుండి తమకు ఓటేయమని అఖిలప్రియ అడగడం బాధాకరమన్నారు. నంద్యాల ఓటర్లు మూడేళ్ల ప్రజాకంటక పాలనకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఏ శోభక్కనైతే చంద్రబాబు కష్టాలు పెట్టారో అదే చంద్రబాబు పక్కన నిలబడి అఖిలప్రియ శోభక్క ఫోటో పెట్టుకొని ఓట్లు అడుగుతోందని వ్యాఖ్యానించారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ ఎమ్మెల్యే రోజా విరుచుకుపడ్డారు. బుధవారం నంద్యాల ఉప ఎన్నిక ప్రచారంలో పాల్గొన్న రోజా సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే బాలకృష్ణ, నంద్యాల టీడీపీ నేతలనుద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కరువుకు ప్యాంట్, షర్ట్ వేస్తే. అది చంద్రబాబు అని వ్యాఖ్యానించారు. మూడేళ్ల పాలనలో రాష్ట్రాన్ని ఇష్టారీతిన దోచుకున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పడ్డ నాటినుంచి ఇప్పటి వరకు 600 హామీలిచ్చిన చంద్రబాబు ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. బాలమృతం పథకాన్ని కూడా అమలు చేయలేని దౌర్భాగ్య పరిస్థితి ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొందన్నారు. దీనికి చంద్రబాబే కారణమని ఆరోపించారు. ఈ రోడ్లపై నడవవద్దని టీడీపీ నేతలు అంటున్నారు ఇవేమైనా ఖర్జూరపు నాయుడు సొమ్ముతో వేసినా రోడ్లా అని టీడీపీ నేతలను ప్రశ్నించారు. సీఎం చంద్రబాబు రాయలసీమ ద్రోహి అని, నంద్యాల ఎన్నికల్లో టీడీపీని ఓడించి వారికి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు.


దేశంలో, రాష్ట్రంలో భూస్థాపితమైన కాంగ్రెస్

పంచాయతీ రాజ్ శాఖ మంత్రి జూపల్లి



హైదరాబాద్, మేజర్‌న్యూస్:దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ భూస్థాపితమైందని రాష్ట్ర పంచాయితీ రాజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. రాష్ట్రంలో ఉనికి కోసమే ఆపార్టీ నేతలు అనవసర రాద్ధాంతాన్ని చేస్తున్నారని ఆయన ఎద్దేవ చేశారు. పాలమూరు ప్రాజెక్టుల వైఖరి విచిత్రంగా ఉందన్నారు. పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణాన్ని అడ్డుకునేవిధంగా విపక్షాలు చేస్తున్న రాద్ధాంతాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. విపక్ష నేతల నరనరాల్లో సమైక్యవాదమే ప్రవహిస్తోందని ఆయన విమర్శించారు. సమైక్యవాద కళ్లతో చూస్తూ టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సాగునీటి ప్రాజెక్టులపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు జీవోలో మార్పులు చేయలేదన్న ఆయన, డిండి ప్రాజెక్టుతో నల్గొండ జిల్లాకు నీరు తీసుకెళ్తే తప్పేంటి? అని ప్రశ్నించారు. కోర్టు కేసులతో కాంగ్రెస్ నేతలు ప్రాజెక్టుల నిర్మాణాన్ని అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఆరునూరైనా సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి తీరుతామని జూపల్లి చెప్పారు. కోటి ఎకరాల మగాణమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా విపక్షాలెన్ని అడ్డంకులు సృష్టించినా సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరందిస్తామన్నారు.

'తెలంగాణలో అరాచక పాలన'



పాహైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణలో అరాచక పాలన కొనసాగుతోందని టీ-పీసీసీ ఉపాధ్యక్షుడు మల్లురవి విమర్శించారు. అధికార పార్టీ అండ చూసుకొని పోలీసులు రెచ్చిపోయి, రాజ్య హింసకు పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు. ఇకపై ఇదే విధానం కొనసాగితే ప్రజల చేత పోలీసులకు తగిన విధంగా బుద్ధి చెప్పాల్సిన పరిస్థితి నెలకొంటుందన్నారు. సూర్యాపేట జిల్లాలోని గాంధీ విగ్రహం ముందు శాంతియుతంగా నిరసన తెలువుతున్న మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి పట్ల పోలీసుల అనుచితంగా ప్రవర్తించడం దారుణమని మల్లురవి అన్నారు. డీఎస్పీతో పాటు ఘటనతో సంబంధం వున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. దామోదర్‌రెడ్డిని రాజకీయంగా ఎదుర్కోలేక మంత్రి జగదీష్‌రెడ్డి అణచివేయలని చూస్తున్నారని ఆరోపించారు. ఉద్యమకాలంలో కూడా ఇంతటి నిర్బంధాన్ని చూడలేదన్నారు. పోలీసుల తీరుపై ఎన్‌హెచ్‌ఆర్సీకి ఫిర్యాదు చేస్తామని మల్లురవి తెలిపారు.

'కాకినాడ ఎన్నికల్లో వైసీపీదే విజయం'



కాకినాడ, మేజర్‌న్యూస్: కాకినాడ మున్సిపల్ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీయే విజయం సాధిస్తుందని ఆ పార్టీ సీనియర్ నేత ధర్మాన ప్రసాద రావు ధీమా వ్యక్తం చేశారు. అభ్యర్థుల ఎంపికలో సమన్యాయం పాటించామన్నారు. పార్టీ అభిప్రాయాలను స్థానిక నేతలు, కార్యకర్తలు స్వాగతించారన్నారు. అభ్యర్థుల ఎంపిక కోసం విస్తృతస్థాయిలో అభిప్రాయాలు సేకరించామని ధర్మాన తెలిపారు. చంద్రబాబు మూడున్నరేళ్ల దుర్మార్గ పాలనపై తీర్పిచ్చే సమయం ఆసన్నమైందన్నారు. కాకినాడ ప్రజలు చంద్రబాబుకు తగిన గుణపాఠం చెప్పాలని ధర్మాన పిలుపునిచ్చారు. ప్రజలు, ప్రతిపక్షాలు, అధికారులకు తెలియకుండా టీడీపీ సర్కార్ రహస్యంగా వందలాది జీవోలు జారీ చేయడం దారుణమన్నారు. అంతకు ముందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అభ్యర్థుల జాబితాను విడుదల చేశారు. అభ్యర్థులకు బీ ఫారాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు ధర్మాన ప్రసాదరావు, బొత్స సత్యనారాయణ, పిల్లి సుభాష్ చంద్రబోస్, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, కురసాల కన్నబాబు, చెలమలశెట్టి సునీల్, ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, ముత్తా శశిధర్, వేణుగోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

ఏపీలో కాపులను బీసీ జాబితాలో చేర్చితే బీసీలకు అన్యాయమే : ఆర్. కృష్ణయ్య



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కాపులను బీసీ జాబితాలో కలిపితే తమ సామాజిక వర్గానికి అన్యాయం జరుగుతుందని, ఇది చారిత్రాత్మక తప్పిదమని, దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తామని బీసీ సంక్షేమ సంఘం కోర్ గ్రూప్ కమిటీ సమావేశం హెచ్చరించింది. బుధవారం విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో జరిగిన అత్యవసర సమావేశానికి సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య, ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ కాపులకు కేవలం విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు మాత్రమే కల్పిస్తామని, రాజకీయ రిజర్వేషన్ల (స్థానిక సంస్థల)ను కల్పంచబోమని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారని, కానీ ఇది ఆచరణలో సాధ్యం కాదని చెప్పారు. ఎందుకంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మైనార్టీలను బీసీ జాబితాలో కలిపినప్పుడు వారికి విద్యా, ఉద్యోగాలలో మాత్రమే రిజర్వేషన్లు కల్పించే విధంగా జీవో జారీ చేశారు...కానీ..! కొంతమంది మైనార్టీలు కోర్టుకు వెళ్లి స్థానిక సంస్థలలో కూడా బీసీ కోటా కావాలని కేసులు వేశారని, దీంతో హైకోర్టు బీసీలకు వర్తించే అన్ని సదుపాయాలు కల్పించాలని తీర్పు ఇచ్చిన సంగతిని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కో-ఆర్డినేటర్ డాక్టర్ ర్యాగ అరుణ్‌తో పాటు పలువురు బీసీ సంఘాల నేతలు పాల్గొన్నారు.

డీఎస్సీ నిర్వహణకు టీఆర్ఎస్ సర్కార్ సన్నాహాలు


- అధికారంలోకి వచ్చిన మూడేళ్ల తరువాత డీఎస్సీ
- గత ఐదేళ్లుగా డీఎస్సీ ఊసే లేదు
- డీఎస్సీ కోసం నిరుద్యోగుల ఎదురుచూపు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేయాలని టీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించింది. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడేళ్ల అనంతరం తొలిసారిగా డిఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించేందుకు రెడీ అవుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయుల పోస్టులను పెంచాల్సిందేనని ముఖ్యమంత్రి కేసిఆర్, పాఠశాల విద్యాశాఖ అధికారులను ఆదేశించడంతో నోటిఫికేషన్ జారీకి కసరత్తు ప్రారంభించారు. ఉపాధ్యాయ ఖాళీల సంఖ్యపై ప్రాథమికంగా ప్రభుత్వం అవగాహనకు రావడంతో పరీక్ష నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. రాష్ట్రంలో 2015 వరకు ఉన్న 8వేల 972 ఖాళీలు భర్తీ చేయడానికి సర్కార్ సన్నద్ధమవుతోంది. 2016 నుంచి ఇప్పటి వరకు ఏర్పడిన ఖాళీలతో మరో డీఎస్సీ చేపట్టాలని భావిస్తున్నారు. అయితే పాతజిల్లాలు, కొత్త జిల్లాలకు సంబంధించిన అంశంపై న్యాయస్థానాల్లో చిక్కులు తలెత్తకుండా చూసుకోవాలని అధికారులకు విద్యాశాఖ మంత్రి కడియం సూచించారు. టీచర్ పోస్టులు మరీ తక్కువగా ఉండటంతో, ఖాళీ పోస్టులపై పూర్తి వివరాల కూడిన నివేదిక అందజేయాలని అధికారులను కడియం ఆదేశించారు.

గత ఐదేళ్లుగా డీఎస్సీ నిర్వహించకపోవడంతో లక్షలాది మంది నిరుద్యోగులు ఆశగా ఎదురు చూస్తున్నారు. తెలంగాణ సర్కార్ అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడిచింది. డీఎస్సీపై ప్రభుత్వం పలు ప్రకటనలు చేసినప్పటికీ, అవి కార్యరూపం దాల్చలేదు. దాంతో సర్కార్‌పై నిరుద్యోగుల్లో ఆగ్రహావేశాలను వ్యక్తం చేస్తున్నారు. నిరుద్యోగుల్లో నెలకొన్న వ్యతిరేకత నుంచి బయటపడేందుకు ప్రభుత్వం త్వరలోనే డీఎస్సీ నిర్వహించాలని నిర్ణయించింది. ఒకేసారి మెగా డీఎస్సీ నిర్వహించాలా?, లేక వెంటవెంటనే రెండు డీఎస్సీలు నిర్వహించాలా?? అన్నదానిపై ప్రభుత్వ యంత్రాంగం తర్జన భర్జన పడుతోంది. చివరికి రెండు మార్లు వేర్వేరుగా డీఎస్సీలు నిర్వహించడానికే టీఆర్ఎస్ సర్కార్ ప్రభుత్వం మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది.

19న నంద్యాలలో సీఎం చంద్రబాబు రోడ్ షో



అమరావతి, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు నంద్యాల పర్యటన ఖరారైంది. ఈనెల 19వతేదీన ఆయన నంద్యాలకు చేరుకుంటారు. 20వతేదీ మధ్యాహ్నం వరకు అక్కడే ఉంటారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మనందారెడ్డి గెలుపును కాంక్షిస్తూ జరిగే రోడ్ షోలలో చంద్రబాబు పాల్గొంటారు. అలాగే 20వతేదీ ఉదయం పార్టీ నేతలతో సీఎం చంద్రబాబు సమావేశం నిర్వహించనున్నారు

విద్యా రంగంపై నిర్లక్ష్యం తగదు: బీజేపీ

హైదరాబాద్, మేజర్‌న్యూస్: టీఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగంపై పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాకేష్ రెడ్డి విమర్శించారు. బుధవారం ఆయన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాలు అనే మూడు అంశాలపైనే తెలంగాణ ఉద్యమం కొనసాగిందని, దీంతో ప్రత్యేక రాష్ట్ర ఏర్పడితే మన ఉద్యోగాలు మనకు వస్తాయని ఆశించిన యువత తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. టీఆర్ఎస్ అధికారంలోకి వస్తే ఇంటికో ఉద్యోగం ఇస్తామని కేసీఆర్ హామీ ఇవ్వడంతో తమ కలలు నెరవేరుతాయని భావించిన యువత 2014 ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు పట్టం గట్టారని తెలిపారు. అధికారం చేపట్టి మూడేళ్లు గడుస్తున్నా.. ఇంత వరకు ఉద్యోగ ప్రకటనలు చేయడం తప్ప నియమకాలను చేపట్టడం లేదని ఆయన ఆరోపించారు. ఈ మూడేళ్ల కాలంలో 27,660 నియామకాలు చేశామని ముఖ్యమంత్రి స్వయంగా చెప్పారని, ఉద్యోగ నియామకాల పై ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో నియామకాలు లేక, దీంతో యూజీసీ నుండి రావాల్సిన నిధులు రాక యూనివర్సిటీ విద్యా వ్యవస్థ నిర్వీర్యం అవడమేగాక రాష్ట్రంలో పేరుగాంచిన ఉస్మానియా, కాకతీయ వంటి విశ్వవిద్యాలయాలు న్యాక్ గుర్తింపు రాక తమ ప్రాభవాన్ని కోల్పోతున్నాయని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విశ్వవిద్యాలయాలలో ఉన్న ఖాళీలను గుర్తించి వెంటనే భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

పోరాటాలు... కొత్త నాయకత్వం అన్వేషణ

- బలోపేతం కోసం కాంగ్రెస్ అధినాయకత్వం వ్యూహాలు
- జనం మద్దతు లభించేవరకు నిరంతర పోరాటాలు
- ఏఐసిసి నుంచి దిశదశ నిర్దేశం
- నేరుగా పర్యవేక్షణ చేస్తున్న కాంగ్రెస్ అధిష్ఠానం
- భవిష్యత్తుపై ఆశలతో ముందుకు ?



హైదరాబాద్, మేజర్ న్యూస్: కష్టాల్లో అండగా నిలిచిన తెలుగు ప్రజలు ప్రస్తుత పరిస్థితుల్లో వారి పక్షాన పోరాడితే ఎందుకు ఆదరించరు అన్న ధీమాతో ఏపి రాష్ట్రంపై కాంగ్రెస్ అధినాయకత్వం ముందుకెళ్తోంది. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ తుడిచిపెట్టుకొనిపోయిన సమయంలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలు కాంగ్రెస్‌తోనే నిలబడ్డారు అన్న సందర్భాన్ని ఆ పార్టీ నేతలు గుర్తుచేస్తున్నారు. ప్రస్తుతం సర్వంకోల్పోయిన ఏపిలో తిరిగి ఆ రాష్ట్ర ప్రజలు ఆదరిస్తారన్న ధీమాతోనే కాంగ్రెస్ అధినాయకత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఏపి రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం నిరంతరం పోరాటం చేయడం, నేతల వలసల వల్ల పార్టీకి నష్టం జరిగిన ప్రాంతాల్లో కొత్త నాయకత్వం ఏర్పాటు చేసుకోవడమే ప్రధాన లక్ష్యంగా ఏపి కాంగ్రెస్‌ను ఆ పార్టీ అధిష్ఠానం దశదిశ నిర్దేశం చేస్తున్నట్లు తెలుస్తోంది. అదే సందర్భంలో ప్రజల పక్షాన ఏపి కాంగ్రెస్ నాయకత్వం చేస్తున్న పోరాటాలు భేషుగ్గా ఉన్నాయని ఆ పార్టీ అధిష్ఠానం పేర్కొంటోందని తెలుస్తోంది. రాష్ట్ర విభజన బిల్లులోని హామీలపై నిరంతర పోరాటం చేస్తున్న ఎప్పటికప్పుడు ఉత్పన్నమయ్యే ప్రజా సమస్యలపైనా దృష్టిసారించాలని ఏపి కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి ఆ పార్టీ అధిష్టానం హుకుం జారీచేసినట్లు తెలుస్తోంది. పార్టీ బలంగా ఉండాలంటే పార్టీని క్షేత్రస్థాయిలో విస్తరింపజేయాలని కూడా ఏపి కాంగ్రెస్‌కు ఆ పార్టీ అధినాయకత్వం సూచనలు చేసినట్లు తెలుస్తోంది. ఏపిపై కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

యువరక్తం...?

పార్టీలోకి యువరక్తాన్ని ప్రోత్సహించాలని ఏపి కాంగ్రెస్ నాయకత్వం సమాలోచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర విభజన అనంతరం మెజార్టీ కాంగ్రెస్ పార్టీ నేతలు టిడిపి, బిజెపి, వైసిపిలోకి వెళ్లిన విషయం తెలిసిందే. ఉన్న కొద్దిమంది సీనియర్ నేతలు సైతం సార్వత్రిక ఎన్నికల్లో పార్టీకి వచ్చిన ఫలితాలతో వారు సైతం పార్టీని వీడారు. ఏపార్టీలో పోలేక, ఇతర పార్టీలో ఇమడలేమన్న భావనతో ఉన్న నేతలే ఏపి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. ఏపి రాష్ట్రానికి ప్రత్యేక హోదా విషయంలో అన్ని పార్టీల కంటే ఏపి కాంగ్రెస్ పార్టీయే తొలిసారిగా కథనరంగంలోకి దిగింది. దీంతో ఏపికి ప్రత్యేక హోదా సెంటిమెంటును రాష్ట్రంలో రగిల్చగలిగామని ఏపి కాంగ్రెస్ పార్టీ నాయకత్వం పేర్కొంటోంది. ఈ సెంటిమెంటు, ప్రత్యేక హోదా క్రెడిట్ అంతా తన ఖాతాలో వేసుకోవాలని చూస్తున్న ఏపి కాంగ్రెస్ పార్టీ నాయకత్వం అందుకు తగ్గా వ్యూహాలతో ముందుకెళ్తోంది. మరోవైపు నేతల వలసలతో పార్టీలో ఖాళీగా ఉన్న స్థానాలలో తిరిగి కొత్త నాయకత్వాన్ని తీసుకురావాలని పార్టీ అధిష్ఠానం ఆదేశంతో రంగంలోకి దిగుతున్న ఏపి కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఆ అన్వేషణలో నిమగ్నమైనట్లు తెలుస్తోంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం రాకతో అన్ని పార్టీలలోని రెండో శ్రేణి నేతలు ఆ పార్టీలోకి వలసలు వెళ్లారన్నది రాజకీయ విశ్లేషకుల భావన. దీంతో అన్ని పార్టీలలోని రెండో శ్రేణి నేతల అన్వేషణ కంటే ఇంతవరకు రాజకీయ అవకాశం దక్కని కొత్త నేతల అన్వేషణ చేస్తేనే పార్టీకి మెరుగైన ఫలితాలు ఉంటాయని ఏపి కాంగ్రెస్ పార్టీ నాయకత్వం సమాలోచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అలాంటి యువతరం నేతలను పట్టే ప్రయత్నంలో ఏపి కాంగ్రెస్ పార్టీ ఉన్నట్లు సమాచారం. రాజకీయాలపై అవగాహన ఉంటే అట్టి వారిని పార్టీలోకి ఆహ్వానించి ఖాళీగా ఉన్న స్థానాలలో తమ పార్టీకి నేతలుగా తయారుచేసుకోవాలని ఏపి కాంగ్రెస్ పార్టీ భావిస్తున్నట్లు సమాచారం. ప్రజలపక్షాన చేసే పోరాటాలకు జనం మద్దతు కూడగట్టాలంటే ఆ జనాన్ని క్షేత్రస్థాయిలో కూడగట్టే స్థాయిలో స్థానిక నాయకత్వం బలోపేతం కావాల్సి ఉందని ఏపి కాంగ్రెస్ భావిస్తున్నట్లు సమాచారం.

నిరంతర పోరాటాలే శరణ్యం...?

జనం మద్దతు కూడగట్టడంతోపాటు కొత్త నాయకత్వాన్ని తయారు చేసుకోవాలంటే పార్టీ తరపున నిరంతర పోరాటాలే శరణ్యమని ఏపి కాంగ్రెస్ పార్టీ నాయకత్వం భావిస్తోంది. పోరాటాల వల్లే నేతలు పుట్టుకొస్తారని, నేతలుగా ఉన్న వారు జనంలో బలపడతారన్నది రాజకీయ వర్గాల భావన. పార్టీ వైపు కొత్త నాయకత్వం ఆకర్షితులవ్వాలంటే పార్టీ పరంగా పోరాటాలు ఉధృతం చేయడమే మేలన్న భావనతో ఏపి కాంగ్రెస్ ఉన్నట్లు సమాచారం. పోరాటాలతో తాము ఎదగాలన్న ఉత్సాహంతో ఉండే యువతరంను కాంగ్రెస్‌లోకి ఆహ్వానించి వారికి ఎదిగే అవకాశాలు కల్పిస్తే పార్టీకి పూర్వ వైభవం సాధ్యమని ఏపి కాంగ్రెస్ పార్టీ నేతలు ధీమా వ్యక్తంచేస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల అనంతరం ప్రజా పోరాటాలు చేయడం వల్లే ఆ తరువత జరిగిన నందిగామ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ డిపాజిట్ దక్కించుకోవడంతోపాటు మెరుగైన ఓట్లును సాధించుకొంది. ప్రజా పోరాటాలు చేస్తే పూర్వవైభవం సాధ్యమన్నది తమకు నందిగామ ఉప ఎన్నికల ద్వారా తేటతేలమైందని ఏపి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఒకరు పేర్కొంటున్నారు.


అణచివేతకు కేరాఫ్ అడ్రస్‌గా తెలంగాణ

టీ-పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణను అణచివేతలకు, నిర్బంధాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని టీ-పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాష్ట్రాన్ని థర్డ్ డిగ్రీకి ప్రయోగశాలగా పోలీసులు మార్చేశారని మండిపడ్డారు. పోలీసులు అరెస్టు చేయడంతో అస్వస్తతకు గురైన మాజీ మంత్రి ఆర్. దామోదర్ రెడ్డిని ఉత్తమ్ కుమార్ రెడ్డి,సీఎల్పీ నేత జానారెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్ కుమార్ యాదవ్‌లు పరామర్శించారు. ఈ సందర్భంగా ఉత్తమ్, జానారెడ్డిలు మాట్లాడుతూ శాంతియుతంగా దామోదర్ రెడ్డి దీక్ష చేస్తుంటే పోలీసులు అడ్డుకొని అరెస్టు చేయడం దారుణమన్నారు. కనీస మానవత్వం లేకుండా వాహనాలలో పడేసి సూర్యాపేటలో ప్రభుత్వ ఆసుప్రతికి తరలించి చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు. స్థానిక సమస్యల సాధన కోసం శాంతియుతంగా ధర్నా చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు అరెస్టులు చేయడం దారుణమన్న ఉత్తమ్, జానాలు, రాష్ట్రంలో కాంగ్రెస్ కార్యకర్తల పట్ల ఇదే తరహాలో నిర్బందాన్ని కొనసాగిస్తే సహించేది లేదని హెచ్చరించారు.



ఉద్యోగ నియామకాలపై కడియం సమీక్ష



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలపై ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి చీఫ్ సెక్రటరీ ఎస్పీ సింగ్, జీఏడీ ముఖ్య కార్యదర్శి, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి, టీఎస్పీఎస్సీ చైర్మన్, విద్యా శాఖ ప్రధాన కార్యదర్శి, న్యాయశాఖ కార్యదర్శి హాజరయ్యారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యోగాల భర్తీకి చేస్తామని ప్రకటించింన విషయం తెలిసిందే. ఉద్యమ సమయంలో చెప్పినట్లుగా 1,12,536 ఉద్యోగాల భర్తీ చేస్తామన్న కేసీఆర్, ఇప్పటి వరకు చేపట్టిన 27,660 నియామకాలు చెపట్టామని చెప్పారు. దానికి తోడుగా మరో 84,876 ఉద్యోగాల నియామక ప్రక్రియను సత్వరమే చేపట్టనున్నట్లు వెల్లడించారు.

పనులు పూర్తయితే రద్దీగా మారనున్న రహదారి

(గుంటూరు నుంచి సూర్య ప్రధాన ప్రతినిధి): గుంటూరు నగర శివారులో మహాత్మాగాంధీ అంతర్వలయ రహదారి (ఇన్నర్ రింగ్ రోడ్డు) లో రోడ్డు కమ్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ) నిర్మాణానికి గుంటూరు నగర పాలక సంస్థ సన్నాహాలు చేస్తోంది. మూడో దశ రోడ్డు పనులు చేపడితే ఈ రహదారి అత్యంత రద్దీగా మారుతుంది. ప్రస్తుతం అగతవరప్పాడు వద్ద అతిపెద్ద రైల్వే గేటు ఉంది. నిత్యం ఇక్కడ గేటు పడితే వాహనాలు బారులు తీరుతాయి. ఈ గేటు వద్ద ఆర్వోబీ నిర్మిస్తే తప్ప వాహనాలు సకాలంలో ఆయాప్రాంతాలకు చేరుకోవు. ఆర్వోబీ లేకుండా ఈ గేటు వద్ద వాహణాలు ప్రయాణించటం అసాధ్యం. గుంటూరు నుంచి విజయ వాడకు వెళ్లే ప్రధాన రైల్వేమార్గం కావటంతో నిత్యం ఈ గేటుమీదగా పెద్దఎత్తున రైళ్లు క్రాసవుతాయి. ప్రతిసారి రైల్వేగేటు పడినప్పుడు వాహ నాలు నిలబడితే ఇక్కడ కిలోమీటర్ల కొద్ది క్యూ ఉంటాయి. అదే ఆర్వోబీ నిర్మిస్తే పై నుంచి వాహనాలు వెళ్లిపోతాయి. కింది నుంచి రైళ్ల రాకపోకలు ఆటంకం లేకుండా సాగుతాయి. మరోవైపు సీఆర్డీఏ మూడో దశ ఇన్నర్‌రింగ్‌రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి ఈ రహదారిని పేరేచర్ల జంక్షన్ కు కలపాలని గట్టి పట్టుదలతో ఉంది. ప్రస్తుతం స్వర?భారతి నగర్ నుంచి మూడో దశ అంతరవలయ రహదారి పనులు చేపట్టాల్సి ఉంది. మొత్తం 4.5 కిలోమీటర్ల పరిధిలో ఈ నిర్మాణం జరగాలి. ఇది పూర్త యితే ఇకమీదట పేరేచర్ల జంక్షన్ నుంచి ప్రతి వాహనం గుంటూరు నగ రంలోకి రాకుండానే విజయవాడ తదితర ప్రాంతాలకు చేరుకుంటాయి. ప్రస్తుతం మూడో దశ ఇన్నర్ రింగ్‌రోడ్డు నిర్మాణ పనులు అందుబాటు లోకి రాకపోవటంవల్లే సత్తెనపల్లి, నరసరావుపేట తదితర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలు విజయవాడ వైపు వెళ్లాల్సి ఉంటే అవి ప్రస్తుతం గుంటూరు నగరంలోకి వచ్చి గుంటూరు-విజయవాడ రహదారికి చేరు కుంటున్నాయి. దీనివల్ల నగరంలో రోజురోజుకూ ట్రాఫిక్ రద్దీ పెరుగు తోంది. మూడో దశ నిర్మాణ పనులు సాధ్యమైనంత త్వరగా చేపట్టేలా సీఆర్‌డీఏ, నగరపాలకల మధ్య సంప్రదింపులు జరుగుతున్నాయి. దీని నిర్మాణానికి అవసరమైన నిధుల లభ్యత కూడా సీఆర్‌డీఏ వద్ద ఉన్నా యి. ఇప్పటికే నిర్మాణ సర్వే పూర్తయ్యింది. ప్రతిపాదిత నిర్మాణ ప్రాంతం లో కొంతమేరకు ఆక్రమణలు ఉన్నాయి. ఈ ఆక్రమణలను కూడా ఇప్పటికే నగరపాలక యంత్రాంగం గుర్తించింది. అక్కడ ఎన్ని ఆక్రమణ లు ఉన్నారయో జాబితా సిద్ధం చేశారు. ప్రైవేటు భూము లు కలిగిన రైతులతో కూడా అధికారులు సంప్రదింపులు చేసి వారిని నిర్మాణానికి అంగీకరించేలా ఒప్పించారు.

ఏపీ డీజీపీ కార్యాలయాన్ని ప్రారంభించిన సీఎం

- ఉమ్మడివరం ఘటనపై ముఖ్యమంత్రి ప్రశంసలు
- పోలీసు ప్రధాన కార్యాలయం నిర్మాణ విశేషాలు
- అబ్బురపరచిన ఆక్టోపస్ విన్యాసాలు ఆయుధ ప్రదర్శన
- రాష్ట్ర పోలీస్ దళం ఆక్టోపస్ బందం ప్రాంగణంలో ఏర్పాటు
- భవనం ప్రత్యేకతలు ఒక్కో దానిలో 80 మందితో సమావేశం



(అమరావతి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ పోలీసు ప్రధాన కార్యాలయాన్ని (డీజీపీ కార్యాలయం) ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, మరో మంత్రి ప్రత్తిపాటి వుల్లారావు, డీజీపా సాంబశివరావు, పోలీసు ఉన్నతాధికారులు పాల్లొన్నారు. మంగళగిరి ఏపీఎస్పీ పటాలంలో దాదావు ఆరెకరాల విస్తీర్ణంలో రూ.40 కోట్ల వ్యయంతో ఈ భవనాన్ని నిర్మించారు. దీని నిర్మాణానికి పది నెలల సమయం పట్టింది. రాష్ట్ర విభజన తర్వాత విజయవాడలోని న్యాయస్థానాల సముదాయానికి సమీపంలో డీజీపీ క్యాంవు కార్యాలయాన్ని ఏర్పాటుచేశారు. ఇక్కడ డీజీపీతో పాటు అదనవు డీజీపీ, ఐజీ స్థాయి అధికారులకు మ్రాత్రమే ఛాంబర్లు ఉన్నాయి. దీంతో కొన్ని విభాగాల అధిపతులు ఇప్పటికీ హైదరాబాద్ నుంచే కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. బస్టాండు ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సీఐడీ కార్యాలయానికి తగిన వసతులు లేవు. నూతన భవనం అందుబాటులోకి రావడంతో ఇకపై డీజీపీ కార్యాలయం పరిధిలోని అన్ని విభాగాల అధిపతులు ఇక్కడినుంచే కార్యకలాపాలు నిర్వహించనున్నారు.



నిర్మిత ప్రాంతం: మొత్తం 1.10 లక్షల చ.అడుగులు, ఒక్కో అంతస్తులో 21,200 చ.అడుగులు, ఎన్ని అంతస్తులు: జీ ప్లస్ 4, ఏ అంతస్తులో ఏ కార్యాలయం: గ్రౌండ్‌తో పాటు మొదటి అంతస్తులో సీఐడీ కార్యాలయం రెండు, మూడు అంతస్తుల్లో అదనవు డీజీపీ, ఐజీ స్థాయి అధికారుల కార్యాల యాలు నాలుగో అంతస్తులో డీజీపీ కార్యాలయం, పేషీ, సమావేశమందిరం భవనం ప్రత్యేకతలు : ఒక్కో దాంట్లో 80 మందితో సమావేశం నిర్వహించుకునేందుకు వీలుగా మొత్తం మూడు సమావేశ మందిరాలు ఒకేసారి వంద కార్లను పార్కు చేసుకునేందుకు వీలుగా స్థలం భవనం అంతరాగేంలో కేవలం ఐదు శాతమే గోడలు, మిగతా 95 శాతం అద్దాలతోనే నిర్మితం విశాలమైన ఉద్యానవనం, భవనం చుట్టూ పచ్చదనంమూడు వైవులా కొండలు, మరోవైవు జాతీయ రహ దారి ఏ గదిలోకి ప్రవేశించాలన్నా బయోమెట్రిక్ తప్పనిసరి. వేలిముద్ర వేస్తేనే తలువులు తెరుచుకుంటాయి.భవనం మొత్తానికి వైఫై సౌకర్యం. పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్, వీడియోవాల్స్ ఏర్పాటు చేశారు.

రాష్ట్ర పోలీస్ దళం ఆక్టోపస్ బందం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అద్భుత విన్యాసాలు, ఆంధ్రా పోలీసుల ధైర్యసాహసాలకు అద్దం పడుతున్నాయని ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ప్రశంసించారు. రాష్ట్ర పోలీస్ హెడ్డక్వార్డర్స్ ప్రారంభం అనంతరం ఆక్టోపస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆయుధ ప్రదర్శనను, పోలీస్ బందం చేసిన విన్యాసాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డి.జి.పి ఎన్ సాంబశివరావు, తదితరులు వీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆయుధ ప్రదర్శనను తిలకించి ఆయా ఆయుధ పరికరములు పనిచేసే తీరును అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా యు.ఎస్.ఎ నుంచి దిగుమతి చేసుకున్న కోల్ట్, ఆస్ట్రియా చెందిన గ్లోక్, ఇజ్రాయేల్‌కు చెందిన సి.యస్.ఎం, డోగో, జర్మనీకి చెందిన ఎం.పి5 ఎస్.డి, నార్వేకు చెందిన బ్లాక్ హార్‌నెట్, బల్గేరియాకు చెందిన ఏ.కే47, ఇటలీకి చెందిన స్పాస్, వంటి ఆయుధాలను ఆక్టోపస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం ఆక్టోపస్ బందం వివిధ విన్యాసాలను అత్యంత ధైర్యసాహసాలతో కూడి నిర్వహించారు. శ్రువులను, ఉగ్రవాదులను ధీటుగా ఎదుర్కునేందుకు పోలీసులు ప్రదర్శించిన విన్యాసాలు అబ్బురపరచడంతో పాటు ఎంతో కఠినతరమైనవిగా ముఖ్యమంత్రి అభివర్ణించారు. ఇటువంటి సాహస క్రీడా విన్యాసాలను విద్యార్థి దశలోనే విద్యార్థులకు అందించే చర్యలను చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆక్టోపస్ బందం విన్యాసాలలో భాగంగా అబ్‌సెల్లింగ్, వాల్‌డ్రాప్, స్పైడర్ టెక్నిక్, పవర్‌క్విక్ అసెండర్స్, స్పీడ్డర్యాప్‌లింగ్, బ్లాక్ హార్‌నెట్, బంగీజంప్, డోగో వంటి విన్యాసాలు ఆకట్టుకున్నాయి. అత్యాధునిక పరిజ్ఞానంతో కూడి తేలికైన పరికరంతో 1.6 కిలోమీటర్ల పరిధిలో జరిగే సంఘటనలను చిత్రీకరించే డ్రోన్ పరికరం అందుబాటుల్లోకి తీసుకురావడం పట్ల ముఖ్యమంత్రి పోలీస్ ఉన్నతాధికారులను అభినందించారు.

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందివుచ్చుకోవడంలో ఎంతో ధైర్యసాహసాలు, విజ్ఞతతో పోలీసులు, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ బందాలు, అధికారులు వ్యవహరిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. మంగళవారం గుంటూరు జిల్లా వినుకోండ మండలం ఉమ్మడివరం గ్రామంలో చంద్రశేఖర్ అనే 2 సంవత్సరాల బాలుడిని బోరు బావి నుండి సురక్షితంగా బయటకు తీసుకురావడం ఎంతో అభినందనీయమన్నారు. దాదావు 11 గంటలు శ్రమించి వర్షాన్ని, ప్రతికూల పరిస్థితులను అధిగమించి బాలుడిని సురక్షితంగా బయటకు తీసుకురాగలిగారన్నారు. ఈ ఘటనలో భాగస్వామ్యం అయిన ప్రతి ఒక్క అధికారిని ప్రశంసిస్తున్నానని, ఇటువంటి ఘటనలు వునరావతం కాకుండా చర్యలు చేపట్టాల్సి ఉందని, ఇందులో ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ కోడెల శివప్రసాద్, డిప్యూటి సి.యం నిమ్మకాయల చిన్నరాజప్ప, మంత్రులు ప్రత్తిపాటి వుల్లారావు, జవహర్, నక్కా ఆనందబాబు, మహిళా కమీషన్ చైర్‌వర్సన్ నన్నపనేని రాజకుమారి, ఎ.పి పోలీస్ హౌసింగ్ బోర్డు చైర్మన్ నాగుల్‌మీరా, పోలీస్ ఉన్నతాధికారులు ఎ.బి.వెంకటేశ్వరరావు, ఎన్.సురేంద్రబాబు, ఐ.అనురాధ, మధుసూదన్‌రెడ్డి, రాజేంద్రనాథ్‌రెడ్డి, గౌతంసవాంగ్ మరియు పలువురు పోలీస్ ఉన్నతాధికారులు, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

21న వెంకయ్యకు పౌర సన్మానం



హైదరాబాద్, మేజర్‌న్యూస్: భారత ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడుకి ఈ నెల 21న పౌర సన్మానం నిర్వహించాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు నిర్ణయించారు. తెలంగాణ ప్రజలు, ప్రభుత్వం తరపున రాజ్ భవన్‌లో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నారు. దిల్ కుషా అతిథి గృహం ప్రాంగనంలో వెంకయ్య నాయుడు గౌరవార్ధం విందు కూడా ఏర్పాటు చేశారు.

జనవరి నుండి జూలై వరకు రాష్ట్రానికి 7100 ఉద్యోగాలు



అమరావతి, మేజర్‌న్యూస్: ఏపీ ఎలక్ట్రానిక్స్ అండ్ టెక్నాలజీ ఏజెన్సీ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి నుండి జూలై వరకు రాష్ట్రానికి 7100 ఉద్యోగాలు వస్తాయని ఆయన తెలిపారు. 1,982 కోట్లు పెట్టుబడులు వచ్చాయని అధికారులు వివరించినట్లు చెప్పారు. పెట్టుబడులకు అన్ని కంపెనీలు ముందుకు వచ్చాయని వివరించారు. త్వరగా కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రతి వారం నివేదిక ఇవ్వాలని లోకేష్ ఆదేశాలు జారీచేశారు.

హవ్వా ... జిల్లాకొక వైఖరా?

హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ ఉద్యమ సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రాంతానికో వైఖరి ప్రదర్శించిందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్ రెడ్డి విమర్శించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం అదే విధానాన్ని కొనసాగిస్తోందని మండిపడ్డారు. ప్రస్తుతం జిల్లాకో వైఖరి ప్రదర్శిస్తూ ఆ పార్టీ నేతలు నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. బుధవారం నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టులపై పాలమూరు కాంగ్రెస్ నేతల వైఖరిని టీ-పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీఎల్పీనేత జానారెడ్డిలు సమర్థిస్తారా? అని ప్రశ్నించారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు, జూరాలకు ఏమైనా పోలిక ఉందా? అని నిలదీశారు. సాగునీటి ప్రాజెక్టులను అడ్డుకునేందుకు కాంగ్రెస్‌నేతలు చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని నిరంజన్‌రెడ్డి అన్నారు. చనిపోయిన వారిపేరిట కోర్టుల్లో కేసులు వేస్తున్న వైనాన్ని చూస్తున్న ప్రజలు, సమయం వచ్చినప్పుడు తగినరీతిలో బుద్ధి చెబుతారన్నారు. కాంగ్రెస్‌నేతలు రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించడం కాదన్నారు. దమ్ముంటే ఉమ్మడి యాత్రలు చేద్దామని, ప్రజల్లోనే ఎవరేమిటో తేల్చుకుందామంటూ సవాల్ విసిరారు.

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి



హైదరాబాద్,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ నాయకులు ,సింగల్ విండో మాజీ చైర్మన్ కొలన్ ఎ.శంకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 17వతేదీన తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవాల్ని అధికారికంగా నిర్వహించాలని ఉమ్మడి రాష్ట్రంలో పోరాటం చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, అధికారంలోకి వచ్చిన తరువాత మాట మార్చారని విమర్శించారు. కేసీఆర్ వైఖరి చూస్తుంటే, ఎంఐఎం కనుసన్నల్లో టీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తున్నట్లుగా స్పష్టమవుతోందన్నారు. నిజాం గొప్ప దేశ భక్తుడని కేసీఆర్ పేర్కొనడం ఆయన దిగజారుడు తనానికి నిదర్శనమని శంకర్‌రెడ్డి మండిపడ్డారు. మజ్లీస్ పార్టీకి భయపడే విమోచన దినోత్సవాల్ని అధికారికంగా నిర్వహించేందుకు కేసీఆర్ వెనుకంజ వేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకపోతే ప్రజలే టీఆర్ఎస్ ప్రభుత్వానికి తగినబుద్ధి చెబుతారని హెచ్చరించారు. తెలంగాణ విమోచన దినోత్సవాల్ని బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న నిర్వహిస్తామని శంకర్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవాలని చూస్తే తీవ్ర పరిణామాలు తప్పవంటూ హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు పెత్తుల్ల పుల్లారెడ్డి,ఏనుగు రాంరెడ్డి,ఎడ్ల శ్రీశైలం ముదిరాజ్,సంపంగి మహేందర్‌రావు,టేకుల భాస్కర్‌రెడ్డి,కుంతి భాస్కర్,నవారు శ్రీనివాస్‌రెడ్డి,క్యారగారి సంజీవ,జోరుల ప్రబాకర్,రామిడి మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమరావతిని ఆకర్షణీయంగా

అత్యాధునికంగా తీర్చిదిద్దేందుకు కసరత్తు

- రాష్ట్ర ప్రభుత్వం కలసి ఒక ప్రత్యేక వాహక సంస్థ (ఎస్పీవీ)ను ఏర్పాటు చేయాలి
- ఎస్పీవీలో స్థానిక స్వపరిపాలన సంస్థకు 50 శాతం
- ఎస్పీవీలో కేంద్ర, రాష్ట్రాల భాగస్వామ్యం రూ.1000 కోట్లు
- సీఆర్‌డీఏలో తమ వాటాగా రూ.500 కోట్లు

(అమరావతి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి): రాజధాని అమరావతిలో పరిపాలనా నగరాన్ని అత్యంత ఆకర్షణీయంగా, అత్యాధునికంగా తీర్చిదిద్దేందుకు రాజధాని ప్రాంత అభివ ద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్‌డీఏ) సన్నాహాలు చేస్తోంది. అమరావతిని కేంద్ర ప్రభుత్వం ఆకర్షణీయ నగరంగా ఎంపిక చేయడంతో... కేంద్రం నుంచి వచ్చే నిధుల్ని, దానికి రాష్ట్ర ప్రభుత్వం జత చేసే నిధుల్ని మూలధనంగా చూపించి... ఇతర సంస్థల నుంచి మరిన్ని నిధుల సమీకరణకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. స్మార్ట్ సిటీగా ఎంపికైన ఏ నగరానికైనా కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయాలంటే... సంబంధిత నగరపాలక సంస్థ, రాష్ట్ర ప్రభుత్వం కలసి ఒక ప్రత్యేక వాహక సంస్థ (ఎస్పీవీ)ను ఏర్పాటు చేయాలి. సాధారణంగా ఎస్పీవీలో స్థానిక స్వపరిపాలన సంస్థకు 50 శాతం, రాష్ట్ర ప్రభుత్వానికి 50 శాతం వాటా ఉండాలి. అమరావతికి ఇంకా స్వపరిపాలన (యూఎల్‌బీ) సంస్థ లేదు కాబట్టి సీఆర్‌డీఏ భాగస్వామిగా ఉంటుంది. ఎస్పీవీ ఏర్పాటుకి అనుమతి కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి సీఆర్డీఏ ఇప్పటికే ప్రతిపాదన పంపింది. స్మార్ట్‌సిటీ ప్రాజెక్టు పర్యవేక్షణకు ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్ (పీఎంసీ)ని నియమించేందుకు



త్వరలోనే టెండర్లు పిలవనున్నట్టు సీఆర్‌డీఏ వర్గాలు తెలిపాయి. ఎస్పీవీలో 26 శాతానికి మించకుండా ప్రైవేటు సంస్థలకు వాటా ఇచ్చే వీలుంది. అమరావతి వరకు ప్రస్తుతం ప్రైవేటు సంస్థలకు వాటా ఇచ్చే ఆలోచన లేదని సీఆర్‌డీఏ వర్గాలు పేర్కొన్నాయి.

తొలి విడతలో రూ.200 కోట్లు...!

అమరావతి స్మార్ట్‌సిటీ ప్రాజెక్టుకి కేంద్ర ప్రభుత్వం రూ.500 కోట్లు ఇస్తుంది. దానిలో రూ.200 కోట్లు వెంటనే విడుదల చేసేందుకు సిద్ధంగా ఉంది. ఎస్పీవీ ఏర్పాటు చేయడం కోసం ఎదురు చూస్తోంది. మిగతా రూ.300 కోట్లు... ఏటా రూ.100 కోట్లు చొప్పున వచ్చే మూడేళ్ల పాటు విడుదల చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం, సీఆర్‌డీఏలు తమ వాటాగా రూ.500 కోట్లు సమకూర్చాల్సి ఉంటుంది. స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో రెండు విభాగాలు ఉంటాయి. నగరంలో నిర్దిష్ట ప్రాంతం (ఏరియా బేస్డ్) అభివ ద్ధికి, మొత్తం నగరాభివ ద్ధిలో (పాన్‌సిటీ) భాగంగా చేపట్టే ప్రాజెక్టుల్ని ప్రతిపాదించాలి. ఏరియా బేస్డ్ కింద 900 ఎకరాల్లో నిర్మించే పరిపాలా నగరాన్ని సీఆర్‌డీఏ ప్రతిపాదించింది. పాన్‌సిటీ డెవలప్‌మెంట్‌లో భాగంగా నగరంలో కొన్ని ఆకర్షణీయ ప్రాజెక్టులు చేపడతామని పేర్కొంది. ఏరియా బేస్డ్ డెవలప్‌మెంట్ ప్రతిపాదనలకు రూ.1418.90 కోట్లు, పాన్ సిటీ డెవలప్‌మెంట్‌కి రూ.392.89 కోట్లు... మొత్తం కలిపి సుమారు రూ.1,874 కోట్ల మూలధన పెట్టుబడి కావాలని అంచనా. వాటి నిర్వహణకు వచ్చే ఐదేళ్లలో రూ.214.62 కోట్లు ఖర్చవుతుందని సీఆర్‌డీఏ అంచనా వేసింది.

ఇదీ ప్రణాళిక...

ఎస్పీవీలో కేంద్ర, రాష్ట్రాల భాగస్వామ్యం రూ.1000 కోట్లు

వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల నుంచి రూ.257.65 కోట్లు. దీనిలో కేంద్ర భారీ పరిశ్రమల శాఖకు చెందిన ఫేమ్ పథకం కింద రూ.112.50 కోట్లు. స్వచేభారత్ పథకం కింద రూ.12 కోట్లు, అమ త్ కింద రూ.131.65 కోట్లు, సోలార్ సిటీ మిషన్ కింద రూ.51.50 కోట్లు సమకూర్చుకోవాలన్నది ఆలోచన.

ప్రపంచబ్యాంకు రుణం ద్వారా రూ.56.85 కోట్లు.

హడ్కో రుణం ద్వారా రూ.119.20 కోట్లు

జైకా నుంచి రుణం ద్వారా రూ.268.30 కోట్లు

ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్య (పీపీపీ) ప్రాజెక్టుల ద్వారా రూ.122 కోట్లు.

పోర్టుపై వచ్చే ఆదాయం పోర్టు అభివృద్ధికి

కేటాయిస్తే దీటుగా నిలిచే కాకినాడ పోర్టు

- పొగాకు ఎగుమతి... గోధుమలు దిగుమతి
- యూరోపియన్ కంపెనీలు సరకులు దిగుమతి

(అమరావతి నుంచి సూర్య ప్రధాన ప్రతినిధి): రాష్ట్రంలోనే ప్రధాన ఓడరేవుగా ఏళ్లక్రితం ఒక వెలుగు వెలిగింది. ఈ ఓడరేవు సముద్ర వ్యాపారానికి అవసరమైన ఓడలను కూడా కోరింగలోనే తయారుచేసేవారు. అందుకే దీన్ని తెలుగు ఓడగా పిలిచేవారు. కోరింగ నుంచి రంగూన్, మలేషియా, థాయ్‌లాండ్ల తదితర దేశాలకు బియ్యం, కొబ్బరి, చింతపండు, మేకులు, సుగంధ ద్రవ్యాలు, తాళ్లు ఎగుమతి చేసి అక్కడ్నుంచి రంగూన్ టేకును దిగుమతి చేసుకునేవారు. 1787, 1832లో వచ్చిన భయంకర తుపానులకు కోరింగ తుడిచి పెట్టుకుపోయింది. దీంతో పెద్దనౌకలు 5, 6 మైళ్ల ఎగువన ఉత్తరాన లంగరు వేయాల్సి వచ్చేది. 1877-78లో కోరింగ సముద్ర వ్యాపారం విలువ రూ.8,22,000కాగా, 1880-81లో రూ.3,20,000, 1884-85లో రూ.33వేలు. 1897-98 సంవత్సరంలో ఇది పూర్తిగా నిలిచిపోయింది.

కోరింగ రేవు ప్రాధాన్యం కోల్పోయిన తర్వాత తిరిగి 19వ శతాబ్దం ద్వితీయ భాగం నుంచి కాకినాడ రేవుకు ప్రాచుర్యం లభించింది. 1868లో యూరోపియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, 1885లో భారతీయ (కాకినాడ) ఛాంబర్ ఆఫ్ కామర్సు స్థాపించారు. 1902లో కాకినాడకు ఈశాన్యంగా ఉన్న హోప్‌ఐలాండ్ల లైట్‌హౌస్‌ను మూసివేశారు. 1913-14లో 192 స్టీమర్లు ఈ రేవుకు వచ్చాయట. అప్పట్లో విదేశీ షిప్పింగ్ కంపెనీలు కాకినాడలో ఉండేవి. మొత్తం తొమ్మిది యూరోపియన్ కంపెనీలు సరకులు దిగుమతి చేస్తుండేవి. ఆ కాలంలో క్లాన్‌లైన్ అనే స్టీమరు ఈ పోర్టు నుంచి క్రమం తప్పకుండా రాకపోకలు సాగించేవి. నాడు కాకినాడ-రంగూన్‌ల మధ్య క్రమం తప్పని వ్యాపారం జరిగేది. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో బాంబు దాడులకు భయపడి చిన్నరేవులను మూసివేశారు. దీంతో ఇక్కడి కార్యకలాపాలు మేజరు పోర్టు అయిన విశాఖకు తరలిపోయాయి. యుద్ధం అనంతరం 1945లో కాకినాడ రేవులో పొగాకు ఎగుమతితో రవాణా తిరిగి ప్రారంభంకాగా స్వాతంత్ర్యం అనంతరం గోధుమ దిగుమతితో రేవులో కార్యకలాపాలు జోరందుకున్నాయి.

నేడు ఇలా...

ప్రస్తుతం కాకినాడ యాంకరేజిపోర్టు నుంచి బియ్యం ఎగుమతి ఎక్కువగా జరుగుతోంది. 2016-17లో బియ్యం ఎగుమతులు 20 లక్షల టన్నులు దాటింది. దీనిద్వారా ఘనమైన ఆదాయం





సమకూరింది. పాలకులు ద ష్టి సారించకపోవటంతో లంగరు రేవు పూర్వవైభవాన్ని కోల్పోతూ వస్తోంది. ఇటీవల పోర్టులో మౌలిక సదుపాయాలకు ప్రభుత్వం రూ.10 కోట్లు కేటాయించింది. ఈ నిధులు పోర్టు అభివ ద్ధికి ఏ మ్రాత్రం సరిపోవడం లేదు. ప్రైవేటు పోర్టులో సరకు రవాణా వేగంగా క్షణాల్లో జరుగిపోతుండగా యాంకరేజి పోర్టులో ఇప్పటికీ పాతపద్ధతినే అనుసరిస్తున్నారు. పోర్టుపై వచ్చిన ఆదాయం పోర్టు అభివద్ధికి కేటాయిస్తే ప్రైవేటు పోర్టులకు ధీటుగా నిలబడే అవకాశం ఉంది.

సంపాదకీయం

editpage@suryaa.com

“ కేంద్రంలో అధికారంలో ఉన్న జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్‌డిఎ)కు సారథ్యం వహిస్తున్న భారతీయ జనతా పార్టీ దేశమంతటికీ విస్తరించాలన్న తన లక్ష్య సాధనలో ఒక్కొక్క అడుగు ముందుకు వేస్తున్నది. ఉత్తర, పశ్చిమ ప్రాంతాలలో పలు రాష్ట్రాలలో బలంగా ఉన్న బిజెపి తూర్పు, ఈశాన్య, దక్షిణాది రాష్ట్రాలపై ఇప్పటికే దృష్టి సారించింది. ఆ వ్యూహంలో భాగంగా ఈశాన్య ప్రాంతంలో అరుణాచల్ ప్రదేశ్, అసోం, మణిపూర్ రాష్ట్రాలను తన ఏలుబడిలోకి బిజెపి తెచ్చుకున్నది. దక్షిణాన ఒక్క కర్నాటకలో ఇది వరకే ప్రభుత్వాన్ని నడిపిన బిజెపి మళ్లీ అక్కడ గెలిచేందుకు పాటుపడుతోంది. ఇక రెండు తెలుగు రాష్ట్రాలలోకి ఆంధ్ర ప్రదేశ్‌లో తెలుగు దేశం పార్టీతో బిజెపి ప్రభుత్వంలో పాలుపంచుకుంటున్నది. తనకు శ్రేణుల బలం ఉన్న తెలంగాణలో కూడా బిజెపి ఎక్కువ సీట్లు గెలుచుకోవాలని ఆశిస్తోంది. కేరళలో రెండు ప్రధాన పక్షాలు లెఫ్ట్, కాంగ్రెస్‌లకు గట్టి పోటీ ఇవ్వాలని బిజెపి ఆకాంక్షిస్తున్నా అంతగా కృతకృత్యం కాలేకపోతున్నది. ”

ఎఐఎడిఎంకెతో మైత్రికి బిజెపి ఎత్తులు

కేంద్రంలో అధికారంలో ఉన్న జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్‌డిఎ)కు సారథ్యం వహిస్తున్న భారతీయ జనతా పార్టీ దేశమంతటికీ విస్తరించాలన్న తన లక్ష్య సాధనలో ఒక్కొక్క అడుగు ముందుకు వేస్తున్నది. ఉత్తర, పశ్చిమ ప్రాంతాలలో పలు రాష్ట్రాలలో బలంగా ఉన్న బిజెపి తూర్పు, ఈశాన్య, దక్షిణాది రాష్ట్రాలపై ఇప్పటికే దృష్టి సారించింది. ఆ వ్యూహంలో భాగంగా ఈశాన్య ప్రాంతంలో అరుణాచల్ ప్రదేశ్, అసోం, మణిపూర్ రాష్ట్రాలను తన ఏలుబడిలోకి బిజెపి తెచ్చుకున్నది. దక్షిణాన ఒక్క కర్నాటకలో ఇది వరకే ప్రభుత్వాన్ని నడిపిన బిజెపి మళ్లీ అక్కడ గెలిచేందుకు పాటుపడుతోంది. ఇక రెండు తెలుగు రాష్ట్రాలలోకి ఆంధ్ర ప్రదేశ్‌లో తెలుగు దేశం పార్టీతో బిజెపి ప్రభుత్వంలో పాలుపంచుకుంటున్నది. తనకు శ్రేణుల బలం ఉన్న తెలంగాణలో కూడా బిజెపి ఎక్కువ సీట్లు గెలుచుకోవాలని ఆశిస్తోంది. కేరళలో రెండు ప్రధాన పక్షాలు లెఫ్ట్, కాంగ్రెస్‌లకు గట్టి పోటీ ఇవ్వాలని బిజెపి ఆకాంక్షిస్తున్నా అంతగా కృతకృత్యం కాలేకపోతున్నది. కాగా, చాలా కాలంగా ద్రవిడ పార్టీల ప్రాబల్యం ఉన్న తమిళనాడులో వేలూనుకోవడానికి ముఖ్యమంత్రి జయలలిత మృతి అనంతరం బిజెపికి ఇప్పుడు పరిస్థితులు కొంత అనుకూలంగా కనిపిస్తున్నాయి. తమిళనాడులో అధికారంలో ఉన్న ఎఐఎడిఎంకె పార్టీ తమ అధినేత్రి మరణానంతరం రెండు వర్గాలుగా చీలిపోయి తగాదా పడుతున్న పరిస్థితిని బిజెపి సద్వినియోగం చేసుకోవాలని అనుకుంటున్నది. ప్రస్తుత ముఖ్యమంత్రి ఎడప్పాడి కె పళనిస్వామి నాయకత్వంలోని వర్గం, మాజీ ముఖ్యమంత్రి ఒ పన్నీర్‌సెల్వం నేతృత్వంలోని వర్గం ఎవరికి వారే బిజెపితో దోస్తీ కోసం పోటీ పడుతున్నాయి. అయితే, ఆ రెండు వర్గాలకు బిజెపి ఒక షరతు విధించింది. ముందు రెండు వర్గాలు విలీనం కావాలని బిజెపి కోరింది. వాస్తవానికి విలీనం కావడానికి రెండు వర్గాలకు సైద్ధాంతికంగా కారణాలు లేకపోలేదు. పార్టీ చీలికకు ప్రధాన కారణమైన శశికళ కుటుంబం ప్రాబల్యం ఇప్పుడు అసంగతంగా కనిపిస్తోంది. వికె శశికళ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎఐఎడిఎంకె శాసనసభా పక్షం నాయకునిగా ఎన్నికైన ముఖ్యమంత్రి ఎడప్పాడి కె పళనిస్వామి ఇప్పుడు మరింతగా తన వైఖరిని స్పష్టం చేస్తున్నారు. పార్టీ ఉప ప్రధాన కార్యదర్శిగా శశికళ సోదరి కుమారుడు టిటివి దినకరన్ నియామకాన్ని రద్దు చేసే తీర్మానాన్ని ఆయన ఆమోదింపచేశారు. అంతే కాదు. ఎన్నికల కమిషన్ స్తంభింపచేసిన పార్టీ ఎన్నికల చిహ్నం ‘రెండు ఆకులు’ను పునరుద్ధరించుకోవలసిన అగత్యం రెండు వర్గాలకు ఉన్నది. రెండు వర్గాలు లాంఛనంగా విలీనం కాకపోతే ఇది జరిగే అవకాశం లేదు. అయితే, పరిస్థితులు వారు కోరుకున్నట్లుగా కనిపించడం లేదు. దినకరన్‌కు దూరంగా జరిగినప్పటికీ పార్టీలోని అధికార వర్గం ఎఐఎడిఎంకె (అమ్మ) శశికళ గురించి పరుషంగా మాట్లాడేందుకు సంకోచిస్తోంది. జయలలిత నిర్వహించిన ‘శాశ్వత ప్రధాన కార్యదర్శి’ పదవిని అధిష్ఠించేందుకు వేరెవరినీ పార్టీ శ్రేణులు ఇష్టపడబోవని మాత్రమే ఆ వర్గం చెబుతోంది. ఇక చీలిక వర్గం నేత పన్నీర్‌సెల్వం ‘ఎఐఎడిఎంకె శ్రేణుల మనోభావాలను నివేదించడానికి’ ప్రధాని నరేంద్ర మోడీతో భేటీ అయ్యారు. విలీనం ప్రతిపాదన పట్ల వ్యతిరేకతకు సంక్షిప్త పదాలు అవి. లోక్‌సభకు ఎన్నికలు రెండు సంవత్సరాలు, రాష్ట్ర శాసనసభకు ఎన్నికలకు నాలుగు సంవత్సరాలు ఇంకా వ్యవధి ఉండడంతో విలీనం ప్రక్రియను ముందుకు తీసుకుపోవడానికి హడావిడి పడవలసిన అవసరం లేదు. కాని కొన్ని అంశాలు అవరోధంగా ఉంటున్నాయి. పళనిస్వామి, పన్నీర్‌సెల్వం పరస్పర ఆకాంక్షలు, మంత్రి పదవులు, పార్టీ పదవులు పంపిణీపై గల తీవ్ర విభేదాలు సమసిపోక పోవచ్చు. జయలలిత మృతిపై దర్యాప్తు జరిపించాలన్న డిమాండ్ కూడా రెండు వర్గాల విలీనానికి ప్రతిబంధకంగా ఉన్నది. ఇంత కాలంగా పరస్పరం అపనమ్మకంతో వ్యవహరించిన దృష్ట్యా అధికారం పంపకంపై ఒప్పందం కుదుర్చుకోకుండా రెండు వర్గాలు ఇప్పటికిప్పుడు కలసిపోవడం కుదిరే పని కాదు.

ప్రస్తుత పరిస్థితులను బట్టి బిజెపి మధ్యవర్తిత్వంతోనే ఎఐఎడిఎంకె రెండు వర్గాల విలీనం జరగగలదు. కేంద్రంలో అధికారంలో ఉన్న నేపథ్యంలో బిజెపికి ఆ రెండు వర్గాలను ప్రభావితం చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఇటీవలి కాలంలో ఆదాయపు పన్ను శాఖ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, కేంద్ర నేర పరిశోధక సంస్థ (సిబిఐ) సాగించిన సోదాలు ఆ రెండు వర్గాల నేతలను మోడీని ప్రసన్నుని చేసుకునేందుకు ప్రయత్నించేలా చేశాయి. బిజెపికి తమిళనాడులో రాజకీయంగా కాలు మోపడానికి ఒక ఉపకరణంగా పార్టీ ఎన్నికల చిహ్నం ‘రెండు ఆకులు’తో కూడిన, అదే సమయంలో బలహీనమైన నాయకత్వంతో ఉన్న సమైక్య ఎఐఎడిఎంకె భాగస్వామ్యం అవసరం. దీర్ఘ కాలంలో ఎఐఎడిఎంకె వోటు బ్యాంకును కొంత మేరకు చేజిక్కించుకోవాలని జాతీయ పార్టీ బిజెపి ఆశిస్తోంది. కాని సమీప భవిష్యత్తులో బలహీనమైన ఎఐఎడిఎంకెతో పొత్తు బిజెపికి పని జరిగిపోతుంది. ఎఐఎడిఎంకెలో చీలిక వల్ల అవినీతి మరక ఉన్న శశికళ కుటుంబాన్ని ఏకాకిని చేయాలన్న లక్ష్యం సాకారమైనట్లుగానే ఇప్పుడు ఆ రెండు వర్గాల విలీనం వల్ల ముఖ్యమైన, ప్రాబల్యం అంతగా లేని మిత్ర పక్షాన్ని సంపాదించాలన్న ధ్యేయం నెరవేరుతుంది. శశికళ కుటుంబం పలుకుబడి ఇంకా కొంత ఉన్నది. ఎఐఎడిఎంకె అధికార వర్గంపై తన ప్రభావం గురించి బిజెపి మరీ అతిగా ఊహించుకుంటుండవచ్చు. కాని ఎవరు ఎవరిని ఉపయోగించుకుంటున్నారన్నది స్పష్టం కావలసి ఉంది. మరొక వైపు ఎఐఎడిఎంకెలో డ్రామాకు ఇంకా పూర్తిగా తెర పడలేదు. తమ మధ్య విభేదాలకు స్వస్తి పలికి, ఏకం కావడానికి రెండు ప్రధాన వర్గాలు సంసిద్ధం అవుతున్న వేళ మూడవ వర్గం ఒకటి అవతరించింది. స్వతంత్రంగా రాజకీయ మార్గాన్ని తాము అనుసరించగలమని మూడవ వర్గం ప్రకటించింది. ఆ వర్గం సోమవారం మదురై సమీపంలోని మేలూరులో నిర్వహించిన ర్యాలీకి ఒక ఎంపి, 20 మంది ఎంఎల్‌ఎలు హాజరయ్యారు. పళనిస్వామి సారథ్యంలోని ప్రభుత్వాన్ని అస్థిరతకు గురి చేసేంతగా ఆ ర్యాలీలో మూడవ వర్గం నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఆ మూడవ వర్గానికి నేతృత్వం వహిస్తున్నది సాక్షాత్తు టిటివి దినకరన్ కావడం గమనార్హం. దినకరన్ ఉత్థానం ఎఐఎడిఎంకె విలీనం ప్లాన్‌ను సంక్లిష్టం చేయగలదు. ఎందుకంటేఎడప్పాడి పళనిస్వామి వర్గంతో చేతులు కలపడానికి ముందుగా శశికళను, ఆమె కుటుంబాన్ని పార్టీ నుంచి బహిష్కరించాలని పన్నీర్ వర్గం షరతు విధించి ఉన్నది. సాంకేతికంగా శాసనసభలో పళనిస్వామి నేతృత్వం వహిస్తున్న వర్గానికి శశికళ, దినకరన్ నేతలుగా ఉన్నారు మరి.

మాకియవెల్లియనిజం ఫాలో అవుతున్న మోడీ

సంగిరెడ్డి హనుమంత రెడ్డి: 9490 20 4545

- రాజకీయ కపట నీతులే మాకియవెల్లియనిజం
- రాజకీయాలన్నీ కుట్రలే
- ఎదుటివాడిని పడగొట్టడమే ముఖ్యం
- ఆధునిక రాజకీయశాస్త్ర పితామహుడు మాకియవెల్లి
- ప్రపంచమంతా వ్యాపించిన మాకియవల్లియనిజం

రాజకీయాలలో, వ్యక్తిగత ప్రవర్తనలో మోసం, మాయ, జిత్తులు, కపట నీతులు ఎత్తుగడలను మాకియవెల్లియనిజం అంటారు. మనోతత్వశాస్త్రంలో మాకియవెల్లియనిజాన్ని దుష్టగుణ వ్యక్తిత్వాలు, మనుషుల మధ్య మోసాలు, కపట వ్యవహార శైలి, నైతికతా విముఖత, నిర్లక్ష్యం, స్వార్థం, స్వప్రయోజనాల కేంద్రీకరణగా నిర్వచించారు.

మాకియవెల్లి: నికోలా మాకియవెల్లి (03.05.1469–21.06.1527) ఇటలీ పునరుజ్జీవన (ప్రగతిశీల సతి) చరిత్రకారుడు, తత్వవేత్త, రాజకీయవాది, దౌత్యవేత్త,రచయిత, మానవతావాది. ఐరోపా చరిత్రలో 14–17 శతాబ్దాల మధ్య కాలాన్ని పునరుజ్జీవన యుగం అంటారు. ఈ సాంస్కృతిక ఉద్యమం మధ్య, ఆధునిక యుగాల సాంస్కృతిక వారధిగా పరిగణించబడింది. మాకియవెల్లి ని ఆధునిక రాజకీయశాస్త్ర పితామహునిగా పిలుస్తారు. ఈయన చాలా సంవత్సరాలు ఫ్లారెన్స్ రిపబ్లిక్ సీనియర్ అధికారిగా దౌత్య, సైనిక విషయాల బాధ్యతలు నిర్వహించారు. మధ్య ఇటలీ ప్రాంతం టస్కనీ లో మధ్య ఇటాలియన్ దేశం ఫ్లారెన్స్. రాజవంశీయులు అధికారంలో లేని 1498–1512 మధ్య కాలంలో మాకియవెల్లి ఫ్లారెన్స్ న్యాయస్థాన కార్యదర్శిగా పనిచేశారు. 1513 లో ప్రఖ్యాత రచన 39;యువరాజు (ద ప్రిన్స్) రాశారు. ఈ యువరాజు నీతి నియమాలు, నిజాయితీ, యోగ్యతలేని మోసపూరిత, అన్యాయ, కపట స్వభావి. ఈ గుణగణాల రాజకీయులను వర్ణించడానికి వాడే వ్యతిరేక పదం మాకియవెల్లియనిజం. ద ప్రిన్స్: కుతంత్ర రాజకీయ సమర్థ నిర్వహణకు అవినీతి, అబద్ధాలు, మోసం,అస్మదీయుల అణచివేత, తస్మీయుల వంచన, అమాయకుల హత్యలు సర్వ సాధారణ లక్షణాలని మాకియవెల్లి ద ప్రిన్స్ లో వివరించారు. శత్రువులను పసిగట్టడం, వారితో ప్రవర్తన, యుద్ధంలో మోసం, రాజకీయ మిత్రులతో వ్యవహారం మొదలగు అనేక అంశాలను విశదీకరించారు. దేశ, విదేశ రాజకీయ మిత్రపక్షాలు ఎప్పటికీ శత్రువులేనన్నారు. వారిని మిత్రులుగా పరిగణించినవారి వినాశం తప్పదన్నారు. దుర్మార్గులు అధికమైన ప్రపంచంలో దుష్టులుగా బతకడం నేర్చుకోవాలి. లౌకిక సంస్థల్లో, మత పాఠశాలల్లో బోధించే సద్గుణాలు నిత్యజీవనంలో ఆ సంస్థల రక్షణకు కూడా పనికిరావు. సింహబలం, నక్కజిత్తులు నాయకుని కవచాలు కావాలి. తమ అభిరుచులు నెరవేరుతున్నంత వరకే మిత్రపక్షాలు మిత్రధర్మాన్ని పాటిస్తాయి. శత్రుపక్షాలనే కాదు అప్పుడప్పుడు మిత్రపక్షాలను, సొంత మంత్రులను కూడా బెదిరిస్తూ, భయపెడుతూ ఉండాలి. రాజకీయ వంచన, వక్రమార్గం, కుటిలత, ఆదర్శరహిత కార్యసాధక రాజకీయాలకు అనుబంధ, పర్యాయ పదంగా 39; మాకియవెల్లియనిజం39; ను వాడుతారు. ఈ లక్షణాలన్నిటినీ నేటి పాలకులు నేర్చుకున్నట్లుంది. అధికార నిర్వహణకు, కొనసాగింపుకు దుర్మార్గాన్నీ, కపటం, కుట్రలను రచయిత నియంతలకు బోధించాడని, హత్యలను ప్రోత్సహించాడని పాఠకులు విమర్శించారు. ఆ పుస్తకం అపఖ్యాతి పాలైంది. మాకియవెల్లి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, సార్వభౌమత్వాలను ప్రేమించే ఉత్తమ పౌరుడని, ఆధునిక ప్రజాస్వామ్య రాజకీయ తత్వశాస్త్రానికి ప్రేరణ, వివరణ, జ్ఞానోదయ సిద్ధాంతాలను తన రచనలలో ప్రతిపాదించిన రాజకీయవేత్త అని పలువురు రాజకీయ ప్రముఖులు కొనియాడారు. ప్రిన్స్ రచనకు ప్రేరణ: మాకియవెల్లి అతి సామాన్య కుటుంబంలో జన్మించారు. మట్టి బట్టల స్థితి నుండి రాచవస్త్రాల స్థాయికి ఎదిగారు. తాము అధికారంలో లేనప్పుడు విదేశీ విధానాన్ని, నగర సంరక్షణను పర్యవేక్షించిన పాపానికి మాకియవెల్లి తమకు వ్యతిరేకంగా కుట్ర



పన్నాడన్న అభియోగంతో కొత్త పాలకులు ఆయన ఉద్యోగం ఊడబీకి పెడరెక్కలు విరిచి కట్టి జైలు పైకప్పుకు వేలాడదీసి నేలకేసి బాదారు. మాకియవెల్లి మౌనంగా శిక్ష భరించారు. మాజీ పాలకులు తమకు గిట్టనివారైతే వారి పాలనలో ఉద్యోగధర్మంగా మంచి చేసినవారూ కొత్త పాలకులకు శత్రువులే. నేటి భారతంలో కనిపించే నిత్యసత్యమిది. ఒక రోజు మాకియవెల్లి తన రాత్రిభోజనానికి కావలసిన పక్షుల కోసం రైతులతో చాలా మొండి బేరమాడారు. 500 ఏళ్ళ క్రితమే అసాధారణ రచయిత జీవితంలో సాధారణ మానవ ప్రవర్తన చోటుచేసుకుంది. చాలా మంది ఘనుల పూర్వ గుణాలు ఇలాగే ఉంటాయి. తన యువరాజు39; రచనకు పునాది ఆ అమానవీయ బేరమేనని 10.12.1513 న తన మిత్రుడు ఫ్రాన్సెస్కో విట్టోరి కి ఉత్తరం రాశారు. ;స్వప్రయోజనానికి అమాయక కష్టజీవుల దోపిడీ39; ప్రిన్స్ రచనకు స్ఫూర్తినిచ్చిందేమో! యువరాజు పుస్తకాన్ని తనను శిక్షించిన్ రాజవంశీకులలో ఒకరైన లోరెంజొ డి మెడిసి కి అంకితమిచ్చి తన రాజకీయ అనుభవాన్ని, జ్ఞానాన్ని అందించే మిత్రున్నని ప్రకటించుకున్నారు. శాశ్వత రాజకీయ శత్రువులుండరని మాకియవెల్లి ఆనాడే తెలియ పరిచారు. మా గడ్డపై అడుగే పెట్టొద్దన్న ప్రపంచ్ పోలీసు సహజ మిత్రుడు, వ్యూహాత్మక భాగస్వామి కావడానికి, నిన్నటి అవినీతీశులు నేటి నైతిక మిత్రులవడానికి ప్రేరణ మాకియవెల్లి యే. మాకియవెల్లియనిజం ప్రభావం: మాకియవెల్లియనిజం ఉత్తర ఐరోపా రాజకీయాలకు సోకిన విదేశీ ప్లేగ్ అన్నారు. ఇది ఇటలీ లో మొదలై ఫ్రాంస్ లో వ్యాపించింది. విలియం షేక్సపియర్, క్రిస్టఫర్ మార్లోవె లాంటి ఆంగ్ల నాటకకర్తలు మాకియవెల్లియనిజం ను ఉత్సాహకరంగా ప్రస్తావించారు. షేక్సపియర్ తన రచనల్లో ;ఊసరవెల్లికి అదనపు రంగులు చేర్చగలను. అపాయకర ప్రోటియస్ బ్యాక్టీరియాను ప్రయోజనకారిగా మార్చగలను. హత్యా సంఘటనలను పాత్యాంశాలుగా నిర్ధారించగలను.; వంటి వర్ణనలు చేశారు. నేడు ప్రపంచమంతా ఈ ప్రభావం కనిపిస్తుంది. భారత్ లో నేటి మాకియవెల్లియనిజం: హంతకులు, నేరగాళ్ళు, పశ్చాత్తాప గుణహీనులు, మత పక్షపాతులు, కళ్ళెదుటే మనుషులను చంపుతున్నా బాధ్యత మరిచారు, మాటల మాయగాళ్ళు, వేల ప్రాణాలు పోయినా, కోట్ల ప్రజాధనం ఖర్చయినా కుర్చీ దక్కాలనుకునేవారు, కులమత, భాష, సంస్కృతి ఆచార సంప్రదాయాలతో ప్రజలను చీల్చినవారూ నేటి ప్రభుత్వాధినేతలు. పాలకుల దుష్ట తాత్వికత దళితులను, ముస్లింలను, ఆదివాసీలను హింసిస్తున్నది. ఈ ప్రజలు దేశవ్యాపిత ఆందోళనకు దిగారు. రానున్న ఎన్నికల్లో వీరి నిరాదరణ ముప్పును తప్పించుకోవాలి. పీడితులను బుట్టలో వేసుకోవాలి. ఆ కుయుక్తితో ఆధిపత్య గుణ సంపన్నదళితుడు, పక్షపాత మత తాత్వికుడు, దోపిడీ వర్గ ప్రతినిధి, పాలక మద్దతుదారుని రాష్ట్రపతిని చేశారు. అపర భట్రాజు, సంతార మోసాల సమర్థకుడు, అసత్య చక్రవర్తి, చరిత్ర వక్రుడు, మాటతప్పిన వాడు, ఉపాపతిని ఉప రాష్ట్రపతిని చేశారు. మానవతావాది, దేశభక్త అధికారి, దార్శనికుడు, ప్రజ్ఞాశాలి. గోపాల కృష్ణ గాంధీ దేశ అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు పనికి రాలేదు. ఈ ఎన్నికలలో ప్రజాహితాన్ని గాలికొదిలిన ప్రజాప్రతినిధులు, వీరిని సమర్థించిన పార్టీలు, మాయల ఫకీర్లకు అధికార అవకాశమిచ్చిన పాత పాలకులు, ప్రస్తుత ప్రజాకంటక పాలకులు మాకియవెల్లియన్లే. ప్రజాప్రయోజనాలు గమనించకుండా వస్తు సేవల పన్ను పథకాన్ని ప్రచారం చేసిన ప్రలోభ ప్రకటనకర్తలు బచ్చన్, సింధూలు కూడా. పనామా పత్రాల శిక్ష తప్పించుకోవడానికి అమితాబ్ అత్యుత్సాహం చూపారు. సింధు ఎందుకు మాకియవెల్లియన్ అయింది? అబద్ధ ప్రకటనలను తిరస్కరించిన ఆదర్శ గురువు గోపీ గుర్తుకు రాలేదా? ప్రధాని అధీనంలో పనిచేసే నేర పరిశోధన, ప్రభుత్వ సంస్థలు పాలక పార్టీకి ప్రయోజనకార్లుగా మారడం, మిత్రపక్షాల బెదిరించడానికి, ప్రతిపక్షాలను నిర్వీర్యపరచడానికి కోర్టులు కొట్టేసిన పాత కేసులను తిరగదోడడం, పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం, ఓడినవారికి మంత్రి పదవులు, దొడ్డిదారిన రాజ్యసభ, శాసన మండలి సీట్లివ్వడం, కుర్చీ కోసం హత్యలు, అస్మదీయుల అణచివేత, సహచర మంత్రివర్గ సభ్యులపై నిఘా ఉంచి, బెదిరించి చెప్పుచేతల్లో ఉంచుకోవడం, మత అసహనాలు, తాత్విక భేద ప్రయోగాలు, మెజారిటీ మతస్థుల కేంద్రీకరణ, మైనారిటీల దుర్లక్ష్యం, రాజ్యాంగ విరుద్ధంగా రాష్ట్రాలను చెరపట్టడంలో సంఘ్ గవర్నర్ల సహకారం, రాజకీయ భవిష్యత్తు శూన్యమని హతాశులైన నితీశులు నీతీశులై పాత రోతతో జతగట్టడం మాకియవెల్లియనిజాలే.

లంబాడీల దుర్భర జీవనం

- ఇప్పటికీ ఆర్థిక వనరుల కొరత
- పశుసంపద మాత్రమే ఆసరా
- ఇండియాలో 7 కోట్ల మంది లంబాడాలు
- అత్యధికులు దారిద్ర్యరేఖకు దిగువనే
- ఇతర మతాలవైపు చూస్తున్న నిరుపేదలు

దేశంలో లంబాడీలు, బంజారాలు తరతరాలుగా అసమానతలతో వెనకబడి ఆర్థిక జీవనం కొనసాగిస్తున్నారు. రెండవ ప్రపంచ యుద్ధం అనంతరం సైన్యంలో చేరి పనిచేశారు. ఎడ్లబండిపై ఉప్పుఅమ్ముకుంటూ సంచార జీవనం సాగించారు. ఇప్పుడు ఆర్థిక వనరులు సరిగా లేక అడవిలో కట్టెలుకొట్టి, పండ్లు సేకరించి అమ్ముకోవడం ద్వారా, పశువుల సంపదను ఆసరా చేసుకొని జీవిస్తున్నారు. దేశంలో లంబాడీలు (బంజారా) ప్రత్యేకంగా తండా సముదాయంతో భాష, వేష, పండుగలు, పెళ్లిల్లు, పంచాయితీలు కూడా ప్రత్యేకమైనవిగా వీరి చరిత్ర ఉంది. ఎవ్వరూ వీరి జీవితం గురించి పూర్తిగా రాయలేదు.. దేశంలో 28 రాష్ట్రాలలో 420 జిల్లాల్లో ఏడుకోట్ల జనాభా కలిగి ఉన్నారు. 96.76శాతం హిందువులుగా, 3.08 క్రిస్టియన్స్‌గా, 0.01 జైనులుగా, 0.04 ఇస్లాంలుగా, 0.02 ఇతర మతాల వైపు ఆకర్షితులయ్యారు. 12శాతం పురుషులు, 3 శాతం మహిళలు మాత్రమే చదువుకున్నారని అంచనా. 15 రాష్ట్రాల్లో లంబాడీలు అధికంగా గోర్‌బోలీ భాష ఆయా రాష్ట్రాల్లో మాట్లాడుతున్నారు. హిందీ, తెలుగు, కన్నడ, మరాఠా, మార్వాడీ, బెంగాలీ, దుండారీ, చత్తీస్‌ఘర్, బాగ్రీ, గుజరాతీ, మాల్వీ, మోవాలీ, మేర్‌వారీ, ఓడిస్సా, సిక్వాడీ, లంబాడీ, గోర్‌బోలీ దేశంలో అభివృద్ధికోసం ఆర్టికల్ 8 ఉన్నది. భాషను అభివృద్ధి చేయడంలో కేంద్ర ప్రభుత్వాలు ముందుకు రావడంలేదు. దేశం మొత్తం మీద లంబాడీలకు పండుగలు ఏడు మహిళా దేవతలను వాటితోపాటు ప్రకృతిని ఆరాధించడం వారి సంప్రదాయం. తీజ్ మత్రాల్ సిక్లా, కంకాళీ, ఇంగ్లా, మేరామ, ద్వాళ్ ఆంగళ్, సేవాలాల్‌లను పూజిస్తారు. తరతరాలుగా వున్న లంబాడీ భాష కనుమరుగవుతున్నది. మనం మాట్లాడుదాం మన భవిష్యతరానికి మాట్లాడనిద్దాం! దేశంలో 53శాతం లంబాడీలుగా, 25శాతం బంజారాలుగా, 18శాతం ఇతర పేర్లతో పిలువబడుతున్నారు.

చౌహాన్ (6 గోత్రాలు) రాథోడ్ (27 గోత్రాలు), పమార్ (21 గోత్రాలు) జాదవ్ (61 గోత్రాలు) పైచిలుకుగా ఉన్నాయి. బంజారా ప్రత్యేక వస్త్రాధారణతోపాటు వారి దగ్గర తులం బంగారంతో చేసిన ముక్కుపుడక, కిలో వెండితో ఆభరణాలు, పంచలోహాలతో కలిసి ఆభరణాలు వారి ప్రత్యేక అలంకరణ. ఇపడు పండుగలకు పెళ్ళిలకు ఇతర శుభకార్యాలకు ధరించి వారి వేషధారణ కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వీటితోపాటు ఆటలు, పాటలు, డ్యాన్సులు కూడా అవసరమే. దేశం మొత్తం వ్యాపించి యున్నందున వీరికి రావాల్సిన సంక్షేమ ఫలాలు, విద్యా, వైద్య, భూమి, నీళ్ళు, నిధులు, అభివృద్ధి ఫలాలు అందడంలేదు. ఇప్పటికీ ఆయా రాష్ట్రాల్లో అసమానతలు ఉన్నాయి.

కాలం మారుతుంది. ఏ జాతి చైతన్యం అయినా మారుతుంది. మార్పు అనేది సహజం. పాతది వదిలేసి కొత్తది కోరుకోవడం అవసరం. మార్పుకు అనుగుణంగా సమాజ అవసరాలకు తీర్చిదిద్దుకోవడం చరిత్ర. మన కర్తవ్యాన్ని నెరవేర్చుకోవడం, నాగరికతా సంస్కృతులు సుసంపన్నమౌతుంది. 7 కోట్ల మంది లంబాడీల భాష, వేషధారణ అంతరించే పరిస్థితి ఉంది. 17వ శతాబ్దంలో తండాలుగా ఏర్పడ్డాయని చరిత్రకారులు చెవుతున్నారు. అప్పటి నుండి భూమిలేనివారుగా ఉన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా,



సంస్కృతుల్లో శాస్త్ర సాంకేతికాల్లో అభ్యుదయంగా మలచుకోవాల్సిన అక్షరాయుధం నేటికీ లంబాడీల దరి చేరలేదు. అందుకే వారి చరిత్ర జీవన విధానం ఎక్కడా రాయబడలేదు. వీరిని చరిత్రవైపు మళ్ళించ కుండా సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచకీరణ వైపు పెట్టుబడి దారి చేతుల్లోకి వనరులు వెళుతున్నాయి. భాషా శాస్త్రవేత్త సాహితీ అకాడమీ పురస్కార గ్రహీత పీపుల్స్ లింగ్విస్టిక్ సర్వే ఆఫ్ ఇండియా (పిఎస్‌ఎల్‌ఐ) చైర్మన్ గణేష్, ఎన్. దేవిలు 780 భాషలకు 400 భాషలు అంతరించే పరిస్థితి ఉందన్నారు. 30 భాషలు మాత్రమే వాడుకలో ఉన్నాయి. లంబాడీ భాష, గోర్‌గోలీని రక్షించుకోవాల్సిన అవసరం ఉంది. 250 భాషలు అంతరించాయన్నారు. గిరిజన లంబాడీ తండాల మీద దాడి ప్రారంభించారు. వారి పండుగల్లో బ్రాహ్మణులు వచ్చారు. వ్యాపారంలో, మార్కెట్స్‌లో కూడా పెట్టుబడిదారులు ప్రవేశించారు. లంబాడీలుఅటవిలో లభించే వంటచెరకును అమ్ముకునే పరిస్థితి లేదు తినే తిండిలో మార్పు వచ్చింది. వేష, భాషలో సంస్కృతుల్లో ప్రైవేటీకరణ జోరు పెరిగింది. చివరికి తండాలను కూడా లేకుండా చేయాలనే కుట్రజరుగుతుంది. ఆచార వ్యవహారాల్లో పంటపొలాల్లో, తిండిలో పాడే పాటల్లో, ఆడే ఆటల్లో కూడా మార్పు వస్తున్నది. తండాల్లో ఇప్పటికీ ఉదయాన్నే కోడి కూస్తే లేవడం, పొద్దుపోకముందే రాత్రి భోజనం చేసే పరిస్థితి ఉంది. దేశం మొత్తం మీద ఉన్న బంజారాల్లో బోర్‌బోలీని వారి ఆచార వ్యవహారాలను చైతన్య పరుస్తూ వారికి అన్ని రకాల సంక్షేమ ఫలాలు ఆర్థిక వనరులను ఉపాధి అవకాశాలు కల్పించి రక్షించుకోవాలని ప్రభుత్వంపై వత్తిడి తీసుకొద్దాం

లంబాడీలను వివిధ రాష్ట్రాల్లో పిలిచే పేర్లు

తెలంగాణ	లంబాడీ, బంజారా
ఆంధ్రప్రదేశ్	సుగాలి, లంబాడీ
ఉత్తరప్రదేశ్	బంజారా
హర్యానా	సిరికివాలా
బీహార్	వనజారా
మధ్యప్రదేశ్	బంజారా
జార్ఖండ్	వనజరా
చత్తీస్‌ఘడ్	బంజారా
కర్ణాటక	లమాణీ, లంబాడీ
తమిళనాడు	సుగాలి
కేరళ	గోర్, గౌర్యా
రాజస్థాన్	గవారియా
పంజాబ్	సిరికివాలా
మహారాష్ట్ర	గవర, కంగ్‌సిమా
ఢిల్లీ	సిరికి బాంద్
ఒడిస్సా	లంబాడీ

చరిత్రలో ఈరోజు

ఆగస్టు 17

జననాలు

1884: మహబూబ్ అలీ ఖాన్, హైదరాబాదును పరిపాలించిన అసఫ్‌జాహీ వంశపు ఆరవ నవాబు.

మరణాలు

1817: వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు, గుంటూరు ప్రాంతమును పరిపాలించిన కమ్మరాజు, అమరావతి సంస్థాన పాలకుడు.

1980: కొడవటిగంటి కుటుంబరావు, ప్రసిద్ధ తెలుగు రచయిత, హేతువాది.

2007: దశరథ్ మాంఝీ మౌంటెన్‌మ్యాన్

దశరథ్ మంజీ


దశరథ్‌మంజీ (1934– 2007 ఆగస్టు 17) బీహార్ రాష్ట్రం లోని గెహ్లోర్ గ్రామానికి చెందిన ఒక సామాన్యుడు. ఈయన ఇరవైరెండు సంవత్సరాలు కష్టపడి తానే ఒక సైన్యంగా కొండనే తొలిచిన వ్యక్తి. ఆయనను మౌంటెన్ మ్యాన్‌గా పిలుస్తారు. గెహ్లోర్ బీహార్ రాజధాని పాట్నాకు దాదాపు 100 కి.మీ దూరాన ఉన్న ఓ పల్లె. బయటి ప్రపంచానికీ ఆ గ్రామానికీ మధ్య ఓ కొండ అడ్డం. గెహ్లోర్ వాసులు నిత్యావసరాలు కొనుగోలు చేయాలన్నా, కొండ చుట్టూ తిరిగి వెళ్లాల్సిందే. పోనీ అలాగే వెళ్దామా అంటే 32 కి.మీ దూరం. కొండను పూర్తిస్థాయిలో తొలిస్తే అది కేవలం 3 కి.మీ. ప్రయా ణం. 2006లో అప్పటి బీహార్ సీఎం నితీశ్‌కుమార్ జనతాదర్బార్‌కు వెళ్లాడు మాంఝీ. నితీష్‌కుమార్ ఆయనను వేదికపైకి ఆహ్వానించాడు. ఓ ఐదు నిమిషాలు సీఎంగా ఉండమంటూ అతనిని కుర్చీమీద కూర్చోబెట్టారు.

శ్రీ రాజా వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు



శ్రీ రాజా వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు (ఏప్రిల్ 20, 1761–ఆగష్టు 17, 1817) గుంటూరు ప్రాంతమును పరిపాలించిన కమ్మరాజు. అమరావతి సంస్థాన పాలకుడు. క్రీస్తుశకము 1413 నుండి తీరాం ధ్రదేశములోని ఒక భాగమును పాలించిన కమ్మవాసిరెడ్డి వంశ మునకు చెందినవాడు వేంకటాద్రి నాయుడు. కృష్ణా మండలములోని చింతపల్లి వీరి రాజధాని. కమ్మ వాసిరెడ్డి వంశము వారు తొలుత స్వతంత్రులైనను పిమ్మట గొల్లకొండ నవాబులకు తదుపరి బ్రిటిషు వారికి సామంతులుగ వుండిరి. వేంకటాద్రి రాజధానిని కృష్ణానది ఆవల ఒడ్డుననున్న గుంటూరు మండలంలోని అమరావతి/ధరణి కోటకు మార్చాడు. వేంకటాద్రి గొప్పకవి పండిత పోషకుడు మరియు మంచి పరిపాలనాదక్షుడు. పిండారీ దండులను ఎదుర్కొని ఆ ప్రాంతములలో అడుగు పెట్టనివ్వని మొనగాడు.

కొడవ గంటి కుటుంబరావు



కొడవటిగంటి కుటుంబరావు (అక్టోబర్ 28, 1909–ఆగష్టు 17, 1980), ప్రసిద్ధ తెలుగు రచయిత, హేతువాది. కొకుగా చిరపరిచితుడైన ఆయన తన యాభై ఏళ్ళ రచనా జీవితంలో పది పన్నెండు వేల పేజీలకు మించిన రచనలు చేసాడు. చందమామ పత్రికను చందమామగా తీర్చిదిద్దిన ప్రముఖులలో ఆయన అగ్రగణ్యుడు. సమకాలీన మానవ జీవితాన్ని పరామర్శించి, విమర్శించి, సుసంపన్నం చేసేదే సరైన సాహిత్యంగా ఆయన భావించాడు. జగత్తులో స్థలము, కాలము అనే రెండు కొలతలు ఉన్నట్టు శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. జగత్తుకు ఈ రెండు కొలతలే కాకుండా బుద్ధి అనేది కొలతగా పనిచేస్తుంది అనే సిద్ధాంతాన్ని బుద్ధికొలత వాదం అనే పేరుతో ఇతడు ప్రతిపాదించాడు. ఈ ప్రతిపాదన అనేక చర్చలకు దారితీసింది. వాఖ్యలు: సాహిత్యం నుండి ప్రజల్నీ, రాజకీయాల నుండి సాహిత్యాన్నీ, ప్రజల నుండి రాజకీయాలనీ రక్షించే ప్రయత్నాలు చూస్తూంటే నాకు నవ్వొస్తుంది. నియంతల మీదా, నిరుద్యోగం మీద, లాకౌట్ల మీదా, యుద్ధాల మీదా గొంతెత్తేందుకు కళాకారులకు హక్కు లేదు.., అది రాజకీయులకే ఉందనడం మూర్ఖత్వం. అణగదొక్కాలనుకునేవారే ఇలాంటి తలతిక్కవాదం చేస్తారు.



పాకిస్తానీలకు సుష్మా స్వరాజ్ కానుక: పెండింగ్ వీసాల క్లియరెన్స్

న్యూఢిల్లీ: భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి సుష్మ స్వరాజ్ పాకిస్థాన్ వాసులకు వరమిచ్చారు. భారత్ నేవీ అధికారి కుల్ భూషణ్ జాదవ్ కు పాక్ సైన్యం మరణశిక్ష విధించిన అనంతరం పాక్ వాసులకు మెడికల్ వీసాలు జారీ చేయడంలో జాప్యం జరుగుతోంది. దీంతో పలువురు పాకిస్థానీలు నేరుగా సుష్మా స్వరాజ్ ట్విట్టర్‌కు వినతులు పెడుతున్నారు. అలాంటి వాటిని ప్రత్యేక శ్రద్ధతో పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసేవారు. దీంతో వారికి వెంటనే వీసా రావడం, వారు భారత్ లో వైద్యం తీసుకోవడం జరిగేది.

ఈ క్రమంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పెండింగ్ లో ఉన్న పాకిస్థాన్ రోగుల మెడికల్ వీసాలన్నింటినీ వీలైనంత త్వరగా క్లియర్ చేయనున్నామని ట్విటర్ ద్వారా తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న మెడికల్ వీసాలన్నింటినీ అనుమతిస్తున్నాం. ఇండియా ఇన్ పాకిస్థాన్ అని ట్వీట్ చేశారు. పాక్ నుంచి భారత్ కు వైద్య సాయం నిమిత్తం ప్రతి నెలా సుమారు 500 మంది పాకిస్థానీ పేషెంట్లు వస్తున్నారని గణాంకాలు చెబుతున్నాయి. తాజా నిర్ణయంతో పాక్‌లో వైద్యసాయం కోసం చూస్తున్నవారు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


బిజినెస్

16-8-2017 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్	
ఆరంభం	31,187.25
గరిష్ఠం	31,494.61
కనిష్ఠం	31,121.63
ముగింపు	**31,770.89**
మార్పు (పా)	321.86
మార్పు (శా)	1.07

నిఫ్టీ	
ఆరంభం	9,825.85
గరిష్ఠం	9,903.95
కనిష్ఠం	9,773.85
ముగింపు	**9,897.30**
మార్పు (పా)	103.15
మార్పు (శా)	1.05

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	10,272.87	+100.70	+0.99
S&P BSE SENSEX Next 50	33,540.49	+438.94	+1.33
S&P BSE 100	10,273.22	+106.12	+1.04
S&P BSE MidCap	15,282.34	+189.72	+1.26

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
GODFRYPHLP	1040.05	+127.65	+13.99
SPARC	369.75	+34.85	+10.41
GRANULES	126.55	+10.10	+8.67
TATAGLOBAL	193.30	+14.60	+8.17
TORNTPHARM	1316.65	+98.75	+8.11

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
RELIGARE	69.75	-12.95	-15.66
BIOCON	328.80	-20.45	-5.86
RCOM	23.35	-0.75	-3.11
APOLLOHOSP	1159.15	-33.25	-2.79
CENTRALBK	74.65	-2.00	-2.61

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
MFSL	605.10	586.89	9697760
HDFC	1741.55	193.37	1113135
KOTAKBANK	1001.55	110.38	1128944
ASHOKLEY	104.55	66.71	6434780
SUNPHARMA	485.20	62.77	1306981

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	**63.7382**	యూరో	**75.2876**
యన్	**57.6300**	పౌండ్	**83.1465**

అసలు చైనా నుంచి ఏం దిగుమతి అవుతున్నాయి?

లెక్కలు తేలుస్తున్న మోడీ సర్కారు

- చైనా వస్తువులు నిషేధించాలని జోరుగా సాగుతున్న ప్రచారం
- చైనా ఐటీ ప్రాడక్టులతో డేటా తస్కరణ జరుగుతోందని అనుమానాలు
- స్మార్ట్‌ఫోన్ వాడకందారులకు కేంద్రం హెచ్చరిక
- సుంకాలను పెంచాలని కూడా ప్రభుత్వ యోచన
- 22 బిలియన్ డాలర్లకు చేరిన చైనా నుంచి దిగుమతులు



న్యూఢిల్లీ: దేశంలో చైనా వస్తువులను బహిష్కరించాలన్న డిమాండ్ పెరుగుతూ, సోషల్ మీడియాలో ప్రచారం జోరుగా సాగుతున్న వేళ, చైనా నుంచి ఏ మేరకు ప్రోడక్టులు దిగుమతి అవుతున్నాయో తేల్చేందుకు కేంద్రం కదిలింది. భద్రతా పరమైన అంశాలతో పాటు డేటా లీకేజీలు నిండిన ఎలక్ట్రానిక్స్, ఐటీ ఉత్పత్తుల ఇంపోర్ట్ పై లెక్కలు తీసే దిశగా సమీక్ష నిర్వహించింది. చైనా దిగుమతులను నిషేధించాలని, కుదరని పక్షంలో సుంకాలను భారీగా పెంచాలని పలువురు డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇదే సమయంలో డోక్లామ్ లో నెలకొన్న పరిస్థితులు, ఇరు దేశాల మధ్యా వ్యూహాత్మక వాణిజ్య బంధాలపైనా ప్రభావితం చూవుతున్న వేళ భారత్ ఈ రివ్యూను నిర్వహించడం గమనార్హం. ఇండస్ట్రీ చాంబర్ సీఐఐ లెక్కల ప్రకారం, ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగంలో చైనాకు చెందిన 22 బిలియన్ డాలర్ల విలువైన ప్రొడక్టులున్నాయి. ముఖ్యంగా స్మార్ట్ ఫోన్ మార్కెట్లో చైనా కంపెనీలు దూసుకెళుతున్నాయి. ఆన్ లైన్ వాణిజ్య మాధ్యమాల ద్వారా నిత్యమూ కోట్లాది రూపాయల ఆదాయాన్ని చైనా కంపెనీలు పొందుతున్నాయి. చిన్న చిన్న బొమ్మల నుంచి పెద్ద పెద్ద పరికరాల వరకూ ఎన్నో చైనాలో తయారైన వస్తువులు భారత మార్కెట్లో ఉన్నాయన్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా ఫోన్లతో పాటు వైద్య రంగంలో ఉపకరించే పరికరాలు, టెలికం నెట్ వర్క్ పరికరాలు, ఐఓటీ (ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్) డివైస్ లు ప్రధాన స్థానాన్ని ఆక్రమించుకుని ఉన్నాయి.

అసలు చైనా నుంచి వస్తున్న వస్తువులేంటన్న విషయాన్ని తేల్చేందుకు ఐటీ, న్యాయ శాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్, ఇటీవల ఓ ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఇండియాలో ఉత్పత్తి రంగాన్ని ప్రోత్సహించడం ద్వారా చైనా ప్రొడక్టులకు చెక్ చెప్పవచ్చని పలువురు అధికారులు అభిప్రాయపడ్డారు. ఇది జరిగేందుకు సుదీర్ఘ సమయం పడుతుందని వారు పేర్కొన్నారు. ఇండియాలో అతిపెద్ద ఆన్ లైన్ మార్కెట్ ప్లేస్ లో సైతం చైనా కంపెనీలు చెప్పుకోతగ్గ వాటాలను కలిగివుండటం, డేటా సర్వర్లు చైనాలో ఉండటం దేశానికి ప్రమాదకరమన్న అభిప్రాయం కూడా ఈ రివ్యూ మీటింగ్ లో వెల్లడైంది. ఇక భారత ఐటీ ఇండస్ట్రీ ప్రస్తుతం 280 బిలియన్ డాలర్ల విలువను కలిగివుండగా, 2022 నాటికి ట్రిలియన్ డాలర్లకు పెరుగుతుందన్న అంచనాల నేపథ్యంలో చైనా ప్రాతినిధ్యాన్ని సాధ్యమైనంతగా తగ్గించాలని భావిస్తున్నట్టు ప్రభుత్వ అధికారి ఒకరు తెలిపారు.

స్మార్ట్‌ఫోన్ కంపెనీలకు కేంద్రం కీలక ఆదేశాలు: చైనీస్ స్మార్ట్‌ఫోన్లు వాడుతున్నారా? అయితే జాగ్రత్తగా ఉండాల్సిందే. మీ వ్యక్తిగత సమాచారాన్ని మీ ఫోనే తీసుకెళ్లి, చైనా చేతుల్లో పెట్టే అవకాశాలున్నాయట. డేటా లీకేజీ, దొంగతనంపై తాజాగా వస్తున్న ఆరోపణల నేపథ్యంలో 21 స్మార్ట్‌ఫోన్ తయారీ కంపెనీలకు కేంద్రం కీలక ఆదేశాలు జారీచేసింది. మొబైల్ ఫోన్ల భద్రత కోసం, కంపెనీలు తీసుకుంటున్న భద్రతా ప్రమాణాలేమిటో తమకు తెలియజేయాలని ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వశాఖ ఆదేశాలు జారీచేసింది. ప్రభుత్వం ఆదేశాలు జారీచేసిన కంపెనీల్లో ఎక్కువగా చైనీస్ సంస్థలే ఉన్నాయి. కంపెనీలు అందిస్తున్న భద్రతా భరోసాలో డివైజ్, దాని ఆపరేటింగ్ సిస్టమ్, డివైజ్ బ్రౌజర్, ప్రీ-లోడెడ్ యాప్స్ ఉన్నాయి. మొబైల్ ఫోన్లు లేదా స్మార్ట్‌ఫోన్ భద్రతా, రక్షణ ఎంతో అవసరమని, విలువైన సమాచారాన్ని యూజర్లు దీనిలో కలిగి ఉంటారని ఈ మంత్రిత్వ శాఖకు చెందిన ఓ అధికారి చెప్పారు. డిజిటల్ పేమెంట్స్ నుంచి వ్యక్తిగత డేటా వరకు ప్రతిదానికి మొబైల్‌ను వాడుతున్నారన్నారు.

ఒకవేళ అవసరమైన తనిఖీలో, ఆడిట్‌లో డివైజ్‌లు కనుక పట్టుబడితే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. థర్డ్ పార్టీకి డేటా లీకయ్యే విషయంలో తాము అసలు తలొగ్గేది లేదని తెలిపారు. ప్రస్తుతం డేటా పాత్ర చాలా కీలకమని, దాన్ని సురక్షితంగా ఉంచాల్సిన బాధ్యత ఉందని అధికారి పేర్కొన్నారు. ఐటీ యాక్ట్, సెక్షన్ 43(ఏ) కింద యూజర్ల డేటాను సురక్షితంగా ఉంచే బాధ్యత కంపెనీలదేనని కూడా తెలిపారు. నిబంధనలకు అందరూ కట్టుబడి ఉండాల్సిందేనన్నారు. అంతర్జాతీయంగా, జాతీయంగా కాంటాక్ట్ జాబితాలు, టెక్ట్స్ మెసేజ్‌లు లీకవుతున్నట్టు కేసులు వెలుగులోకి వచ్చాయని చెప్పారు. అదేవిధంగా ఈ సమస్య రిమోట్ సర్వర్లలో ఉందన్నారు. భారత్‌లో చాలా చైనీస్ కంపెనీలు స్మార్ట్‌ఫోన్లను విక్రయిస్తున్నాయని, కానీ వారందరికీ భారత్‌లో సర్వర్లు లేనట్టు తెలిపారు. మరోవైపు డొక్లామ్ వివాద పరిస్థితుల నేపథ్యంలో స్మార్ట్‌ఫోన్ కంపెనీలకు కేంద్రం ఈ ఆదేశాలు జారీచేయడం చర్చనీయాంశంగా మారింది.


తొలిసారి పడిపోయిన వివో, ఒప్పో అమ్మకాలు

న్యూఢిల్లీ: మొట్టమొదటిసారి వివో, ఒప్పో కంపెనీలు తమ అమ్మకాల్లో పడిపోయాయి. జూలై నెలలో వీటి అమ్మకాలు 30 శాతం ఢమాలన్నాయి. మొత్తంగా దేశంలో స్మార్ట్‌ఫోన్ మార్కెట్ సుమారు 8 శాతం వృద్ధి చెందిన క్రమంలో వీటి అమ్మకాలు పడిపోవడం గమనార్హం. ఈ ఏడాదిలో ఈ రెండు స్మార్ట్‌ఫోన్ కంపెనీలు దేశీయ స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో 22 శాతం వాటాను కలిగి ఉన్నాయి. అంతకముందు ఎక్స్‌క్లూజివ్‌గా ఆన్‌లైన్ విక్రయాలు మాత్రమే జరిపే షావోమి లాంటి ఇతర స్మార్ట్‌ఫోన్ తయారీదారులు, ఆఫ్‌లైన్ మార్కెట్‌లోకి ప్రవేశించడంతో వివో, ఒప్పోలకు ఈ పరిస్థితి ఏర్పడింది. ఇప్పటివరకు షావోమి తన రెడ్‌మి నోట్ 4 స్మార్ట్‌ఫోన్ విక్రయాలు 5 మిలియన్ యూనిట్లకు పైగా నమోదుచేసింది. తన పోటీదారులకు షావోమి మరింత గట్టి పోటీని ఇస్తోంది.

ఈ నెలలో వివో, ఒప్పోలు 30 శాతం పడిపోయాయని, జూలై నెలలో వీటి విక్రయాలు మరింత కిందకి దిగజారే అవకాశముందని నాలుగు లీడింగ్ సెల్‌ఫోన్ రిటైల్ చైన్స్ తెలిపారు. వివో, ఒప్పో కంపెనీలు తమ స్వదేశ(చైనీస్) అధికారులను భారత్‌కు పంపిస్తున్నాయి. భారత ఎగ్జిక్యూటివ్‌లతో కలిసి వారు డిస్ట్రిబ్యూటర్లతో ప్రస్తుత పరిస్థితులపై చర్చించనున్నారు. అయితే ఈ విషయంపై వివో కానీ, ఒప్పో కానీ స్పందించడం లేదు. శాంసంగ్ తర్వాత రెండో అతిపెద్ద స్మార్ట్‌ఫోన్ బ్రాండుగా షావోమి నిలుస్తోంది.

వేతనానికే ప్రాధాన్యమంటున్న నవతరం

లింక్డ్ ఇన్ సర్వేలో వెల్లడి



న్యూఢిల్లీ: నవతరం యువత ఒక ఉద్యోగం చేసుకుంటూ మరో ఉద్యోగం గురించి ఆలోచిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వారిని కొత్త ఉద్యోగంలో చేరేలా ప్రేరేపించేది కొత్త సంస్థ ఆఫర్ చేసే వేతనమే అని లింక్డ్‌ఇన్ వెబ్సైట్ నిర్వహించిన సర్వేలో తెలింది. దేశంలో దాదావు 91 శాతం మంది ఉద్యోగులు అధిక వేతనం ఇచ్చే సంస్థల్లోకి మారేందుకే మొగ్గు చూవుతున్నారని సర్వే వెల్లడించింది. ఏప్రిల్ 2017లో 539 మంది ఉద్యోగులను విచారించి లింక్డ్‌ఇన్ ఈ వివరాలను రాబట్టింది. అలాగే ఇంటర్వ్యూలో తమకి ఇవ్వబోయే వేతనం వివరాలు తెలుసుకోవడానికి 37 శాతం మంది ఆశపడతారని, నైపుణ్యాలు పెంచుకోవడం కోసం 40 శాతం మంది ఉద్యోగం మారతారని, మంచి ఎదుగుదల అందించే ఉద్యోగాల కోసం 32 శాతం మంది ఆరాటపడుతున్నారని సర్వే తెలిపింది. అంతేకాకుండా 52 శాతం మంది ఉద్యోగంతో పాటు కంపెనీ కల్పించే అదనపు సౌకర్యాల ఆధారంగా, 45 శాతం మంది కంపెనీ పేరుప్రతిష్టల ఆధారంగా ఉద్యోగం మారేందుకు సిద్ధపడతారని తేలింది. వీటితో పాటు ఇంటర్వ్యూకి వెళ్లేముందు అభ్యర్థులు ఎలాంటి కసరత్తు చేస్తారనే విషయాలపై కూడా సర్వే విచారణ చేపట్టింది. ఇందులో ఇంటర్వ్యూ చేయనున్న కంపెనీకి సంబంధించిన వివరాల కోసం 49 శాతం మంది కంపెనీ వెబ్సైట్ను, 47 శాతం మంది ఇంటర్నెట్ బ్లాగులను, 35 శాతం మంది సంబంధిత కంపెనీలో పనిచేస్తున్న ఉద్యోగులను ఆశ్రయిస్తారని నివేదిక పేర్కొంది.

సేవ సంతృప్తికరమైతే అధిక చెల్లింపులకు ఓకే

హైదరాబాద్: తమకు అందుతున్న సేవలు సమయానుకూలంగా, సంతృప్తికరంగా ఉంటే, చెల్లించాల్సిన ఫీజుపై అధిక మొత్తాన్ని ఇచ్చేందుకు 42 శాతం మంది కస్టమర్లు సిద్ధంగా ఉన్నట్టు అమెరికన్ ఎక్స్‌ప్రెస్ నిర్వహించిన ఆన్‌లైన్ అధ్యయనం పేర్కొంది. ఫీజుకు 20 నుంచి 40 శాతం వరకూ అధికంగా చెల్లించేందుకు తాము సిద్ధమని పలువురు పేర్కొన్నట్టు 'కాంటార్ ఐఎంఆర్‌బీ' పేరిట జరిగిన ఈ సర్వే వెల్లడించింది. తమకు అందే సేవలు పారదర్శకంగా, వేగంగా ఉండాలన్నది కస్టమర్ల అభిమతమని, క్వాలిటీతో కూడిన సర్వీసెస్ అందించలేకుంటే, సంస్థను వీడేందుకు సిద్ధమని 71 శాతం మంది పేర్కొన్నట్టు అమెరికన్ ఎక్స్‌ప్రెస్ బ్యాంకింగ్ కార్పొరేషన్ సీఈఓ మనోజ్ అడ్లాకా తెలియజేశారు. 1577 మంది పట్టణ ప్రాంత కస్టమర్లను భాగం చేస్తూ సర్వేను నిర్వహించినట్టు ఆయన తెలిపారు.

సెక్యూరిటీ కోసం క్యాస్పర్ స్కీ కొత్త వర్షన్లు



హైదరాబాద్: సైబర్ సెక్యూరిటీ సేవలందిస్తున్న క్యాస్పర్ స్కీ, తాజాగా, కొత్త కొత్త వర్షన్లను విడుదల చేసింది. ఈ వర్షన్లు కొనుగోలు చేసే వారికి 'గెట్ ఏ ఫెరారీ ఎక్స్‌పీరియన్స్' పేరిట ఓ పోటీని నిర్వహిస్తున్నామని, గెలుపొందిన వారు ఇటలీలోని మర్నానెల్లోలో ఫెరారీ తయారీ కేంద్రాన్ని సందర్శింవచ్చని సంస్థ దక్షిణాసియా ఎండీ అల్తాఫ్ హల్దే ఒక ప్రకటనలో తెలిపారు. ఆరుగురు లక్కీ విజేతలను ఎంపిక చేస్తామని అన్నారు. కొత్త వర్షన్లలో యాంటీ వైరస్, ఇంటర్నెట్ సెక్యూరిటీ, టోటల్ సెక్యూరిటీలున్నాయని, తాజా సవాళ్లను ఎదుర్కొనేలా వీటిని రూపొందించామని ఆయన వెల్లడించారు.

షారుఖ్ ఖాన్‌తో హిందవేర్ ప్రచారం



న్యూఢిల్లీ: శానిటరీ వేర్ ఉత్పత్తులను విక్రయించే హిందవేర్ టీవీసీ ప్రచారం కోసం బాలీవుడ్ స్టార్ హీరో షారుఖ్ ఖాన్‌ను నియమించుకుంది. కొనుగోలుదారు తాము కలలుగన్న బాత్‌రూమును రూపొందించుకునేలా మార్గదర్శక తోడుగా ఉండాలన్న తాత్వికతను చాటిచెప్పేలా షారూక్‌తో ప్రచారం నిర్వహించనున్నట్టు సంస్థ ఎండీ సందీప్ సోమానీ వెల్లడించారు. ఆరు దశాబ్దాల అనుభవాన్ని కలిగిన హిందవేర్ వినియోగదారుల అవసరాలసపై విస్తృత అవగాహనను కలిగివుండి, వారి అవసరాలను మాత్రమే కాకుండా వారి భావోద్వేగాలను తీర్చగల రీతిలో వస్తు సేవలను అందిస్తున్నట్టు తెలిపారు. హిందవేర్‌తో తనకెంతో అనుబంధం ఉందని, వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా తమను తాము ఆవిష్కరించుకోవడంలో వారి నాణ్యతను తానెంతగానే అభిమానిస్తానని ఈ సందర్భంగా షారుఖ్ ఖాన్ అన్నారు.

ఆ అవకాశం త్రివిధ దళాల సిబ్బందికి మాత్రమే ఇచ్చామంటున్న ఎయిర్ ఇండియా



న్యూఢిల్లీ: సైన్యం, వాయుసేన, నావికా దళాల సిబ్బందికి ఎయిర్ ఇండియా తీపి కబురు చెప్పింది. ఫస్ట్ క్లాస్, బిజినెస్ క్లాస్ ప్రయాణికుల కన్నా ముందుగా విమానం ఎక్కే అవకాశం ఈ సాయుధ దళాల సిబ్బందికే ఇస్తామని ఎయిర్ ఇండియా ప్రకటించింది. త్రివిధ దళాల్లో ప్రస్తుతం పని చేస్తున్న వారినే కాకుండా, గతంలో పని చేసిన వారిని, భవిష్యత్తులో పని చేయబోయేవారిని గౌరవించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎయిర్ ఇండియా సీఎండీ అశ్వని లోహాని తెలిపారు. ఫస్ట్ క్లాస్, బిజినెస్ క్లాస్ ప్రయాణికుల కన్నా ముందుగానే వచ్చి విమానం ఎక్కాలని ఈ సందర్భంగా త్రివిధ దళాల సిబ్బందిని కోరుతున్నామని అన్నారు. దేశీయ ప్రయాణాల్లో సాయుధ దళాలకు విమాన ఛార్జీల్లో డిస్కౌంట్లు ఇస్తున్నామని, 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు.

చిన్నారుల కోసం మ్యాక్స్ లిటిల్ చాంప్



నెల్లూరు: 'మ్యాక్స్ లిటిల్ ఛాంప్ బిగ్ టాలెంట్ హంట్' పేరిట మ్యాక్స్ ఫ్యాషన్ ఇండియా, బుధవారం నాడు నెల్లూరులోని మ్యాక్స్ స్టోర్‌లో ఆడిషన్స్ నిర్వహించగా, చిన్నారులు పెద్దఎత్తున పాల్గొన్నారు. చిన్నారులు ఆడిషన్స్‌లో పాలు పంచుకోవడంతో పాటుగా డ్రాయింగ్, సింగింగ్, డ్యాన్సింగ్, ర్యాంప్ వాక్‌లో తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ పోటీలో 4-12 సంవత్సరాల లోపు బాలబాలికలు పాల్గొనగా, అంతర్జాతీయ ట్రెండ్స్‌కు అనుగుణంగా రూపుదిద్దుకున్న నూతన మ్యాక్స్ ఆటమ్, వింటర్ కలెక్షన్‌ను ర్యాంప్ వాక్‌లో ప్రదర్శించారు.

25 శాతం క్యాష్ బ్యాక్‌తో జియో మరో ఆఫర్

న్యూఢిల్లీ: ఇప్పటికే పలు ఆకర్షణీయ ఆఫర్లను ప్రకటించి మిగతా టెలికం సంస్థలకు నిద్రలేకుండా చేసిన రిలయన్స్ జియో, తాజాగా, పోస్ట్ పెయిడ్, ప్రీ పెయిడ్ రీచార్జ్ లపై మరో అద్భుత ఆఫర్ ను ప్రకటించింది. పేటీఎం, ఫోన్ పే చెల్లింపు మాధ్యమాల ద్వారా రీచార్జ్ చేసుకుంటే 25 శాతం వరకూ క్యాష్ బ్యాక్ ను ప్రకటించింది. పేటీఎం ద్వారా రూ. 300 రీచార్జ్ చేసుకుంటే రూ. 76, ఫోన్ పే ద్వారా అయితే, రూ. 75 క్యాష్ బ్యాక్ ఆఫర్ ఇస్తున్నట్టు తెలిపింది. ఈ ఆఫర్ కావాలంటే, జియో యూజర్లకు కంపెనీ పంపిన ప్రోమో కోడ్ ను ఎంటర్ చేయాల్సి వుంటుంది. ఆపై పేటీఎం యాప్ లో మొబైల్ రీచార్జ్ ఆప్షన్ ఎంచుకుని, ఫోన్ నంబర్ ఫీడ్ చేసి, 'ప్రోగ్రెస్ టు రీచార్జ్' లింక్ ను క్లిక్ చేయాలి. ఆపై ప్రోమో కోడ్ ఎంటర్ చేసి రీచార్జ్ తో పాటు క్యాష్ బ్యాక్ తీసుకోవచ్చు. రీచార్జ్ జరిగిన 24 గంటల్లోవు క్యాష్ బ్యాక్ ఆఫర్ లో భాగంగా రావాల్సిన డబ్బు మీ ఖాతాకు జమ అవుతుంది. మరిన్ని వివరాలు జియో అధికార వెబ్ సైట్ లో తెలుసుకోవచ్చు.

మూడు సంవత్సరాల కంటే ముందే సెక్యూరిటీ డిపాజిట్:

న్యూఢిల్లీ: దాదావు ఉచితమే అంటూ రిలయన్స్ అధినేత ముఖేష్ అంబాని ప్రకటించిన జియో 4జీ ఫీచర్ మొబైల్ ఫోన్లు త్వరలోనే వినియోగదారులకు అందనున్న విషయం తెలిసిందే. ఈ ఫోన్ కావాలంటే తొలుత రూ.1500 సెక్యూరిటీ డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. మూడేళ్ల తరువాత ఆ రూ.1500ను రిలయన్స్ తిరిగి ఇచ్చేస్తుంది. అయితే, ఓ జాతీయ దినపత్రిక నివేదిక ప్రకారం జియో ఫోన్ కోసం ఇచ్చిన ఆ సెక్యూరిటీ డిపాజిట్లను వినియోగదారులకు రిలయన్స్ మూడు సంవత్సరాల కంటే ముందే చెల్లించాలని భావిస్తోంది. ఇప్పటికే పలు రిలయన్స్ రిటైల్ దుకాణాల్లో ప్రారంభమైన ఈ ఫోన్ల బుకింగ్లు ఈ నెల 24 నుంచి మై జియో యాప్లోనూ ప్రారంభం కానున్నాయి. ఈ ఫోన్లకు ఆదరణ ఎలా ఉంటుందో చూడాల్సిందే.

చైనా నిండా మునగడం ఖాయం: ఐఎంఎఫ్



న్యూఢిల్లీ: అప్పుల ఊబిలో చైనా కూరుకుపోతోందని... ఆ దేశ అప్పుల భారం తార స్థాయికి చేరుకుందని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) తెలిపింది. అప్పుల మీద అప్పులు చేస్తూ, ఆర్థిక వ్యవస్థను నడిపించాలనుకోవాలనుకుంటే... జీడీపీ వృద్ధి రేటు భారీగా పతనమవుతుందని, వుట్టి మునిగే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఒక వేళ అదే గనుక జరిగితే చైనా తీవ్ర ఆటుపోట్లకు గురవుతుందని చెప్పింది. గత ఏడాది చైనా జీడీపీలో అప్పుల భారం 235 శాతంగా ఉందని... 2022 నాటికి 290 శాతానికి చేరుకుంటుందని హెచ్చరించింది. నిర్మాణాత్మక సంస్కరణలతో దానికి వెంటనే అడ్డుకట్ట వేయాలని సూచించింది.

49 శాతానికి వాటా పెంచుకుంటాం: సిగ్నా టీటీకే

ముంబై: అమెరికా కేంద్రంగా పని చేస్తున్న గ్లోబల్ హెల్త్ సర్వీస్ సంస్థ సిగ్నా కార్పొరేషన్, తన భారత సంస్థ టీటీకేలో వాటాను 49 శాతానికి పెంచుకునేందుకు అనుమతించాలని కోరుతూ, ఐఆర్‌డీఏఐకి దరఖాస్తు చేసింది. కాగా, ఈ పెరుగుదల రెగ్యులేటరీ ఆమోదాలకు లోబడి పెరగాల్సి ఉంది. ఈ సందర్భంగా సిగ్నా హెల్త్ ఇన్సూరెన్స్, ఎండీ మరియు సీఈఓ సందీప్ పటేల్ మాట్లాడుతూ, సిగ్నాలో సిగ్నా వాటాను పెంచుకోవడం చాలా కీలకమైన అడుగుగా అభివర్ణించారు. భారత ఆరోగ్య బీమా మార్కెట్‌ని బలోపేతం చేయడంలో సిగ్నా నిబద్ధతను తమ నిర్ణయం బలపరుస్తుందని తెలిపారు.

'మై ఇండియా హెల్త్ ఇండియా'ను ప్రారంభించిన ఆస్టర్ ప్రైమ్



హైదరాబాద్: 71వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా హైదరాబాద్ నగరాన్ని మరింత పరిశుభ్రంగా ఉంచేందుకు ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్స్ 'మై ఇండియా హెల్త్ ఇండియా' పేరిట సరికొత్త ప్రచారాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా ఆసుపత్రి ఉద్యోగులు, డాక్టర అమీర్ పేట ప్రాంతంలోని రహదారులను శుభ్రం చేశారు. మునిసిపల్ ఉద్యోగులు తోడుగా, ఎన్‌జీవో గుడ్‌విల్ స్టోర్‌కు అవసరమైన నిధుల సమీకరణ నిమిత్తం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్స్ ఎండీ డాక్టర్ సతీశ్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా గుడ్‌విల్ స్టోర్‌కు పలువురు పాత పుస్తకాలు, తిరిగి వాడుకోదగిన బట్టలు, బొమ్మలు తదితరాలను అందించారు.

ఎయిర్‌టెల్ మారథాన్‌కు 20 వేల మంది



హైదరాబాద్: ఈ నెల 19 నుంచి జరిగే ఎయిర్‌టెల్ హైదరాబాద్ మారథాన్‌లో పాల్గొనేందుకు 20 వేల మందికిపైగా రిజిస్టర్ చేసుకున్నారని రేస్ డైరెక్టర్ అభిజీత్ మద్నుర్‌కర్ వెల్లడించారు. రూ. 60 లక్షలకు పైగా సమీకరించిన 1300 మంది అభ్యర్థులు, 50 చారిటీ సంస్థలు ఎన్‌జీవోల కోసం పరుగు పెట్టనున్నారని అన్నారు. 19న 5కే రన్, 20న హాఫ్, ఫైల్ మారథాన పోటీలుంటాయని తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేట్ పార్టిసిపెంట్స్ కోసం కార్పొరేట్ ట్రోఫీని ఆయన ఆవిష్కరించారు. సుమారు 3,500 మంది హైదరాబాద్ వెలుపలివారేనని, ఇతర దేశాల పౌరులు కూడా పాల్గొంటారని అన్నారు. పరుగుతో ఆరోగ్యవంతమైన జీవన శైలిని ప్రోత్సహించేనిమిత్తం ఈ పోటీని నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ ఏడవ వితడ మారథాన్‌లో 7.20 లక్షల రూపాయలను ప్రైజ్ మనీగా అందించనున్నట్టు తెలిపారు.

విస్తరణ బాటలో ఆదిత్య బిర్లా హెల్త్ ఇన్స్యూరెన్స్

హైదరాబాద్: ఆదిత్య బిర్లా గ్రూప్‌కు చెందిన ఆరోగ్య భీమా విభాగం ఆదిత్య బిర్లా హెల్త్ ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ తన విస్తరణ ప్రణాళికల్లో భాగంగా, సికింద్రాబాద్‌లో కొత్త సర్వీస్ బ్రాంచ్‌ని ప్రారంభించింది. తమ ఇంటిగ్రేటెడ్ ఆరోగ్య భీమా పరిష్కారాల ద్వారా ఆరోగ్యకర జీవనాన్ని ప్రోత్సహించడంపై కంపెనీ దృష్టి సారించడంతో పాటుగా దురదృష్టకర పరిస్థితుల్లో వ్యక్తుల ఆర్థిక భద్రతను మెరుగుపరిచేందుకు ఈ శాఖ తోడ్పడనుందని సంస్థ సీఈఓ మయాంక్ భత్యాల్ వెల్లడించారు. తెలంగాణా రాష్ట్రంలో ఆరోగ్య భీమా పట్ల పెరుగుతున్న అవగాహన తమను రాష్ట్రంలో సేవలు అందించేందుకు ప్రోత్సహించడంతో పాటుగా తమ ప్రాధాన్యతా మార్కెట్‌లలో రాష్ట్రాన్ని ఒకటిగా చేసిందని అన్నారు.

టీడీపీలోకి గంగుల ప్రతాప్‌రెడ్డి

- వైసీపీకి ఎంతవరకు నష్టం • టీడీపీకి ఏ మేర లాభం....?

అమరావతి, మేజర్‌న్యూస్:నంద్యాల ఉప ఎన్నికల వేళ ప్రతిపక్ష వైసీపీకికు గట్టి ఎదురుదెబ్బ తగిలిందా..? ఇన్నాళ్ల పాటు ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉన్న గంగుల ప్రతాప్‌రెడ్డి నంద్యాల ఉప ఎన్నికల నేపథ్యంలో టీడీపీలో చేరడం వైసీపీకి ఎంతవరకు నష్టంచేకూర్చుతుంది...తెలుగుదేశం పార్టీకి ఎంతవరకు మేలు జరుగుతుంది అన్నది ప్రస్తుతం రాజకీయవర్గాలలో చర్చ సాగుతోంది. మాజీ ఎంపీ గంగుల ప్రతాప్‌రెడ్డి టీడీపీలో చేరారు. మంత్రి అచ్చెన్నాయుడు, ఏరాసు ప్రతాప్‌రెడ్డిలతో కలిసి అమరావతి సచివాలయానికి వెళ్లిన ఆయన చంద్రబాబుతో సమావేశమయ్యారు. అనంతరం సీఎం సమక్షంలో ప్రతాప్‌రెడ్డి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఇటీవల వైసీపీ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైన గంగుల ప్రభాకర్‌రెడ్డికి గంగుల ప్రతాప్‌రెడ్డి సోదరుడే కావడం గమనార్హం. ప్రతాప్ రెడ్డి రాకతో నంద్యాలలో రాజకీయ సమీకరణాలు మారతాయని పరిశీలకులు చెబుతున్నారు. ఇదిలావుంటే నంద్యాల నుంచి గంగుల ప్రతాప్‌రెడ్డి, ఎంపీగా ఎమ్మెల్యేగా కూడా పోటీ చేశారు. దీంతో నంద్యాల ఉప ఎన్నికల్లో గంగుల ప్రతాప్‌రెడ్డి రాక అక్కడి టీడీపీ అభ్యర్థికి మేలు చేయనున్నదని రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు. అయితే భూమా కుటుంబానికి గంగుల కుటుంబానికి గత కొన్నేళ్ల నుంచి ఫ్యాక్షన్ గొడవలు ఉన్నాయి.

ప్రస్తుతానికి ఈ రెండు కుటుంబాల మధ్య ఫ్యాక్షన్ గొడవలు లేకపోయినా ఇంకా పొసగని పరిస్థితి. ఈ కారణం చేతనే వైసీపీని భూమా కుటుంబం వీడి టీడీపీలో చేరడంతో ఆ పార్టీని వీడి గంగుల ప్రభాకర్‌రెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే.



ముస్లిం పెళ్లి కూతుళ్లకు 'దుల్హన్' చెల్లింపులు

మంత్రి పరిటాల సునీత



విజయవాడ, సూర్య బ్యూరో : 'దుల్హన్' పథకం ద్వారా-ముస్లిం మైనారిటీ యువతులకు వివాహ సందర్భంగా ప్రభుత్వం నుంచి చెల్లిస్తున్న ప్రోత్సహక మొత్తం ఇకనుంచి 'సెర్ప్' ద్వారా చెల్లించడానికి నిర్ణయం తీసుకున్నట్లు పరిటాల సునీత వెల్లడించారు. బుధవారం ఆమె విజయవాడలోని ఎన్.టి.ఆర్. పరిపాలనా భవన సముదాయంలోని 'సెర్ప్' కేంద్ర కార్యాలయం సందర్శించి అమలులో వున్న పలు పథకాల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ-క్షేత్రస్థాయిలో వుండే పలు సమస్యల కారణంగా వివాహ సమయానికి ఈ ప్రోత్సాహకాలు చెల్లింపులు సక్రమంగా యువతులకు చేరడం లేదని ప్రభుత్వం దష్టికి వచ్చిందని అన్నారు. అయితే ఇటీవలి కాలంలో 'సెర్ప్' క్షేత్ర సిబ్బంది పలు ఇతర శాఖలకు సర్వీసులు, సర్వేలు నిర్వహిస్తున్న నేపథ్యంలో 'దుల్హన్' చెల్లింపులు వీరికి అప్పగించడం ద్వారా ఈ పథక లక్ష్యం విజయవంతమవుతుందని ప్రభుత్వం భావిస్తున్నదని మంత్రి అన్నారు. అందుకుగాను ప్రతి గ్రామంలోను కనీస విద్యాపరిజ్ఞానం వున్న ముస్లిం స్త్రీలు ఒక్కరిద్దరైనా డ్వాక్రా గ్రూపుల్లో ఉండే విధంగా తొలుత ప్రయోగాత్మగా 'సెర్ప్' దీన్ని చేపట్టనుందని మంత్రి వివరించారు. కాగా పేద లబ్దిదారులకు చంద్రన్న బీమా చెల్లింపులు ఆగస్టు 15 నుంచి మరణించిన వ్యక్తి దశకర్మ రోజున-నామినికి చెల్లించడానికి అవసరమైన విధి విధానాలు పూర్తి అయ్యాయని మంత్రి వెల్లడించారు. చనిపోయిన వెంటనే బీమా మిత్ర రూ.5,000 అత్యక్రియల నిమిత్తం చెల్లించి, కుటుంబ సభ్యులనుంచి అవసరమైన బీమా పేపర్లు సేకరిస్తారని, వాటిని పరిశీలనకు ఇన్సూరెన్స్ కంపెనీకి పంపి, చనిపోయిన వ్యక్తి కుటుంబ సంప్రదాయ ప్రకారం 'దినం' రోజు ఇన్సూరెన్స్ మొత్తం చెల్లింపు ఉత్తర్వు నామినికి అందచేస్తారు. మరుసటి రోజు ఆ మొత్తం వారి బ్యాంకు ఖాతాకు జమ అవుతుందని మంత్రి వివరించారు. చంద్రన్న బీమా కాల్ సెంటర్‌కు చనిపోయిన వ్యక్తి 'దిన' సాంప్రదాయ వివరాలు ముందుగా అందుతాయని, వాటిని అనుసరించి 'సెర్ప్' ప్రతినిధిగా పనిచేస్తున్న భీమా మిత్ర స్థానిక జన్మభూమి కమిటీ సభ్యుల సమన్వయంతో ప్రభుత్వం తరవున ఆ కుటుంబానికి సంతాపం తెలియచేసి, బీమా మొత్తం చెల్లింపు ప్రక్రియను పూర్తి చేస్తారని తెలిపారు. అలాగే సహజ, ప్రమాద మరణాల ధ్రువీకరణ ప్రక్రియను కూడా సరళీకరించినట్లు మంత్రి తెలిపారు. ఇప్పుడు కుటుంబ సభ్యులు డెత్ సర్టిఫికెట్ కొరకు ధరఖాస్తు చేయనక్కరలేదని వ్యక్తి చనిపోయిన విషయం కాల్ సెంటర్‌కు తెలియచేయిస్తే చాలని, పంచాయతీ, పోలీస్, ప్రభుత్వాసుపత్రి అన్ని స్థాయిల్లో పరిశీలనా ప్రక్రియ పూర్తి చేసి 15 రోజుల్లో జారీ చేసేవిధంగా ప్రభుత్వ స్థాయిలో చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా 'సెర్ప్' కార్యకలాపాలు గురించి సంస్థ సి.ఇ.ఓ డా. పి.కష్ణమోహన్ మంత్రికి వివరించారు.

కుంతియా తీరుపై కోమటిరెడ్డి సోదరుల అసంతృప్తి

- 2019 అసెంబ్లీ ఎన్నికల వరకూ ఉత్తమే కెప్టెనన్న కుంతియా
- కుంతియా వ్యాఖ్యలపై అసంతృప్తితో రగిలిపోతున్న సీనియర్లు
- ఆ అధికారం కుంతియాకు లేదంటున్న కోమటిరెడ్డి బ్రదర్స్
- పార్టీ క్యాడర్, ప్రజలకు చేరువగా ఉండే నాయకత్వం కావాలి
- త్వరలోనే రాహుల్, సోనియాల్ని కలుస్తానన్న కోమటిరెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి ఆర్సీ కుంతియా వ్యాఖ్యల పట్ల నిన్న, మొన్నటి వరకూ లోలోపల రగిలిపోతున్న కాంగ్రెస్ సీనియర్లు తమ అసంతృప్తిని బహటంగానే వ్యక్తం చేస్తున్నారు. కుంతియా వ్యాఖ్యల పట్ల పలువురు సీనియర్లు అసంతృప్తితో ఉన్నప్పటికీ, ఇప్పటికిప్పుడు తమ బయటపడడమెందుకన్న భావనలో ఉండగా, కోమటిరెడ్డి బ్రదర్స్ మాత్రం తన అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టినట్లు చెప్పారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలకు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నాయకత్వంలోనే ముందుకెళ్తామన్న కుంతియా వ్యాఖ్యలతో వారు తీవ్రంగా విభేదించారు. 2019వరకూ పీసీసీ చీఫ్‌గా ఉత్తమ్ కొనసాగుతారని చెప్పే అధికారం కుంతియాకు లేదని కోమటిరెడ్డి సోదరులు స్పష్టం చేశారు. దీనిపై త్వరలో పార్టీ అధినేత్రి సోనియాగాంధీ, రాహుల్ గాంధీని కలుస్తామన్నారు. యువకుల నాయకత్వంలోనే కాంగ్రెస్ ముందుకు వెళుతుందని కోమటిరెడ్డి సోదరులు అభిప్రాయపడ్డారు.

త్వరలోనే సోనియా, రాహుల్‌ను కలుస్తాం: తెలంగాణ వ్యవహారాల కాంగ్రెస్ ఇంచార్జి ఆర్సీ కుంతియా వచ్చి చెప్పినంత మాత్రాన అయ్యేదేమీలేదని మాజీమంత్రి, కాంగ్రెస్‌సీనియర్‌నేత ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. కార్యకర్తలు, ప్రజలకు చేరువగా ఉండే నాయకుల నాయకత్వాన్ని అందరూ కోరుకుంటున్నారని పరోక్షంగా పీసీసీ నాయకత్వాన్ని మార్చాల్సిందేనన్నారు.

ఇదే విషయమై త్వరలోనే కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్,అధినేత్రి సోనియా గాంధీలను కలిసే అవకాశముందన్నారు. కార్యకర్తలు ఎవరూ నిరాశపడవద్దని కోరారు. త్వరలోనే యువనేతల నేతృత్వంలోనే కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్తుందని చెప్పారు. ప్రభుత్వం మూడున్నరేళ్లుగా భర్తీ చేయలేని ఉద్యోగాలను ఒక్క ఏడాదిలో ఎలా భర్తీ చేస్తుందని ప్రశ్నించారు. వెంటనే లక్ష ఉద్యోగాల భర్తీ చేపట్టాలని డిమాండ్ చేశారు.

అధిష్టానానిదే తుది నిర్ణయం

తెలంగాణ వ్యవహారాల కాంగ్రెస్ ఇంచార్జి ఆర్సీ కుంతియాపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. 2019 వరకూ ఉత్తమ్ కుమార్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా కొనసాగుతారని అనే అధికారం కుంతియాకు లేదన్నారు. ఆ విషయాన్ని అధిష్టానం చూసుకుంటుందని అన్నారు. హైకమాండ్‌కు ప్రస్తుత నాయకత్వం నచ్చకపోతే ఎన్నికల్లోగా మార్చవచ్చునని అభిప్రాయపడ్డారు. కేసీఆర్ ఒక నయీంను చంపి వంద నయీమ్‌లను సృష్టించాడని ఆరోపించారు. వినాశకాలే విపరీతబుద్ధి అన్నట్లుగా కేసీఆర్ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. వెంటనే నయీం కేసును సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తే భువనగిరి నుంచే ఉద్యమాన్ని ప్రారంభిస్తామని హెచ్చరించారు.

ఆ పురుగే మహిళల జుట్టు కత్తిరిస్తోందంటున్న బీహార్ వాసులు



పాట్నా : ఢిల్లీ, గురుగ్రామ్, ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్, ముంబయితో పాటు పలు ప్రాంతాల్లో ఎవరో మహిళల జుట్టు కత్తిరించి పారిపోతున్నారన్న వార్తలు షికార్లు చేసిన విషయం తెలిసిందే. ఓ ప్రాంతంలోనైతే మహిళలు తమ జుట్టును కాపాడుకునేందుకు హెల్మెట్లు పెట్టుకుని నిద్ర పోతున్న ఫోటోలు వెలుగులోకి వచ్చాయి. ఓ వృద్ధురాలే ఈ పని చేస్తోందని భావించిన కొందరు ఓ ప్రాంతంలో దారుణానికి పాల్పడ్డారు. ఓ వృద్ధురాలిని దారుణంగా కొట్టి చంపేశారు. అయితే, ఈ ఘటనలకు కారణం ఓ పురుగు అని బీహార్ వాసులు అంటున్నారు. పాట్నాలోని రామకృష్ణా నగర్‌లో కొంత మంది ఓ వింత పురుగును పట్టుకున్నారు. జుట్టును ఆ పురుగు నోటితో ఎలా కత్తిరిస్తోందో వీడియో తీసి చూపించారు. మహిళల జుట్టును ఇటువంటి పురుగులే కత్తిరిస్తున్నాయని అంటున్నారు.

జాతీయ గీతానికి గౌరవం ఇవ్వని కాశ్మీర్ ప్రజలు

ఆలాపన సమయంలో చాలా మంది కూర్చునే ఉన్న వైనం




శ్రీనగర్ : జమ్మూ కాశ్మీర్ రాజధాని శ్రీనగర్‌లోని బక్షి స్టేడియంలో అధికారికంగా జరిగిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో జాతీయ గీతాన్ని ప్రజలు అగౌరవపరిచారు. జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ జాతీయ జెండా ఆవిష్కరించిన తరువాత జాతీయ గీతం ఆలపిస్తున్న సమయంలో సాధారణ గ్యాలరీల్లో కూర్చున్న చాలా మంది కుర్చీలకే పరిమితమై కనిపించారు. వీఐపీ గ్యాలరీలో కూర్చున్న హైకోర్టు న్యాయమూర్తులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర అధికారులు నిల్చుని తమ దేశభక్తిని చాటుకున్నారు. 18 వేల మంది కూర్చోగల సామర్థ్యం ఉన్న స్టేడియంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమానికి కేవలం 3000 మంది హాజరయ్యారు. దీన్ని చూసి మొదటి సారి కాశ్మీర్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల డ్యూటీకి వెళ్లిన ఉత్తర ప్రదేశ్ పోలీసు బృందం ఆశ్చర్యపోయింది. తమ రాష్ట్రంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పండగలా జరుపుకుంటారని, కాశ్మీర్‌లో పరిస్థితి తమకు ఒకింత ఆశ్చర్యం, ఒకింత బాధ కలిగించాయని వారు చెప్పారు.

250 కోట్ల పింక్ డైమండ్ డీల్

నువ్వు దొంగంటే, నువ్వు దొంగటూ వ్యాపారుల తకరారు

నాలుగు దేశాల సమస్య



ప్రిటోరియా : భారత సంతతికి చెందిన దక్షిణాఫ్రికా వాసులు జునైద్ మోతీ, అతడి తండ్రి అబ్బాస్ అబూ బాకర్ మోతీ, వారి అనుచరులు ఆష్రఫ్ కాకా, సలీం బోబట్ 250 కోట్ల రూపాయలు విలువ చేసే అరుదైన పింక్ డైమండ్ తమ వద్ద ఉందని, దానిని అమ్మి పెట్టాలని రష్యాకు చెందిన టెలీ కమ్యూనికేషన్ టైకూన్ అలిబెక్ ఇసాయెవ్, రష్యాకే చెందిన సిల్లా మౌసా అనే అంతర్జాతీయ డైమండ్ డీలర్లతో డీల్ కుదుర్చుకున్నారు. దీంతో ఆ డైమండ్‌ను రష్యాలో అమ్మిస్తానని చెప్పి ఇసాయెవ్ ఆ వజ్రానికి సంబంధించిన పేపర్లను తీసుకున్నాడు. ఇప్పుడు ఆ డైమండ్ తన దగ్గర నుంచి నలుగురు భారత సంతతి ఆఫ్రికన్లు తీసుకున్నారని సిల్లా మౌసా ఆరోపిస్తున్నాడు. దీంతో వివాదం రేగింది. డైమండ్‌కు సంబంధించిన పేపర్లు ఉన్న అలిబెక్ ఇసాయెవ్ వజ్రం తనదని అంటూ పేపర్లు చూపిస్తున్నాడు. అంతే కాకుండా భారత సంత తికి చెందిన ఆఫ్రికా వ్యాపారులు తన దగ్గర నుంచి చోరీ చేశారని ఆయన ఆరోపిస్తున్నారు. భారత సంతతికి చెందిన నలుగురూ పింక్ వజ్రం తమదని, తమ నుంచి మౌసా కాజేశాడని ఆరోపిస్తున్నారు. మౌసా మాత్రం డైమండ్ తన దగ్గర నుంచి ఆ నలుగురూ ఆక్రమించుకున్నారని ఆరోపిస్తున్నాడు. ఈ నేపథ్యంలో డైమండ్ తమదంటే తమదని అంటూ ఫ్రాన్స్, లెబనాన్, జింబాబ్వే, దుబాయ్ దేశాల న్యాయస్థానాల్లో వివాదం నడుస్తోంది. అయితే, ఇంకా ఆ నోటీసులు తమకు అందలేదని భారత సంతతికి చెందిన నలుగురూ చెబుతున్నారు.

జాదవ్ కేసులో పట్టు బిగించేందుకు ప్రయత్నిస్తున్న పాక్



ఇస్లామాబాద్ : పాక్ చెరలో ఉన్న భారత మాజీ నేవీ అధికారి కుల్‌భూషణ్ జాదవ్ కేసులో మరింత పట్టు బిగించేందుకు పాకిస్తాన్ ప్రయత్నాలు ప్రారంభించింది. అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసీజే)లో వాదనలు జరుగుతున్న నేపథ్యంలో అడ్‌హాక్ జడ్జి నామినేషన్ కోసం పాక్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్టు స్థానిక మీడియా తెలియజేసింది. ఐసీజేలో పాక్ లీగల్ టీమ్ మరింత బలంగా తమ వాదనలు వినిపించడమే పాక్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొంది. షరీఫ్ అధికారంలో ఉండగా సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి ఖలీలుర్ రెహమాన్ రామ్‌దేని ఇందు కోసం సంప్రదించినా ఆయన అందుకు అంగీకరించలేదు. ప్రస్తుతం సీనియర్ లాయర్ మఖ్దూమ్ అలీ ఖాన్, మాజీ చీఫ్ జస్టిస్ తస్సాదుఖ్ హుస్సేన్ జిలానీ, జోర్డాన్ మాజీ ప్రధాని అవన్ షౌకత్ అల్-ఖసావ్నే పేర్లు పరిశీలనలో ఉన్నాయి. అయితే, మఖ్దూమ్ అలీ ఖానే అడ్‌హాక్ జడ్జిగా నామినేట్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ 10న పాక్ మిలిటరీ కోర్టు జాదవ్‌కు ఉగ్రవాదం, గూఢచర్యం ఆరోపణలపై మరణ శిక్ష విధించింది. భారత ప్రభుత్వ అభ్యర్థన మేరకు జాదవ్ మరణ శిక్షపై ఐసీజే మే 18 వరకు స్టే విధించింది.

నంద్యాల ఉప ఎన్నికల్లో మేం తటస్థం

- 2019 ఎన్నికలే మా టార్గెట్
- అంత వరకు అన్ని ఎన్నికలకు మేం దూరంగా ఉంటాం
- జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్:కర్నూలు జిల్లా నంద్యాల ఉప ఎన్నిక, కాకినాడ నగరపాలక ఎన్నికల్లో తమ పార్టీ అనుసరించే వైఖరిని జనసేన అధినేత, ప్రముఖ సినీనటుడు పవన్ కల్యాణ్ వెల్లడించారు. 2014 ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ కూటమికి మద్దతు ఇచ్చిన పవన్ నంద్యాల ఉప ఎన్నికల్లో కూడా టీడీపీకి మద్దతు ఇస్తారని అందరూ భావిస్తుండగా.. తాను ఏ పార్టీకీ మద్దతు ఇవ్వడం లేదని ప్రకటించారు. 2019 ఎన్నికలే తమ టార్గెట్ అని పవన్‌కళ్యాణ్ స్పష్టం చేశారు. ఉప ఎన్నికల్లో తమ పార్టీ తటస్థం వైఖరిని అనుసరిస్తుందని ఆయన స్పష్టంచేశారు. క్షేత్రస్థాయిలో పార్టీ నిర్మాణం జరిగాక ఎన్నికల్లో పోటీ చేస్తామని ఈ సందర్భంగా పవన్ తెలిపారు. 2019 వరకు ఎన్నికలకు దూరంగా ఉంటామని ప్రకటించారు. తమకు మద్దతు ఇవ్వాలంటూ పలువురు లేఖలు రాశారన్నారు. ఏపీ సీసీసీ అధ్యక్షుడు రఘువీరా రెడ్డి కూడా నంద్యాలలో తమ పార్టీ ముస్లిం అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని కోరినట్టు పవన్ తెలిపారు. ప్రజల్లో జనసేనకు మద్దతు ఉన్నప్పటికీ నంద్యాల కేవలం ఉప ఎన్నికే కాబట్టి తాము దానిపై తటస్థంగా ఉండాలని నిర్ణయించామన్నారు. ఈ ఎన్నికపై అన్ని వర్గాలు, జనసేన కార్యకర్తల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్న తర్వాతే ఈ ప్రకటన చేసినట్టు చెప్పారు. ఏ విషయంపైనైనా తమ పార్టీ నిర్ణయం తీసుకుంటే మీడియా ముఖంగా వచ్చి ప్రకటిస్తామన్నారు. ఒకవేళ ఎవరైనా తమకు జనసేన మద్దతు ఉందని ప్రచారం చేసుకుంటే అది కేవలం అపోహేనన్నారు.

ఇటీవల విజయవాడలో ఉద్దానం కిడ్నీ సమస్యపై చర్చించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అనంతరం నంద్యాల ఉప ఎన్నికపై పవన్‌ను మీడియా ప్రశ్నించగా ఉప ఎన్నికలో అనుసరించాల్సిన వైఖరిని పార్టీలో చర్చించాక త్వరలోనే వెల్లడిస్తామని ఆయన ప్రకటించిన విషయం తెలిసిందే.

6 లక్షల ఖరీదైన బైక్‌తో రేసింగ్! ప్రాణం తీసింది



న్యూఢిల్లీ : 6 లక్షల రూపాయలతో విలాసవంతమైన బైక్ కొనిస్తే ఆ బైక్‌తో ప్రాణం తీసుకున్నాడో వ్యాపారి కుమారుడు. ఢిల్లీలో చోటు చేసుకున్న ఘటన వివరాల్లోకి వెళితే, ఢిల్లీలో ప్రముఖ వ్యాపారవేత్త వివేక్ విహార్ కుమారుడు హిమాన్షు బన్సల్ (24)కు ఖరీదైన బైక్‌ను కొనిచ్చారు. ఆ బైక్ గంటకు 200 కిలో మీటర్ల వేగంతో దూసుకుపోగల సామర్థ్యం కలిగి ఉంది. ఈ బైక్ వేసుకుని హిమాన్షు ఒక పార్టీలో స్నేహితులతో కలసి పాల్గొన్నాడు. అనంతరం తన ఇద్దరు స్నేహితుల తో కన్నాట్ ప్రాంతం నుంచి దక్షిణ ఢిల్లీకి వెళ్లే మార్గంలో బైక్ రేసింగ్‌లో పాల్గొన్నాడు.

ముందు ఉన్న వాహనాలను దాటుకుంటూ దూసుకుపోయాడు. సుమారు 200 కిలో మీటర్ల వేగంతో దూసుకువెళుతుండగా వేగాన్ని నియంత్రించలేక రోడ్డు దాటుతున్న పాదచారిని ఢీ కొట్టాడు. దీంతో పాదచారి ఒక వైపు ఎగిరిపడిపోగా, హిమాన్షు వాహనం డివైడర్‌కు ఢీ కొట్టి రోడ్డుపై పడిపోయింది. సమాచారం అందుకున్న పోలీసులు క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రికి చేర్చేసరికే హిమాన్షు ప్రాణం కోల్పోయి తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చాడు. ఈ ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు హిమాన్షు స్నేహితుడు హెల్మెట్ కెమెరాలో నిక్షిప్తమయ్యాయి.

మొదటి పేజీ తరువాయి

ప్రాణాలు తీస్తున్న మోడీ

పెరిగిపోయిన నిరుద్యోగ సమస్య గురించి ఎందుకు ప్రస్తావించలేదని ప్రశ్నించారు. ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నికల ముందు చెప్పుకున్న మోడీ ఆ విషయంపై ఎందుకు మాట్లాడలేదని అన్నారు. గోరఖ్‌పూర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆక్సిజన్ అందక మృతి చెందిన చిన్నారుల విషయంపై ఆయన ఎందుకు నోరు విప్పలేదని రాహుల్ అడిగారు. హెల్త్ బడ్జెట్‌ను మోడీ ప్రభుత్వం తగ్గించిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. అందుకే పిల్లలకు అవసరమయ్యే ఆక్సిజన్ ఆసుపత్రిలో లేదని ఆరోపించారు. విదేశాంగ విధానంలోనూ మోడీ పభుత్వం ఎన్నో నష్టాలు తెచ్చిపెడుతోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. స్నేహపూర్వక దేశాలతో కూడా అనేక సమస్యలను తీసుకువచ్చిందని అన్నారు. ఇంతకు ముందు భారత్‌కు పాకిస్తాన్, చైనాతో మాత్రమే సంబంధాలు సరిగా ఉండకపోయేవని, మిగతా అన్ని దేశాలు మనతో స్నేహంగా ఉండేవని, ప్రస్తుతం నేపాల్ కూడా మనకు దూరమైందని, మరో వైపు శ్రీలంకలో చైనా పోర్ట్ నిర్మిస్తోందని ఆయన అన్నారు. మొదటిసారి రష్యాకు పాకిస్తాన్ ఆయుధాలు విక్రయిస్తోందని తెలిపారు. తాము అధికారంలో ఉన్నప్పుడు జమ్మూ కాశ్మీర్‌లో శాంతి స్థాపన కోసం పదేళ్లు కష్టపడ్డామని చెప్పారు. మోడీ సర్కార్ రాగానే ఒక్క నెలలోనే దాన్ని అంతా నాశనం చేసిందని విమర్శించారు.

ఏఐసీసీ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ, కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య 'రూ.10కే భోజనం' పథకంలోని భోజనాన్ని రుచి చూశారు. ఆ రాష్ట్ర ప్రభుత్వం బెంగళూరులో ప్రారంభించిన ఇందిరా క్యాంటీన్ పథకం బుధవారం రాహుల్ గాంధీ చేతుల మీదుగా ప్రారంభమైంది. ఈ పథకం ద్వారా బ్రేక్‌ఫాస్ట్‌ను రూ. 5కు, భోజనాన్ని రూ. 10కే అందిస్తున్నారు. ఈ సందర్భంగానే వారు తమ కార్యకర్తలతో కలసి భోజనం చేశారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ, బెంగుళూరులో ఉన్న ప్రతి పేద వ్యక్తికి అన్నం పెట్టాలన్నదే ఈ పథకం ఉద్దేశమని చెప్పారు. ఖాళీ కడుపుతో ఎవ్వరూ ఉండకూడదని అన్నారు. నాణ్యమైన ఆహారాన్ని ఇందిరా క్యాంటీన్ ద్వారా అతి తక్కువ ధరకే అందిస్తామని తెలిపారు. ఈ పథకాన్ని కర్నాటకలోని ఇతర నగరాలకూ విస్తరించనున్నట్లు రాహుల్ తెలియజేశారు.

ఏఐసీసీ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ బుధవారం బెంగళూరులో పర్యటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా జయనగర్ ప్రాంతంలో ఇందిర క్యాంటీన్స్‌ను ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ నోరుజారి నాలుక్కరుచుకున్నారు. రాహుల్ మాట్లాడుతూ ఇందిర క్యాంటీన్స్ బదులు అమ్మ క్యాంటీన్స్ అని పలికారు. గతంలో తమిళనాడులో దివంగత ముఖ్యమంత్రి జయలలిత తొలిసారి అమ్మ క్యాంటీన్లు ప్రారంభించి, రూ. 5కే భోజనం అందించిన విషయం తెలిసిందే. రాహుల్‌కి ఆ విషయంగా బాగా గుర్తు ఉండి పోయిందేమో. మరి కొన్ని రోజుల్లో రాష్ట్రంలోని అన్ని నగరాల్లో పేదలు అమ్మ క్యాంటీన్‌లలో.. కాదు ఇందిర క్యాంటీన్‌లలో కడుపు నిండా భోజనం చేయగలుగుతారు అని రాహుల్ వ్యాఖ్యానించారు.

విశ్వసనీయతే ఆస్తి



హామీలను నిలబెట్టుకోలేకపోయారని అన్నారు. ఆయన ఇంకా ఏమన్నారంటే "మనం వేసే ఓటు ఎవరినో ఎమ్మెల్యే చేసేందుకు మాత్రమే కాదు, చంద్రబాబు మూడున్నరేళ్ల పరిపాలనపై ఓటు వేయబోతున్నాం, ధర్మానికి తోడుగా నిలబడేందుకు, అధర్మానికి వ్యతిరేకంగా ఓటు వేయాలి, విశ్వసనీయత అనే పదానికి అర్థం తీసుకురావడానికి ఓటు వేయండి, కొన్ని ప్రశ్నలు అడుగుతాను మీరే సమాధానం చెప్పండి, ఉప ఎన్నికలకు ముందు నంద్యాల రోడ్డుపై చంద్రబాబు, ఆయన కొడుకు, మంత్రులను ఎప్పుడైనా చూశారా, చంద్రబాబు మూడేళ్లలో ఒక్క ఇల్లు అయినా కట్టించారా, వైఎస్ఆర్ పాలనలో నంద్యాలో 21,800 పెన్షన్లు ఉంటే బాబు పాలనలో 15 వేలకు కుదించారు, చంద్రబాబు పాలనలో రేషన్ బియ్యం తప్ప ఇంకేమీ రావడం లేదు, నంద్యాలలో కాలనీల అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు, బాబు వస్తే జాబు వస్తుందన్నారు.. జాబు రాకపోతే రూ. 2 వేలు నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు, ఈ 38 నెలల్లో ప్రతి ఇంటికి చంద్రబాబు రూ.78 వేలు బకాయి పడ్డారు, ముఖ్యమంత్రి కావడానికి ఎన్ని మాటలు చెప్పారో చూశాం, ఎన్నికల తర్వాత కర్నూలు సాక్షిగా స్వాతంత్ర్య వేడుకల్లో ఇచ్చిన హామీల్లో ఒక్కటీ అమలు చేయలేదు,కర్నూలుకు ఎయిర్‌పోర్టు తెస్తామన్నారు, ట్రిపుల్ ఐటీ పెట్టిస్తామన్నారు, స్మార్ట్ సిటీ చేస్తామన్నారు, ఉర్దూ యూనివర్సిటీ, మైనింగ్ స్కూల్ తెస్తామన్నారు, అవుకు వద్ద ఇండస్ట్రియల్ పార్క్ ఆదోని, ఎమ్మిగనూరులో అపెరల్ పార్కులు ఏర్పాటు చేస్తామన్నారు, సీఎం హోదాలో ఇచ్చిన హామీలు కూడా అమలు చేయలేదు, నంద్యాల ఉప ఎన్నిక వచ్చేసరికి మరోసారి మోసం చేయాలని చూస్తున్నారు, చంద్రబాబు తనదగ్గరున్న పోలీసు బలంతో ఓటు అడుగుతున్నారు, డబ్బులతో ఎవరినైనా కొనేయగలననే అహకారం చంద్రబాబుకు పెరిగిపోయింది, లంచాలతో పోగేసిన డబ్బుతో ఓట్లు అడుగుతున్నారు, నా దగ్గర చంద్రబాబులా డబ్బులు లేవు, ఉన్నది లేనట్టు.. లేనిది ఉన్నట్టు చూపే చానళ్లు, పేపర్లు లేవు, నాకున్నదల్లా దివంగత మహానేత ఇచ్చిన పెద్ద కుటుంబమే నా ఆస్తి, జగన్ అబద్దం చెప్పడు, మోసం చేయడు వాళ్ల నాన్న మాదిరే మాటపై నిలబడతాడన్న నమ్మకం, విశ్వసనీయతే నా ఆస్తి, దేవుడి దయ, మీ ఆశీస్సులు కావాలి, ధర్మాన్ని బతికించండి, వైసీపీని గెలిపించండి." అని పిలుపునిచ్చారు.

మొదటి పేజీ తరువాయి

వాళ్లవి కోతి చేష్టలు

ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం చేసే అన్ని పనులను అడ్డుకోవడమే ప్రతిపక్షం లక్ష్యంగా పెట్టుకుందని బాలకష్ణ విమర్శించారు. ప్రజలకు మంచి చేసే పనులపై సూచనలు ఇవ్వాల్సింది పోయి ప్రభుత్వాన్ని విమర్శించడమే విపక్ష నేతలు పనిగా పెట్టుకున్నారని ఆక్షేపించారు. ఉప ఎన్నికల్లో తెదేపా అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు.



ప్రభుత్వ పనితీరుపై కోదండరామ్ ఆగ్రహం

జెఎసి చైర్మన్ ప్రొ. కోదండరామ్

మేజర్‌న్యూస్ తెలంగాణ ప్రతినిధి : నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనపై సర్కార్ నుండి స్పష్టమైన ప్రకటన చేయాలని జెఏసి ఛైర్మన్ కోదండరామ్ డిమాండ్ చేశారు. మంగళవారం కాకతీయ యూనివర్సిటిలో ఏర్పాటు చేసిన సన్నాహక ర్యాలీకి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ జెఏసి ప్రతిష్ట కోసం ర్యాలీలు చేపట్టడం లేదని యువకుల ఆవేదనతోనే నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం, పోలీసులు ఎన్ని అడ్డంకులు సృష్టించిన ర్యాలీ జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఉద్యోగాల కల్పనపై సర్కార్‌ను నిలదీస్తే అసహనం వ్యక్తం చేస్తుందని అన్నారు. అసెంబ్లీ సాక్షిగా 1లక్ష ఏడు వేల ఉద్యోగాలను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కానీ ఇప్పటి వరకు కేవలం ఐదు వేల ఉద్యోగాలను మాత్రమే భర్తీ చేశారని విమర్శించారు. డిఎస్సీ నోటిఫికేషన్ ఇప్పటివరకు ప్రకటించకపోవడం దారుణ మన్నారు. యుపిపిఎస్సీ మాదిరిగా ఉద్యోగాల కల్పన కోసం క్యాలెండర్ ఇయర్ ప్రకటిం చాలన్నారు.

యువకులను రెచ్చగొడుతున్నామని ప్రభుత్వంలో ఉన్న వారు మాట్లాడడం వారి విగ్నతకే వదిలేస్తున్నామన్నారు. నిరుద్యోగ ర్యాలీకి పోలీసులు అనుమతిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. దీనిని విజయవంతం చేసేందుకు ప్రతిపక్షాల మద్దతును కోరామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చేంత వరకు జెఏసి పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జెఏసి నేతలు అంబటి శ్రీనివాస్, రవిందర్, నరేందర్, కెయు విద్యార్థి సంఘం నేతలు దుర్గం సారయ్య, బుర్రి ఉమా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

టి కాంగ్రెస్‌లో కోమటిరెడ్డి దుమారం

- ఉత్తమ్ నాయకత్వంపై తిరుగుబాటు చేసిన బ్రదర్స్
- త్వరలో రాష్ట్రవ్యాప్త పాదయాత్రకు సిద్ధమవుతున్న కోమటిరెడ్డి
- తెలంగాణలో కాంగ్రెస్‌ను ఖతం పట్టిస్తున్నారని విమర్శ
- పొన్నాల కంటే బలహీనమైన అధ్యక్షుడంటున్న బ్రదర్స్
- రాజకీయాల నుండి రిటైర్మెంట్ ప్రకటిస్తానంటున్న జానారెడ్డి
- సూర్యాపేటలో బలం పెంచుకుంటున్న దామోదర్‌రెడ్డి
- కోమటిరెడ్డి సోదరులపై ఉత్తమ్ వర్గీయుల ఆగ్రహం

మేజర్‌న్యూస్ తెలంగాణ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్న జిల్లాలలో అవిభక్త నల్గొండ జిల్లా అగ్రస్థానంలో ఉంది. గడిచిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలలోను ఆ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంచి మెజారిటీతో విజయం సాదించారు. జిల్లాకు చెందిన ఇద్దరు సీనియర్ ఎమ్మెల్యేలు కెప్టెన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జానారెడ్డిలు తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి సారథ్యం వహిస్తున్నారు. వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కోమటిరెడ్డివ సోదరుల హవా కొనసాగేది. తెలంగాణ ఉద్యమ సమయంలో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తన మంత్రి పదవిని త్యాగం చేసి కాంగ్రెస్ అధిషానానికి తన నిరసనను తెలిపారు. పార్టీ బలంగా ఉంది. ఇక్కడి నేతలే కాంగ్రెస్ పార్టీకి సారథ్యం వహిస్తున్నారు. అయినా అధికార పార్టీ లోకి వలస వెళ్లే నేతలను మాత్రం వారు ఆపలేకపోవడం కాంగ్రెస్ పార్టీకి మైనస్‌గా మారింది. నల్గొండ ఎంపి గుత్తా సుఖేందర్‌రెడ్డితో పాటు మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు ఇటీవలే కాంగ్రెస్‌ను వీడి టిఆర్‌ఎస్‌లోకి జంప్ చేవారు. మరో సీనియర్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పార్టీ మారుతారన్న ప్రచారం జరుగుతుంది. అయితే ఆయన ఈ ప్రచారాన్ని ఖండిస్తూ తాను కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని స్పష్టం చేశారు. రెడ్ల రాజకీయాలకు కేంద్రంగా ఉండే నల్గొండలో పార్టీని కాపాడుకోకపోతే భవిష్యత్‌లో ఇబ్బందులు తప్పవని ఆ పార్టీ నాయకులు హెచ్చరిస్తున్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ మొత్తం మూడు వర్గాలుగా విడిపోయింది. ఓ గ్రూపుకు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నాయకత్వం వహిస్తున్నారు. మరో గ్రూపుకు కోమటిరెడ్డి సోదరులు నేతృత్వం వహిస్తుండగా అన్ని వర్గాలను సముదాయించే పనిని సిఎల్‌పి నేత జానారెడ్డి తన భుజాన వేసుకున్నారు. ప్రతి నియోజకవర్గంలోను గ్రూపు రాజకీయాలు కొనసాగుతుండడంతతో పార్టీ అధిష్ఠానం చాలా సీరియస్‌గా ఉంది. రాష్ట్ర పార్టీని నడిపించాల్సిన నాయకులు జిల్లాలో గ్రూపులు ప్రోత్సహిస్తుండడాన్ని ఆ పార్టీ నేతలు జీర్ణించుకోలేక పోతున్నారు. వెంటనే ఈ పరిణామాలకు ఫుల్ స్టాప్ పెట్టాలనే యోచనలో ఉన్నారు.

టిఆర్ఎస్ నేతలతో టచ్‌లో ఉంటున్న కోమటిరెడ్డి బ్రదర్స్

టిఆర్ఎస్ అగ్రనేతలతో కోమటిరెడ్డి సోదరులు టచ్‌లో ఉంటున్నారని కాంగ్రెస్‌లోని ఓ వర్గం ఆరోపిస్తుంది. గతంలో హరీష్‌రావుతో సమావేశమయిన వెంటనే విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన వెంకట్‌రెడ్డి పిసిసి చీఫ్ ఉత్తమ్ కుమార్‌రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. పొన్నాల కంటే బలహీనమయిన నాయకుడంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. ఆయన వైఖరి వల్లే కాంగ్రెస్ పార్టీ నారాయణ ఖేడ్, పాలేరు అసెంబ్లీ నియోజకవర్గాలలో ఓటమి పాలయిందని మండిపడ్డారు. మంత్రులు సవాల్ చేసిన పిసిసి చీఫ్‌గా పారిపోయారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వ మార్పుపై స్పష్టమైన ప్రకటన చేయకుంటే పార్టీ మునిగిపోక తప్పదన్నారు. కాంగ్రెస్ క్యాడర్‌ను నడిపే శక్తి ప్రస్తుత నాయకత్వానికి లేదని, ప్రతి కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నాయకత్వంలో పార్టీ రోజు రోజుకు బలహీనంగా తయారవుతుందన్న ఉత్తమ్ రాబోయే ఎన్నికల నాటికి కార్యకర్తలు ఎవ్వరు పార్టిలో మిగిలే పరిస్థితులు లేవన్నారు. పార్టీ నాయకత్వంపై దిక్కార స్వరం వినిపించిన ఆయన సిఎం కెసిఆర్ పాలనను పొగడ్తలతో ముంచెత్తారు. ఓ వైపు కాంగ్రెస్ నేతలపై విమర్శల వర్షాన్ని కురిపిస్తూనే తాను మాత్రం నల్గొండ జిల్లా సాగునీటి ప్రాజెక్టులపై చర్చించేందుకు హరీశ్‌రావుతో సమావేశమయ్యానని చెప్పడం కొసమెరుపు.

ఉత్తమ్‌కు మద్దతు ప్రకటించిన జానారెడ్డి, బిక్షమయ్య గౌడ్

కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సోదరులు పిసిసి చీఫ్ ఉత్తమ్‌కు వ్యతిరేకంగా వ్యవహరిస్తుండడంతో ఆయన వర్గం అప్రమత్తమయింది. కోమటిరెడ్డికి వ్యతిరేకంగా జానారెడ్డితోపాటు నల్గొండ డిసిసి అధ్యక్షులు బిక్షమయ్య గౌడ్‌లు రంగంలోకి



దిగారు. కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాహుల్‌గాంధీతో ప్రత్యేకంగా సమావేశమయిన వీరు కోమటిరెడ్డి సోదరుల తీరును తప్పు పడుతూ ఫిర్యాదుల చేసినట్లు సమాచారం. ప్రస్తుతం పార్టీ రాష్ట్ర నాయకత్వాన్ని మార్చాల్సిన అవసరం లేదన్న వీళ్లు రాబోయే సార్వత్రిక ఎన్నికలకు ఉత్తమ్ నేతృత్వంలోనే వెళ్లలనే సలహాను ఇచ్చినట్లు సమాచారం. వీరికి జిల్లాలోని మరికొందరు నేతలు కూడ మద్దతు పలికారని తెలుస్తోంది.

కోమటిరెడ్డి గ్రూపులో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతోపాటు ఇద్దరు ఎమ్మెల్యేలు ఉండగా ఉత్తమ్ గ్రూపులో మిగిలిన నేతలున్నారు. మరో నేత మాత్రం రాజకీయాలకు రిటైర్మంట్ ప్రకటిస్తూ వచ్చే ఎన్నికలలో తన కుమారున్ని రంగంలోకి దింపేందుకు ప్రయత్ని స్తున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. మరో బలమైన నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డి మాత్రం తన సొంత నియోజకవర్గమైన సూర్యాపేటకే పరిమితమవుతూ అక్కడ పార్టీని బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. గత సార్వ త్రిక ఎన్నికలలో ఆయన ఓడిపోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు.


డ్రగ్స్ కేసు విచారణ కొనసాగుతోంది

అకున్ సబర్వాల్



వరంగల్, మేజర్‌న్యూస్ : మాదకద్రవ్యాల కేసుకు సంబంధించి విచారణ కొనసాగుతోందని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డెరెక్టర్ అకున్ సబర్వాల్ అన్నారు. ఈ కేసుకు సంబంధించి అక్టోబర్ నుంచి ఛార్జిషీట్లు దాఖలు చేయనున్నట్లు తెలిపారు. డ్రగ్స్ వ్యవహారంపై ఇప్పటవరకు 11 కేసులు నమోదు చేశాయని... ఒక్కొక్క కేసుకు నిర్దేశిత సమయాన్ని కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. వరంగల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన ఉమ్మడి జిల్లాకు చెందిన ఎక్సైజ్ అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 90 శాతం మేర గుడుంబాను నియంత్రించామని 8 వేల నమోదు చేశామని తెలిపారు. గంజాయి రవాణాపై ఒక్క నెలలోనే 12 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

డీపీ కార్యకర్తను కొట్టిచంపిన న్యూడెమోక్రసీ దళం



కొత్తగూడెం, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీకి చెందిన కార్యకర్తను న్యూ డెమోక్రసీ అజ్ఞాత దళం కొట్టి చంపింది. పాల్వంచ మండలం నర్సంపేట కు చెందిన భాస్కర్ అనే టీడీపీ కార్య కర్తను న్యూడెమోక్రసీ అజ్ఞాత దళం మంగళ వారం రాత్రి కొట్టిచంపింది. కాగా... పాల్వంచ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆయా నక్సలైట్ల దళాల కదలికలు అప్పట్లో పెద్దఎత్తున ఉండేవి. ఇప్పుడు అవన్నీ తగ్గిపోయాయి. అయితే... భాస్కర్‌ను కొట్టిచంపిన సంఘటన స్థానికంగా చర్చానీయాం శమైంది. ప్రస్తుతం చత్తీస్‌గడ్ సరిహద్దు మండలాల్లో తప్ప జిల్లాలో ఎక్కడ కూడా అజ్ఞాత దళాల కదలికలు లేదు. ప్రస్తుతం ఈ సంఘటనతో అటు పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది.

కాంగ్రెస్‌కు అభ్యర్థులు కరవు!

- సగం నియోజకవర్గాల్లో దొరకని వైనం
- పూర్వ వైభవం కోసం ప్రయత్నాలు
- పొన్నం ఆమరణ నిరాహార దీక్షతో కరీంనగర్ జిల్లాలో ఉత్సాహం



కరీంనగర్ -సూర్యప్రధానప్రతినిధి : కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో టికెట్ కావాలంటే సామాన్యమైన విషయం కాదు. ఇప్పుడు పరిస్థితులు తారుమారయ్యాయి. ఉమ్మడి జిల్లాలోని సగం నియోజకవర్గాల్లో అభ్యర్థులను వెతుక్కోవల్సిన పరిస్థితి నెలకొంది. టికెట్ అడిగే వారే లేని పరిస్తితుల్లో ఇప్పటి నుంచే దృష్టి పెట్టక తప్పడం లేదు.

2004, 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్ అందని ద్రాక్షపండు. అది కావాలంటే ఎన్ని పైవరీలో చెప్పనక్కర్లేదు. ప్రత్యేకించి అప్పటి ముఖ్యమంత్రి రాజ శేఖర్ రెడ్డి కనుసన్నల్లో ఉన్న వారికే దక్కాని చెప్పక తప్పదు. కొత్త రాష్ట్రంతో పాటు తెలంగాణాలో కొత్త ప్రభుత్వం కూడా వచ్చింది. ఉమ్మడి జిల్లాలోని 13 నియోజకవర్గాలకు గాను 12కైవసం చేసుకుంది. కేవలం జగిత్యాల నియోజకవర్గంలో మాత్రమే జీవన్‌రెడ్డి గెలుపొందారు. ఈ క్రమంలో ఆ పార్టీకి డోకాలేకుండా పోయింది. తెలంగాణ తెచ్చామని టీఆర్ఎస్ అంటే, ఇచ్చామని కాంగ్రెస్ అంటోంది. లెక్క ప్రకారం 2019లో ఎన్నికలు రానున్నాయి. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో 2018 చివరలో వచ్చే అవకాశాలు కూడా లేక పోలేదు. ఈ లెక్కన ఎన్నికలు దగ్గర పడుతున్న వాతావరణం కనబడుతుంది. ఇంతకాలంగా నామమాత్రపు కదలికలున్న కాంగ్రెస్ ఇటివలే వేగం పెంచింది. ప్రత్యేకించి రాజన్న సిరిసిల్ల జిల్లా నేరేళ్ల ఘటనపై పలు కార్యక్రమాలు నిర్వహించింది. అదే విధంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజి కోసం మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ ఆమరణ నిరహార దీక్ష నిర్వహించారు. ఈ దీక్షతో ప్రస్తుత కరీంనగర్ జిల్లాలోని నాయకులు, కార్యకర్తల్లో కొంత ఉత్సాహం నిండింది. ప్రసుత్త కరీంనగర్ జిల్లా విషయానికి వస్తే కొంత మేర కాంగ్రెస్ బలపడిందని చెప్పవచ్చు. జగిత్యాల జిల్లాలో జగిత్యాలలో కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి ప్రస్తుతం ఎమ్మెల్యేగా కొనసాగుతున్నది అందరికి తెలిసిందే. ఈ స్థానాన్ని కూడా తెరాసా రాబోయే ఎన్నికల్లో కైవసం చేసుకోవడానికి చురుకుగా వ్యూహాలు రచిస్తుంది. నిజామాబాద్ పార్లమెంట్ సభ్యురాలు ముఖ్యమంత్రి కేసిఆర్ తనయురాలు కల్వకుంట్ల కవిత తన పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులను గెలిపించుకోవడానికి ఇప్పటి నుండే ప్రణాళికలు సిద్ధం చేసినట్లు కనిపిస్తుంది. కవిత కూడా జగిత్యాల జిల్లా నుండి ఏదో ఒక అసెంబ్లి నుండి పోటి చేస్తారన్నా గుసగుసలు వినిపిస్తున్నాయి. అయినప్పటికి ఉమ్మడి జిల్లాలోని సగం నియోజకవర్గాల్లో అభ్యర్థులను వెతుక్కోవాల్సిన పరిస్థితే నెలకొంది. మంత్రి కేటిఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్లలో ఆ నియోజకవర్గానికి చెందిన వ్యక్తి, ఉమ్మడి జిల్లా పార్టీ అధ్యక్షుడు కటుకం మృత్యుంజయమే పోటికి సిద్ధంగా లేరని సమాచారం. మరో మంత్రి ఈటెల రాజేందర్ ప్రాతినిధ్యం వహిస్తున్న హుజురాబాద్ నుంచి గత ఎన్నికల్లో పోటి చేసిన ఇద్దరిలో సుదర్శన్‌రెడ్డి మృతి చెందారు. మరో అభ్యర్థి వకులాభరం కృష్ణమోహన్‌రావు రాష్ట్ర బీసి కమిషన్‌లో సభ్యులయ్యారు. ఈ నియోజకవర్గంలో కూడా కాంగ్రెస్ అభ్యర్థి కరువయ్యాడని చెప్పవచ్చు. వేములవాడ నుంచి గత ఎన్నికల్లో స్థానికేతరులైన బొమ్మ వెంకటేశ్వర్లు పోటి చేసి ఓటమి పాలయ్యారు. అక్కడ కూడా ఇప్పుడు అభ్యర్థిని వెతుక్కోవాల్సిన అవసరం ఉంది. పెద్దపల్లిలో మాజీ ఎమ్మెల్యే గీట్ల ముకుందర్‌రెడ్డి మృతి తో మరో అభ్యర్థి కనిపించడం లేదు. రామగుండంలోను బలమైన అభ్యర్థి లేరు. గతంలో కోరుట్ల నియోజకవర్గం నుండి ఎన్నికై మంత్రిగా పని చేసిన జువ్వాడి రత్నాకర్‌రావు వయోభారంతో ఉన్నారు. ఆయన పెద్ద కుమారుడు జువ్వాడి నర్సింగారావు 2014 ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్ కోసం చివరి వరకు ప్రయత్నించి స్వాతంత్ర్య అభ్యర్థిగా పోటి చేశారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్ కొమెరెడ్డి రాములుకు అదిష్టానం కేటాయించింది. ఈ ఎన్నికల్లో ప్రస్తుత ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు గెలుపొందాడు. జువ్వాడి నర్సింగరావు 2వ స్థానంలో ఉన్నారు. అనంతరం నర్సింగరావు టీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఉమ్మడి జిల్లాలోని 13 నియోజకవర్గాలలో ప్రస్తుతం సగం పైగానే అభ్యర్థులు లేక పోవడంతో ప్రభుత్వ వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి తీసుకపోవడంలో కొంత మేర వెనుకంజలో ఉందని చెప్పవచ్చు. మొత్తంగా ముందుగానే అభ్యర్థులను ఎంపిక చేసి ప్రజా, సమస్యలపై పోరాటం చేయని పక్షంలో పలు చోట్ల కాంగ్రెస్ ఉనికి ప్రశ్నార్థకంగా మారనుంది. ఈ క్రమంలోనే అభ్యర్థులకోసం ఇప్పటి నుంచే వేట ప్రారంభించింది.

నేడు జగ్గారెడ్డి ఆమరణ నిరాహార దీక్ష

ప్రభుత్వ మెడికల్ కాలేజీని తక్షణమే ఏర్పాటు చేయాలి



సంగారెడ్డి, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో సంగారెడ్డికి ప్రభుత్వ మెడికల్ కాలే జీని మంజూరీ చేసిందని సంగారెడ్డికి మంజూరీ అయిన మెడికల్ కాలేజిని మంత్రి హరిశ్‌రావు, సీఎం కేసిఆర్ సిద్దిపేటకు మళ్లించడం ఎంత వరకు న్యాయమని జగ్గారెడ్డి ప్రశ్నించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీని సిద్దిపేటకు తీసుకెళ్లిన కాని మరొక ప్రభుత్వ మెడికల్ కాలేజీని మంజూరీ చేయాలని డిమాండ్ చేశారు. సంగారెడ్డిలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటుతో పటాన్‌చెరు, నర్సాపూర్, జోగిపేట, జహీరాబాద్, నారాయణఖేడ్ ప్రాంతాల ప్రజలకు నీరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని జగ్గారెడ్డి ఆశభావం వ్యక్తం చేశారు. సంగారెడ్డిలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ మంజూరీ చేసే వరకు అమరణ నీరహార దీక్ష అపేది లేదని స్పష్టం చేశారు.

ముగ్గురు నక్సల్స్ అరెస్ట్



రాయిపూర్ : సరిహద్దులోని నారాయణ్‌పూర్ జిల్లాలో భద్రతా బలగాలు ముగ్గురు నక్సలైట్లను అరెస్ట్ చేశాయి. సెర్చ్ ఆపరేషన్ లో ముగ్గరు నక్సలైట్లను అదుపులోకి తీసుకుని, వారి వద్దఉన్న దేశీయ తుపాకీని స్వాధీనం చేసుకున్నామని నారాయణ్‌పూర్ ఎస్పీ సంతోష్ సింగ్ వెల్లడించారు.

ప్రభుత్వ రెసిడెన్షియల్స్‌లో అన్ని వసతులున్నాయి

వరంగల్ అర్బన్ కలెక్టర్ ఆమ్రాపాలి



మేజర్‌న్యూస్ తెలంగాణ ప్రతినిధిః ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతుల కల్పనకు సర్కార్ కట్టు బడి ఉందని వరంగల్ అర్బన్ కలెక్టర్ ఆమ్రాపాలి అన్నారు. బుధవారం పలు రెసిడెన్షియల్ పాఠశాల లను ఆమె ఆకస్మిక తనఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లా డుతూ ఇందు కోసం ఆపరేషన్ స్మైల్ పేరుతో సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని వివరించారు. 14 సంవత్సరాల లోపు పిల్లలందరు పాఠశాల లోనే ఉండాలని అందుకోసం తల్లితండ్రులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆగస్టు 10 వరకు నగరంలో 415 మంది బాల కార్మికులను గుర్తించామని, సెప్టెంబర్ 15వ తేది వరకు నగరంలో ఎక్కడ కూడ బాల కార్మికులు కనపించ కూడదని అధికారులను ఆదేశించారు. హోటళ్లు, వ్యాపార సంస్థలలో బాల కార్మికులను నియమించుకున్న యాజమానులు వెంటనే వారిని పనిలో నుండి తొలగించి పాఠశాలలకు వెళ్లేవిదంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పోలీస్ కమీషర్ సుధీర్‌బాబు మాట్లాడుతూ ఫిబ్రవరి 15 తర్వాత బాల కార్మికులు ఉంటే ఆయా షాపులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. కేసులు నమోదైతే ఆరు నెలల నుండి ఏడాది వరకు జైలు శిక్షతో పాటు 20 వేల జరిమానా విధించే విదంగా చట్టాలు ఉన్నాయన్నారు. ప్రతి ఒక్కరు ఈ యజ్ఞానికి సహకరించాలని విగ్నప్తి చేశారు. బాల కార్మికుల వివరాలు తెలిపేందుకు 9491079257 ఫోన్ నెంబర్ ఏర్పాటు చేశామన్నారు.

అధ్యాపకులకు పరిశోధనే ప్రాణవాయువు


ఆతిథ్య ఉపన్యాసంలో ఐఐఎస్‌సీ ప్రొఫెసర్ వెంకట్రామ్

పటాన్‌చెరు, మేజర్ న్యూస్ : అధ్యాపక వృత్తిలో కొనసాగేవారికి పరిశోధన ప్రాణవాయువు వంటిదని, పరిశోధించడం అనేది వృత్తిలో భాగమని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్‌సీ) ప్రొఫెసర్ పల్లప వెంకట్రామ్ అభిప్రాయపడ్డారు. గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ ప్రాంగణంలో బుధవారం 'పరిశోధనా పద్ధతులు' అనే అంశంపై ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. అనుకోకుండా అధ్యాపక వృత్తిలోకి రావడం సరికాదని, దానివల్ల ఒక తరమే దెబ్బతినే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. పరిశోధన చేపట్టే ముందు బాగా యోచించి, ఒక భావన ఏర్పరచుకోవాలని, ఆ భావనలపై స్పష్టత ఏర్పడ్డాక విశ్లేషించాలని ఆయన సూచించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న పరిజ్ఞానంపై సంపూర్ణ అవగాహన ఏర్పరచుకోవాలని, మన ముందున్న సమస్యను లోతుగా అధ్యయనం చేసి ముందుగా దానిని బాగా అర్థం చేసుకోవాలని, అప్పుడు పరిష్కారం చూపడం పెద్ద సమస్య కాబోదని ఐఐఎస్‌సీ ప్రొఫెసర్ భరోసా ఇచ్చారు. పరిశోధించడంలో అధ్యాపకులకు స్వేచ్ఛ ఎక్కువని ఆయన చమత్కరించారు. ప్రచురితమైన పత్రాలను అధ్యయనం చేయడానికి ప్రొఫెసర్ వెంకట్రామ్ కొన్ని సూచనలు చేశారు. మొత్తం పత్రాన్ని పూర్తిగా ఎప్పుడూ చదవద్దని ఆయన హెచ్చరించారు. ముందుగా అబ్‌స్ట్రాక్ట్‌ను చదవాలని, ఆ తరువాత ముగింపు, చివరిగా పరిచయ వాక్యాలను చూడాలని, ఇంకా ఓపిక ఉంటే పరిశోధన పత్ర కూర్పుపై దృష్టి సారించాలని సలహా ఇచ్చారు. అంతేకానీ కఠిన గణాంకాలను చూసి భయపడకూడదని, అవి ఒక ప్రకటన లాంటివేనని ఐఐఎస్‌సీ ప్రొఫెసర్ చెప్పారు. ఎన్ని గంటలు చదువు చెప్పినా పరిశోధనకు సమయం వెచ్చించాల్సిందేనని చెప్పారు. పరిశోధించకుండా ఉపాధ్యాయులుగా కొనసాగడం మున్ముందు కష్టమేనని, మన దేశీయ విద్యాసంస్థలు విదేశీ అధ్యాపకులను నియమించుకునే రోజులు ఇంకెంతో దూరంలో లేవని ప్రొఫె సర్ వెంకట్రామ్ హెచ్చరించారు. తొలుత, గీతం విశ్వవిద్యాలయం ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎన్.శివప్రసాద్ అతిథిని స్వాగతించి, సత్కరించారు. ఈసీ ఈ విభాగాధిపతి డాక్టర్ కె.మంజునాథా చారి కార్యక్రమ సమన్వయకర్తగా వ్యవహరించారు. స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సీహెచ్.సంజయ్, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీఏ రామారావు, జీహెచ్‌బీఎస్ డీన్ అండ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వై.లక్ష్మణ్‌కుమార్, వివిధ విభాగాధిపతులు, పలువురు అధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.





'తీర ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం'



నరసాపురం, మొగల్తూరు, మేజర్ న్యూస్ : తీర ప్రాంతాన్ని ఆధ్యాత్మికం గానూ, పర్యాటకం గానూ అభివృద్ధి చేస్తామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాల రావు అన్నారు. బుధవారం మొగ ల్తూరు మండలంలోని మోళ్ళ పర్రు బీచ్‌లో రూ.93 లక్షల వ్యయంతో శ్రీ మత్య నారాయణ స్వామి , శ్రీ అష్టలక్ష్మి అమ్మవారి దేవాస్థాన పుననిర్మాణ పనులకు నరసాపురం ఎంపి గోకరాజు గంగరాజు, ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడులతో కలసి మంత్రి శంకుస్థాపన చేసారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ దేవాలయ నిర్వహణ ధర్మాదాయ శాఖ నిధులు మంజూరు చేస్తుందన్నారు. దేవాలయాల అభివృద్ధికి ప్రజల సహకారం కూడా ఉండాలన్నారు. మీ శాసనసభ్యుడు లౌక్యంగా ఉంటూ నియోజక వర్గాభివృద్ధికి రూ. 450 కోట్లు తీసుకు వచ్చారన్నారు. ఎంపి గంగరాజు మాట్లాడుతూ తీరప్రాంత అభివృద్ధికి తన సహాకారం ఉటుందన్నారు. ఎమ్మెల్యే మాధవ నాయుడు మాట్లాడుతూ వశిష్ట వారధి నిర్మాణానికి ఎంపిలతో కలసి కేంద్ర మంత్రికి వంతెన అవశ్యకత తెలిపామన్నారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు 75 శాతం పూర్తి అయ్యాయని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడుతున్న మంత్రి , ఎమ్‌పి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిన్నిమిల్లి సత్యనారాయణ, రాయుడు శ్రీరాములు, పలు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

'రాష్ట్రాభివృద్ధికి మోడీ ప్రభుత్వం పెద్దపీట'

నరసాపురం,మేజర్‌న్యూస్ః ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహాకారం ఎల్లపుడూ ఉంటుందని దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాల రావు అన్నారు. బుధవారం ఆయన మొగల్తూరు మండలం పేరుపాలెం గ్రామంలోని శ్రీ మత్యనారాయణ స్వామి దేవస్థాన పున ర్నిర్మాణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పట్టణంలోని నీటిపారుదల శాఖ అతిధి గృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర విభ జన తరువాత ఆంధ్రప్రదేశ్ రాజధాని, పోలవరం నిర్మాణానికి ప్రాధాన్యత కల్పిస్తూ తద్వారా రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషి అద్భుతంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్రాభివృద్ధికి పడుతున్న కృషికి తోడుగా కేంద్రంలోని మోదీ సర్కార్ అన్ని విధాలుగా సహకరి స్తుందన్నారు. కోస్తా తీర జాతీయ రహాదారుల అభివృద్ధికి లక్షా 60 వేల కోట్లు, కాకినాడ పట్టణాన్ని స్మార్ట్ సిటిగా చేయ్యడానికి రూ. 8 వందల కోట్లు కేటా యించారన్నారు. ఇప్పటికే రూ. 250కోట్ల పనులకు టెండర్లు వేసామన్నారు. అలాగే నంద్యాల అభివృద్ధికి పెద్దఎత్తున నిధులు కేటాయించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ఉన్న అర్బన్ ప్రాతాలలో లక్ష 73 వేల గృహ నిర్మాణాలకు శ్రీకారం చుట్టిందన్నారు. కేంద్ర మంత్రిగా ఉన్న వెంకన్న నాయుడు ఉప ప్రధాని ఎన్నికకు ముందు స్వరాష్ట్రంపై మమకారంతో మరో రెండు లక్షల గృహ నిర్మాణాలకు ఫైల్‌పై సంతకం చేసారన్నారు. పట్టణాలతో గ్రామాలను అనుసం దానం చేస్తూ రహదారుల నిర్మాణాలపై కేంద్ర రాష్ట్రాలు నిమగ్న యయ్యా యన్నారు. రాష్ట్ర విభజన తరువాత 16 వేల ఆర్థిక లోటు ఉన్నా ముఖ్యమంత్రి తన రాజకీయానుభవంతో రాష్ట్ర ఆర్థిక పరిస్దితిని గాడిలో పెట్టారని ఆ ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కిందని మంత్రి పైడి కొండల మాణిక్యాల రావు కితాబు ఇచ్చారు. ఈ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు, సీనియర్ నేతలు చినిమల్లి సత్యనారాయణరావులు పాల్గొన్నారు.



సూర్య
హైదరాబాద్
గురువారం
17 ఆగస్టు 2017

'నిట్ 'శాశ్వత భవన నిర్మాణ పనులు వేగవంతంగా చేసేందుకు చర్యలు

మంత్రి పైడికొండల మాణిక్యాలరావు

తాడేపల్లిగూడెం మేజర్‌న్యూస్ : నిట్ శాశ్వత భవన నిర్మాణ పనులను వేగవం తంగా పూర్తిచేసేందుకు చర్యలు చేపడతామని రాష్ట్ర దేవాదా య శాఖ మంత్రి పైడి కొండల మాణిక్యాలరావు అన్నారు. బుధవారం పెదతాడేపల్లి వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన నిట్ మొదటి సంవత్సరం కోర్స్ విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లి దండ్రులతో నిర్వహించిన ఓరియెంటేషన్ కార్యక్రమంలో మంత్రి మాణిక్యాల రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అధునిక టెక్నాలజి ద్వార నిట్ శాశ్వత భవన నిర్మాణ పనులు వేగవం తంగా పూర్తి చేస్తామని మంత్రి అన్నారు.నిర్మాన పనులకు సంబందించిన నిధులు సిద్దంగా వున్నాయని ఒకవేళ నిధులు చాలకపోతే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకా రంతో నిధులు సమకూర్చి నిట్ భవన నిర్మాణ పనులు పూర్తి చేస్తామని మంత్రి పెర్కోన్నారు.ఈ నెల 17వ తేది నుండి తాత్కాలిక నిట్ భవనంలో నుండి మొదటి సంవత్సర తరగతులు ప్రారంభమవుతున్నాయని మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థిని విద్యార్థులు శాశ్వత భవణంలో తమ కోర్సులు పూర్తి చేసుకుని సర్టిఫికెట్స్ పొందుతారని ఈ సందర్భంగా తెలిపారు. తాడేపల్లిగూడెం నిట్ 480 సీట్లతో ప్రారంభమై దేశంలో మొదటి నిలిచిందని అన్నారు. విద్యార్థులకు కావలిసిన మౌలిక సదుపాయాలు, హాస్టల్ వసతులు కల్పి స్తున్న వాసవి ఇంజనీరింగ్ కాలేజి యాజమాన్యాన్ని అబినం దించారు. ఈ కార్యక్రమంలో నిట్ ప్రొఫెసర్ యస్. శ్రీనివాసరావు, రవికుమార్, జి.సాయి ప్రసాద్,నిట్ అధినేతలు సత్యనారయణ, సుబ్బారావు, వివిధ ప్రాంతాల నుంచి మొదటి సంవత్సరంలో జాయిన్ అవ్వడానికి వచ్చిన విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



అమరావతిలో ఒక మెడికల్ టూరిస్ట్ హబ్

- లండన్‌లో వున్న అతి పెద్ద హెల్త్ కేర్ ప్రపంచంలో ఎక్కడా లేదు
- మీదగ్గర నాలెడ్జ్ ఉంటే మా దగ్గర మార్కెట్ ఉంది
- సీఎం చేతుల మీదుగా ఘనంగా ఐయుఐహెచ్ శంకుస్థాపన



విజయవాడ, సూర్య బ్యూరో : రైతన్నలు భూములు స్వచ్ఛందంగా ఇవ్వడం వల్లే ప్రపంచమంతా అమరావతికి వస్తోందని అందుకు ఆ రైతులను అభినంది స్తున్నానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెప్పారు. బుధవారం స్థానిక వెన్యూ కన్వెక్షన్ ఏర్పాటు చేసిన ఇండోయునైటెడ్గ కింగ్ డమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ (ఐయుఐహెచ్) మెడి సిటి నిర్మాణానికి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ యూరప్‌లోనే మంచి ఆసుపత్రిగా కింగ్స్ కాలేజీ పేరెన్నికగన్నదని అలాంటి ఆసుపత్రిని భారత దేశంలో 11 ప్రదేశాలలో ఏర్పాటు చేయటానికి 2015 నవంబరులో బ్రిటన్‌లో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన సందర్భంగా రెండు దేశాల ఆధ్వర్యంలో ఐయుఐహెచ్ కార్యక్రమాన్ని చేపట్టాలని సంయుక్త ప్రక టనలో వెల్లడించారు. అందుకనుగుణంగా కింగ్స్ కాలేజీ అధినేతలు నా వద్దకు రాగానే అమరావ తిలో 150 ఎకరాల భూమి ఇస్తానని కాని భారతదేశంలో ఏర్పాటు చేసే బ్రాంచ్‌లు అన్నిటికీ అమరావతి హెడ్ క్వార్టర్‌గా వుండాలని కోరానన్నారు. దానికి వారు అంగీకరించగా 150 ఎకరాల భూమి కేటాయిం చామన్నారు. లండన్‌లో వున్న అతి పెద్ద హెల్త్ కేర్ ప్రపంచంలో ఎక్కడా లేదని తెలిపారు. భారతదేశంలో అపోలో హాస్పటల్స్ రు. 8 వేల కోట్లు ఖర్చు చేస్తుండగా కింగ్స్ కాలేజీ వారు 11 బ్రాంచీలకు రు.17వేల కోట్లు ఖర్చు చేయనున్నారన్నారు. ఒక్క అమరావతిలోనే రు.16 వందల కోట్లతో ఈ కాలేజీని ఏర్పాటు చేయనున్నారన్నారు. ఇందులో 25 వేల మంది నర్సులు, 10వేల మంది డాక్టర్లు, 11 వందల బెడ్స్‌తో ఇవి ఏర్పాటవుతాయన్నారు. ఏ పనిచేయాలన్నా అందుకు నాంది అమరావతే కావాలని చెప్పారు. అమరావతి రాజధానిలో కేన్సర్, లివర్ ప్లాంటేషన్, ఐబిఎమ్ సెంటర్, 4వేల రికార్డు భద్రపరిచే విధంగా ఏర్పాట్లు వుంటాయన్నారు. మ్యానిఫ్యాక్చరింగ్ తయారీ యూనిట్ పోస్ట్ గ్రాడ్యు యేషన్ కోర్సులు ఇక్కడ ప్రారంభించ నున్నారన్నారు. భవిష్యత్తులో అమరావతి రాజధాని ఒక మెడికల్ టూరిస్ట్ హబ్‌గా తయారవుతుందన్నారు. ఇక్కడకు చికిత్స కోసం వచ్చేవారు ఇక్కడే వుంటారని అందుకు 3 స్టార్, 5 స్టార్ హోటల్స్ ఏర్పాటు కానున్నాయని తెలిపారు. పెట్టుబడులు రావడంతో పాటు నాలెడ్జ లో యునైటెడ్గ కింగ్ డమ్ బాగా అభివృద్ధి సాధించిందన్నారు. గతంలో బ్రిటిష్‌వారు మన రాష్ట్రంలో ధవళేశ్వరం ఆనకట్ట నిర్మించారని ప్రకాశం బ్యారేజీ కి ముం దున్న ఆనకట్ట కూడా నిర్మించారని సంగం ఆనకట్ట నిర్మించారన్నారు. కింగ్స్ కాలేజీ హాస్పిటల్‌కి 2 వందల సంవత్సరాల చరిత్ర వుందని యూరప్ ప్రజలంతా దీనినే ఉపయోగించు కుంటారని అందుకే యూరప్ అంతా అమరావతికే వస్తుందని తెలిపారు. విదేశాలలో చికిత్సకు ఖర్చు ఎక్కువ అవుతుందని మన దగ్గర తక్కువ అవుతుందని అందుకే ఇక్కడకి వస్తారని, దీని వల్ల ఇక్కడకి టూరిజం అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఆఫ్రికా తదితర దేశాల నుంచి కూడా రాష్ట్రానికి వైద్య చికిత్స నిమిత్తం వస్తారన్నారు. అమరావతి రాజధానిలో ఎయిమ్స్ ఆసుపత్రి, బి ఆం షెట్టి, అమృత్, ఎస్ఆర్ఎమ్, విట్ తదితరమైన ప్రపంచ ప్రసిద్ధి చెందిన విద్యాలయాలు వస్తున్నాయన్నారు. ఇప్పటికే రాజధానిలో ఎస్ఆర్ఎమ్ యూనివర్సిటి క్లాసులు ప్రారంభించిందన్నారు. అంతేకాక ఇప్పటికే 13 మెడికల్ కాలేజీలు వున్నాయని, అవి 20 వరకు చేరే అవకాశం వుందన్నారు. అమరావతిలో ఎల్‌వి ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ పెడుతున్నారన్నారు. రాష్ట్రంలో హెల్త్‌కు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నామని, దీనివల్ల ఎపి హెల్త్ హబ్‌గా తయారవుతుందన్నారు. అమెరికాలోని డాక్టర్లలో నలుగురిలో ఒకరు ఇండియాకు చెందిన వారు ఉంటే అందులో 33శాతం ఎపికి చెందిన వారు ఉంటున్నారన్నారు. గుంటూరు, కృష్ణా జిల్లాల నుంచి ఎక్కువమంది అమెరికా వెళ్లారన్నారు. ప్రపంచంలో ఉన్న తెలుగు వారే కాకుండా నాలెడ్జ్ఉన్న వారిని అమరావతికి ఆహ్వానిస్తున్నా మన్నారు. రాష్ట్రంలో ఎన్‌టిఆర్ వైద్య సేవ ద్వారా 2.5 లక్షలు రూపాయలు వైద్య ఖర్చులకు ఇస్తున్నామని, 1044 జబ్బులకు వైద్యం అందిస్తున్నామన్నారు. ఆరోగ్య రక్ష ద్వారా దారిద్ర్య రేఖకు ఎగువన వున్న కుటుంబాలకు, ఉద్యోగులకు, జర్నలిస్టులకు హెల్త్ కార్డులు అందించామన్నారు. చంద్రన్న చికిత్స ద్వారా 277 వాహనాలు అందుబాటులో వున్నాయని, స్వాస్థ్య విద్యా వాహిని ద్వారా వైద్య విద్యార్థులు గ్రామాల్లో చికిత్స అందిస్తున్నారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చనిపోయిన వారిని గౌరవంగా వారు ఇంటివద్దకు తీసుకెళ్లేందుకు మహా ప్రస్థానం వాహనం అందుబాటులో వుంచామన్నారు. అమరావతి రాజధానిలో ఇండోయుకె ఇన్‌స్టిట్యూట్ రావడం చాలా సంతోషదాయకం అన్నారు. శంకుస్థాపన రోజే ఆసుపత్రి ప్రారంభించే తేది కూడా తెలియజేయాలని ముఖ్యమంత్రి వారినికోరగా వారు అక్టోబర్ 02,2018 గాంధీ జయంతి రోజున మొదటి ఫేజ్ ఆసుపత్రిని ప్రారంభిస్తామని ముఖ్యమంత్రికి సభావేదికపైనే తెలియజేశారు. ప్రభుత్వం తరవున అన్ని అనుమతులు ఇస్తామని తెలిపారు. రాబోయే కాలంలో 50 శాతం గ్లోబల్ కంపెనీల సిఇవోలుగా ఇండియన్స్ అవుతారనే నమ్మకం వుందన్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమాన్ని నవు లూరు, బేతంపూడి గ్రామస్థులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దీనిని తిలకిస్తు న్నారన్నారు. మీ దగ్గర నాలెడ్జ్ ఉంటే మా దగ్గర మార్కెట్ ఉందని దానిని ఉపయోగించుకోవాలని కోరారు. మొదటి గృహం యుకె అయితే రెండవ గృహం అమరావతిని చేసుకోవాలని కోరారు. అమరావతి రాజధానికి ఏది వచ్చినా అది వరల్డ్ క్లాస్‌దే రావాలన్నారు. ప్రపంచప్రసిద్ధి చెందిన ఐదు నగరా లలో అమరావతి ఒక రాజధానిగా ఉండాలన్నారు. అనంతరం ముఖ్యమంత్రి ఇంటిగ్రేటేడ్గ న్యూస్ లెటర్ ను ప్రారంభించారు. నవులూరు రైతులు పెద్ద వూలదండతో ముఖ్యమంత్రిని సత్కరించారు. కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి అనుప్రియాపటేల్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు మొదటిసారి వచ్చానని రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఇండో కింగ్ డమ్ ఏర్పాటు చేయనున్న 11 బ్రాంచీలలో మొదటది అమరావతి రాజధానిలో రావడం సంతోషదాయకమ న్నారు. లండన్ కింగ్స్ కాలేజీ ఆసుపత్రి చైర్మన్ లార్డ్ రాబర్డ్ కెర్స్‌లేక్ మాట్లాడుతూ ఇండియా, లండన్‌ల మధ్య హెల్త్‌కేర్‌లో ఒప్పందాల వల్ల ప్రజలకు మెరుగైన వైద్యం అందుబాటులోకి వస్తుందన్నారు. ఐయుఐహెచ్ గ్రూప్ ఎండి మరియు సిఇవొ డాక్టరు అజయ్‌రాజన్ గుప్తా మాట్లాడుతూ ఐయుఐహెచ్ మెడ్గసిటిలు క్లినిక్‌లను విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని పరిశోధన విద్య, టెక్నాలజీ, ఉత్పాదకత, ఆరోగ్య సేవల రంగాల్లో వివిధ సంస్థల భాగస్వా మ్యంతో భారత్ అంతటా ఆరోగ్య సేవలు తేవాలనే విజన్ కలిగి వున్నామన్నారు. ఆరోగ్య శాఖమంత్రి కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోది లండన్ పర్యటన సందర్భంగా పది కాలేజీలు ఇండియాలో ఏర్పాటు చేయడానికి నిర్ణయించారని సీఎం ప్రత్యేక చొరవతో 11వ కాలేజీని ఏపిలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. శంకుస్థాపన కార్యక్రమంలో బ్రిటన్ పార్లమెంటు సభ్యుడు ఆండ్రూ మిచెల్, దక్షిణ భారత దేశంలో బ్రిటన్ డిప్యూటి హై కమిషనర్ భరత్ జోషి, మంత్రులు పి.నారాయణ, పత్తిపాటి వుల్లారావు, ఎంపి కేశినేని నాని, మేయర్ కోనేరు శ్రీధర్, సిఆర్‌డిఎ ముఖ్యకార్యదర్శి అజయ్‌జైన్, ఎడిబి సిఇవొ కృష్ణ కిషోర్, సిఆర్‌డిఎ కమిషనర్ చెరుకూరి శ్రీధర్, కలెక్టరు బి.లక్ష్మికాంతం తదితరులు పాల్గొన్నారు.

మంత్రి వివాదస్పద వ్యాఖ్యలకు ఎపిసిసి ఖండన




విజయవాడ, సూర్య బ్యూరో : దళితులపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆది నారాయణ రెడ్డి వ్యాఖ్యలను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్ కొరివి వినయ్‌కుమార్ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన ఏపిసిసి రాష్ట్ర కార్యాలయం నుంచి ప్రకటన విడదల చేశారు. దళితులకు చదువు రాదని, వారికి శుభ్రత తెలియదని, అందుకే వారు వెనుకబడ్డారన్నారని మంత్రి మాట్లాడటం సరికాదన్నారు. మంత్రి కాస్త హుందా ప్రవర్తించాలని హితువు పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే స్వయంగా కుల విద్వేష పూరిత వ్యాఖ్యలతో ఎస్సీలను కించపరుస్తున్న నేపథ్యంలో మంత్రులు, ఆ పార్టీ ఇతర నేతలు సైతం మరింత రెచ్చిపోతున్నారు అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన రోజునుంచి దళితులను అవమానిస్తున్నారన్నారు. రిజర్వేషన్, ఎస్సీలకు రాజ్యాంగం ఇచ్చిన హక్కన్నారు. దళితులపై ఇటీవల దాడులు పెరిగాయన్నారు. చంద్రబాబు పాలకుడిగా అర్హత కోల్పోయారని, మంత్రి ఆదినారాయణరెడ్డిని తక్షణమే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు నాయుడు చొరవ తీసుకుని మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులకు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

'జెండా వందనం వివాదంపై' రఘువీరా సీరియస్



విజయవాడ, సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కార్యాల యంలో ఆగస్టు 15వ తేదిన జెండా వందనం అంశంపై పలు ప్రతికల్లో వార్తలు వచ్చిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ ఎన్. రఘువీరారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ప్రకటన విడుదల చేశారు. ఏపిసిసి రాష్ట్ర కార్యాలయంలో ఆగస్టు 15న జెండా వందన కార్యాక్రమంలో జరిగిన సంఘటనపై విచారణ చేయవలసింది మాజీ కేంద్ర మంత్రి, క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు జేడీశీలంకు బాధ్యతలు అప్పగించారు. జెండా వందన కార్యక్రమాల్లో పాల్గొన్న వారితో జేడీశీలం మాట్లాడుతున్నారు.

వినుకొండ సంఘటనపై
కలెక్టర్‌ను అభినందించిన సీఎం చంద్రబాబు



గుంటూరు సూర్యప్రతినిధి : గుంటూరు జిల్లా వినుకొండ మండలం ఉమ్మడివరం గ్రామంలో చంద్రశేఖర్ అనే రెండేళ్ళ బాలుడు బోరు బావిలో పడిన ఘటనపై ముఖ్యమంత్రి ఆరా తీసి, ఆ బాలున్ని సురక్షి తంగా బావి నుంచి బయటకు తీసుకు రావడం చాలా అదృష్టమని, అందుకు అధికారులు, యన్. డి. ఆర్.యఫ్ పని చేసిన తీరు అభిందనీ యమని, సకాలంలో స్పందించి రక్షణ చర్యలు చేపట్టిన జిల్లా కలెక్టర్ కోన శశిధర్‌ను, రూరల్ యస్.పి సిహెచ్. వి.అప్పలనాయుడును మనస్పూర్తిగా అభినంది స్తున్నానని, బాలున్ని కాపాడేందుకు సహాయ చర్యలలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులను, అధికారులను అభినందిస్తూ బాలున్ని బావిలోంచి వెలుప లకు తీసుకురావడానికి ఆధునిక టెక్నాలజీ వినియోగం ద్వారానే ఇది సాధ్యమై నదని తానూ విశ్వసిస్తున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.


ఆలయాల్లో పనిచేస్తున్న అర్చకులకు కనీసవేతనం



విజయవాడ, సూర్య బ్యూరో : రాష్ట్రంలోని దేవాదాయ ధర్మాదాయశాఖ పరిధిలో గల ఆలయాల్లో పనిచేయుచున్న అర్చకులకు నెలకు కనీసము రూ. 5,000లు వేతనము చెల్లించాలనే ఉద్దేశ్యముతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు ఏ ఇతర రాష్ట్రములలో లేనివిధముగా నిర్ణయించి, జీవోయంయస్ నెం.417, ది.20-12-2014 తదనుగుణముగా ఆదేశములు జారీచేయడం జరిగినదని దేవాదాయ శాఖ కమిషనరు తెలిపారు. ఆ విధముగా మొదట విడతగా ది. 29-04-2015 నాడు 622 మంది ధార్మిక సిబ్బందికి వారి నెలసరి వేతనం రూ.5,000లు కు తగ్గకుండా అర్చక, ఇతర ఉద్యోగుల జీతము మరియు రెమ్యునరేషన్ ఫండ్ల యొక్క మూలనిధిపై వచ్చిన వడ్డీ నుండి చెల్లించడం జరిగిందన్నారు. వారికే తిరిగి 18-01-2016 నుండి నెలకు రూ.10,000 లకు పెంచుతూ, చెల్లింపు ఉత్తర్వులు జారీచేశామన్నారు. ప్రస్తుతం 923 మంది ధార్మికసిబ్బందికి నెలకు పదివేల రూపాయలు కనీసవేతనం అందు విధముగా రెమ్యునరేషన్ ఫండ్ల నుండి చెల్లించడం జరుతుతోందన్నారు. అదేవిధముగా ఆదాయ వనరులు ఉన్న దేవాలయాలలో 535 మంది ధార్మిక సిబ్బందికి దేవాలయ నిధుల నుండి నెలకు రూ.10,000లు కనీస వేతనము చెల్లించుటకు కార్యనిర్వహణాధికారులకు ఆదేశాలు జారీచేశామన్నారు. మొత్తముగా 1,458 మంది ధార్మిక సిబ్బందికి కనీసం నెలకు రూ.10,000లు వేతనముగా చెల్లించడం జరుగుతోందని తెలిపారు.

ఈ పథకం క్రింద ఎక్కువమంది ధార్మిక సిబ్బంది లబ్ధిపొందవలెననే ఉద్దేశ్యముతో జూలై 6వ తేదీ కమిషనరువారి అధ్యక్షతన అర్చకులతో జరిగిన సమావేశమునందు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలోని అర్చకులకు కనీస వేతనం రూ.10,000 లు చెల్లించడంపై చర్చించడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో ఆదాయ వనరులు లేక కనీసవ వేతనము కూడా పొందని ధార్మిక సిబ్బంది విషయంలో వారికి ధూపదీప నైవేద్యం పథకం ద్వారా కాని, రెమ్యునరేషన్ నిధి నుండి కాని కనీసం రూ.5,000లు చెల్లించడం గురించి చర్చించడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే రూ.10,000లు వేతనం పొందుతున్న ధార్మిక సిబ్బందికి వేతనం తగ్గించడం జరగదని దేవాదాయ శాఖ కమిషనరు తెలిపారు.

కోదండరామస్వామివారి ఆలయంలో పవిత్రోత్సవాలు



తిరుపతి : టిటిడి పరిధిలోని కడప జిల్లా ఒంటిమిట్టలో గల శ్రీ కోదండ రామ స్వామివారి ఆలయంలో ఈ నెల 21 నుండి 24వ తేదీ వరకు పవిత్రోత్సవాలు వైభవంగా జరుగనున్నాయి. ఈ నెల 21న విష్వక్సే నారాధన, అంకు రార్పణంతో పవిత్రోత్సవాలు ప్రారంభమవుతాయి. ఆలయంలో సంవత్సరం పొడవునా జరిగిన పలు క్రతువుల్లో తెలిసీ తెలియక జరిగిన దోషాల నివారణకు పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. పవిత్రోత్సవాల వల్ల ఒక సంవత్సరంపాటు యజ్ఞం చేసినంత ఫలితం కలుగుతుందని అర్చకులు చెబుతున్నారు. 22న ఉదయం చతుష్టానార్చన, పవ్రిత్ర ప్రతిష్ఠ, సాయత్రం పవ్రి హోమం, 23న ఉదయం పవ్రి సమర్పణ, సాయత్రం పవ్రి హోమాలు చేపడతారు. 24న మహాపూర్ణాహుతి, పవ్రి పవ్రి వితరణ కార్యక్రమాలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో భక్తి సంగీతం, హరికథ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

కొల్లేరు అభయారణ్యంలో అనధికార చర్యలపై కఠిన చర్యలు

జిల్లా కలెక్టర్ బి. లక్ష్మీకాంతం



విజయవాడ, సూర్య బ్యూరో : పర్యావరణం, వ్యవసాయరంగానికి హాని లేకుండా ఆక్వారంగంలో స్థిరమైన వృద్ధిని సాధించేలా మత్స్యశాఖ అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అన్నారు. నగరంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఆక్వాజోన్స్, నిషేధిత మందుల వాడకం, పెండింగ్ అనుమతులపై ప్రత్యేక జిల్లా స్థాయి కమిటీ సమావేశం కలెక్టర్ లక్ష్మీకాంతం అధ్యక్షత నిర్వహించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆక్వారంగం ఉత్పత్తుల్లో మన జిల్లా రాష్ట్రం లోనే గణనీయ ప్రగతి సాధిస్తుందన్నారు. గత రెండు సంవత్స రాలుగా జిల్లా నుండి 11 వేల కోట్ల రూపాయలు ఉత్పత్తులను ఎగుమతి చేసి స్థూల జాతీయోత్పత్తిలో 18 శాతం పైగా వృద్ధిని సాధిస్తున్నా మన్నా రు. నిషేధిత మందుల వాడకాన్ని తగ్గించి పర్యావరణానికి, ఆరోగ్యానికి అనుకూల ఉత్పత్తి సాధించేలా రైతుల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్రతి సంవత్సరం ఆక్వారంగంలో 20 శాతం స్థిరమైన వృద్ధిని సాధించేలా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. జిల్లాలో నీటి లభ్యత, భూముల సారాన్ని ఆధారం, పరిగణలోనికి తీసుకుని వ్యవసాయానికి పనికిరాని భూములు, పల్లపు భూములు, చౌడు భూములు, ఉప్పునీటి భూములను జోన్ల వారీగా గుర్తించి నివేదిక రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాను నాలుగు జోన్లుగా విభజిస్తూ ఉప్పునీటి, మంచినీటి చెరువులలో చేపల పెంపకానికి అనుకూలమైన మంచినీటి చెరువులలో చేపల పెంపకంతోపాటు పంటలు పండే వ్యవసాయ భూముల వివరా లతో కూడిన నివేదిక రూపొందించాలని జిల్లాస్థాయి కమిటీ సమావేశంలో కలెక్టర్ అధ్యక్షత నిర్ణయం తీసుకోవడం జరిగింది. వ్యవసాయ భూములు, పర్యావరణానికి హానిలేకుండా స్థిరమైన వృద్ధి ఆక్వారంగంలో కొనసాగిస్తూ ఉత్పత్తులను పెంచడంతోపాటు, స్థూల జాతీయోత్పత్తికి దోహదపడే విధంగా మత్స్య శాఖ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ గంథం చంద్రు డు మాట్లాడుతూ ఆక్వా రంగంలో మన జిల్లా గణనీయమైన ప్రగతి సాధిస్తున్నామన్నారు. సమావేశంలో డీఆర్‌వో ఎం. వేణుగోపాలరెడ్డి, మత్స్యశాఖ జె.డి. యాకూబ్ భాషా, డిప్యూటీ డైరెక్టర్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

ఖండాంతరాలలో విస్తరించిన ఎపిటిఎ సేవలు

విజయవాడ, సూర్య బ్యూరో : అమెరికా ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ (ఎపిటిఎ), చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌తో కలిసి దేశంలోని అన్ని రాష్ట్రాలలో బ్లడ్ డొనేషన్ క్యాంప్‌ను నిర్వహిస్తుందని సంస్థ పబ్లిక్ రిలేషన్స్ సభ్యుడు వెంకట్ ఆర్కే (రత్నకుమార్) చావకుళా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది మెగాస్టార్ చిరంజీవి నటనారంగంలో 40 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా తెలుగు సినిమా అభిమానులకు మెగాస్టార్ లక్షల అభిమానులకు బ్లడ్ డొనేషన్ క్యాంప్ ఒక గొప్ప అవకాశంగా భావించాలని ఆయన కోరారు. దేశమంతటా 400 రక్తదాన శిబిరాలు నిర్వహించేందుకు స్వామి నాయుడు నేతృత్వం వహిస్తున్నారని తెలిపారు. అమెరికాలోనూ ఈ కార్యక్రమాలు విస్తరించడానికి తాము సంసిద్ధత వ్యక్తం చేస్తున్నామన్నారు. విజయ్ రేపల్లే పిలువునందుకుని అమెరికా సంయుక్త రాష్ట్రాలలో40 బ్లడ్గ డొనేషన్ ఈవెంట్స్ నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికి వరకు 22 వివిధ రాష్ట్రాలలో బ్లడ్గ డ్రైవ్ నిర్వహించబడిందని, ఇది 356 కంటే ఎక్కువ దాతలలు స్వచ్ఛందంగా ఇచ్చారు. స్వీయకర్త వైద్య సంస్థల నివేదికల ప్రకారం 1,068 మంది కంటే ఎక్కువమంది లబ్దిదారులయ్యారన్నారు. మరొక 20 అటువంటి కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్నామని అందుకు 400 మంది పౌరులు తమ రక్తం దానం చేయడానికి సుముఖత వ్యక్తం చేశారు. న్యూయార్క్‌లో కూడా క్యాన్సర్ రోగులకు మరిన్ని సేవలు అందించ డానికి కృషి చేస్తామన్నారు. ఈ ఇటువంటి మరిన్ని సేవలను గొప్ప సాంప్ర దాయంగా ప్రతియేటా నిర్వహించాలని కోరుకుంటున్నామన్నారు వెంకట్ ఆర్కే (రత్నకుమార్) చావకుళా.

22న ఛలో విజయవాడ గోడపత్రిక ఆవిష్కరణ

తిరుపతి, : స్థానిక ఎఐటియుసి ఆఫీసు వద్ద ఈ నెల 22న తలపెట్టిన ఛలో విజయవాడ గోడపత్రికను రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బి.తులసేంద్ర విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 13 జిల్లాల్లో మున్సిపల్, మున్సిపల్ కార్పొరేషన్‌లో సుమారు 40 వేల మంది కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కింద పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కారం చేయడం లేదన్నారు. 151 జిఓను అమలు చేయకపోగా కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం రోడ్డుపాలు చేయడానికి 279 జిఓను తీసుకొచ్చి కార్మికులను ప్రైవేటు శక్తులకు అప్పచెప్పడానికి వూనుకోవడం తగదన్నారు. తక్షణమే 279, 159, 160 జిఓలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్గ చేశారు. విజయవాడ, విశాఖపట్నం నగరాలకు 010 పద్దు వర్తింపు చేయాలన్నారు. ఈ నెల 22న తలపెట్టిన ఛలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్మికులకు పిలువునిచ్చారు.

సర్దార్ గౌతులచ్చన్న 108వ జయంతి



ఏలూరు, బ్యూరో మేజర్‌న్యూస్ : విభేదాలు లేకుండా అందరూ ఐకమత్యంతో ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యపడుఛ తుందని ఏలూరు ఎంపి మాగంటి బాబు అన్నారు. స్థానిక బావిశెట్టివారి పేటలో బుధవారం స్వాతంత్ర్య సమర యోధులు డా॥ సర్దార్ గౌతులచ్చన్న 108వ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో యంపి మాగంటి బాబు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు డా॥ సర్దార్ గౌతులచ్చన్న అందరినీ ఐకమత్యంతో ఉంచుతూ పేదల అభివృద్ధికి, సంక్షేమానికి ఎంతో పాటుపడుపడ్డారన్నారు. ముఖ్యంగా బిసిల సంక్షేమంకోసం ఆయనెంతో కృషిచేశారని ఏ పదవిలో ఉన్నా ప్రజా సంక్షేమమే ఏకైక లక్ష్యంగా పనిచేసి అందరి మన్ననలు పొందారన్నారు. ప్రతీ ఒక్కరూ దేశంకోసం పేదప్రజలకోసం పాటుపడిన మహానుభావులను ఎప్పటికీ మరచిపోకుండా గుర్తుంచుకొని వారి అడుగుజాడల్లో నడవాలన్నారు. ప్రతీఒక్కరూ దేశంకోసం పేదప్రజలకోసం పాటుపడిన మహానుభావులను ఎప్పటికీ మరచిపోకుండా గుర్తుంచుకొని వారి అడుగుజాడల్లో నడవాలన్నారు. విభేదాల్లో లేకుండా కలుపుకుని సమాజ, దేశాభివృద్ధికి పాటుపడాలన్నారు. భావితరాలకు మంచి భవిష్యత్తు ఇచ్చేందుకు అందరూ కృషిచేయాలని మాగంటిబాబు అన్నారు. పదవి ఉన్నా లేకపోయినా ప్రజల అభిమానంతో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు సేవలు అందిస్తున్నామని మాగంటి బాబు తెలిపారు. ప్రజలకు సేవచేయండంలో ఎంతో తృప్తి సంతోషం ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అకుంఠిత దీక్షతో పట్టిసీమను పూర్తిచేసి సుమారు 13 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంవలన జిల్లా సస్యశ్యామలం అయ్యిందని ఆయన తెలిపారు. భగర్భజలాలు పెంచేందుకు రైతులు ఫామ్ పాండ్స్ విరివిగా త్రవ్వాలని భూగర్భజలాలు పెరగడంవలన జిల్లాలో సాగు, త్రాగునీటికి ఇబ్బందిలేకుండా ఉంటుందని మాగంటి బాబు అన్నారు. బావిశెట్టివారి పేటలోని కమ్యూనిటీ హాలుపై అంతస్థు నిర్మాణం మధ్యలో నిలిచిపోవడం గమనించిన మాగంటి బాబు అంతస్థు పూర్తికావడానిక అవసరమైన నిధులు తాను అందజేస్తానని అందుకు సంబంధించిన అంచనాలు రూపొందించాలని తెలిపారు. ఏలూరు ఎంమ్మెల్యే బడేటి బుజ్జి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు డా॥ గౌతులచ్చన్న జయంతి వేడుకలు ప్రతీ సంవత్సరం నిర్వహించి వారు చేసిన సేవలు కృషి ప్రతీఒక్కరూ తెలుసుకునేలా కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. పదవి ముఖ్యం కాదని ప్రజాసేవయే పరమావధిగా ప్రతీఒక్కరూ పనిచేయాలన్నారు. దేశంకోసం, అందరి ఆచారాలు, ఆలోచనలు ఒక్కటేనని కులాలు గురించి పోట్లాడకుండా ఐక్యతను అచరణలో చూపించాలని రాము సూర్యారావు అన్నారు. డా॥ గౌతులచ్చన్న పేరున నిధులు సేకరించి పేదలకు, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు, అనారోగ్యంతో బాధపడుతన్నవారికి సహాయ సహకారాలు అందించా లని కోరారు. నగరమేయరు షేక నూర్జహాన్ మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లాలో యంపి మాగంటి బాబు, ఎమ్మెల్యే బడేటి బుజ్జి, ఇతర ప్రజాప్రతినిధులు ఎంతో ఐకమత్యంతో ఉండటంవల్లనే ఏలూరు నగరాన్ని ఎంతో అభివృద్ధి చేసుకోగలిగామని తెలిపారు. ఐకమత్యంతో ఉంటే ఏదైనా సాధించవచ్చని ప్రతీ ఒక్కరూ కలిసకట్టుగా ఉండి అభివృద్ధి కార్యక్రమాలు మరింత చేపట్టేందుకు సహకరించాలని ఆమె కోరారు. ముందుగా బావిశెట్టివారి పేటలో డా॥ గౌతులచ్చన్న విగ్రహానికి యంపి మాగంటి బాబు, ఎమ్మెల్యే బడేటి బుజ్జి, ఎమ్మెల్సీ రామసూర్యారావు, మేయరు షేక్‌నూర్జహాన్, కో ఆప్షన్ సభ్యులు యస్‌యంఆర్ పెదబాబు తదితరులు దుశ్శాలువా, పూలమాలల తో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయకు నాయుడు పోతురాజు, కార్పొరేటర్లు పార్థసారధి తదితరులు పాల్గొన్నారు.



అమృత వాక్కులు

- భగవద్భక్తి పుస్తకాలు చదవడం వల్ల రాదు. చదివి ఎవరూ పారమార్థికులు కాలేరు. అందులో చెప్పబడిన ధర్మాలు ఆచరిస్తే సార్థకత.
- భగవత్సాక్షాత్కారానికి మనస్సును పూర్తిగా స్వాధీన పరచుకోవాలి. యోగి మనస్సుకు లొంగకుండా, మనస్సునే ఎల్లప్పుడూ తన స్వాధీనంలో ఉంచుకోవాలి.

సూర్య ఆరాధన

భక్తిమార్గమకు, భగవత్‌మోక్ష ప్రాప్తికి నిలయం

పండరీపూర్ పుణ్యక్షేత్రం

- కలియుగ వైకుంఠమే నేటి పండరిపూర్ పుణ్య క్షేత్రం.....
- భగవంతుడికి,భక్తుడికి అనుసంధానంగా నిలిచిన పండరీనాథ్ ఆలయం....
- పుండరీకుడు భక్తుడిని ప్రసన్నం చేసుకోడానికి స్వయంగా ఇటుకమీద ఏక శిలాగా మారిన పాండురంగ భగవాన్....

అది మహారాష్ట్ర షోలాపూర్‌లోని "పండరీపూర్" పుణ్య క్షేత్రంకు అధ్యాత్మిక ప్రపంచంలో ఎంతో విశిష్టమైన స్థానం భక్తుల్లో ఉంది. ఈ పుణ్య క్షేత్రం పేరు తెలియనివారు ఈ దేశంలో లేరు. ఏందుకంటే, సాక్షాత్తూ ఈ పుణ్య క్షేత్రం నాటినుంచి నేటివరకుకూడ నిత్యం విఠలా....విఠలా....అనే నామస్మరణతో విరాజిల్లుతూ, అధ్యాత్మిక చింతనకు, భక్తి,భగవత్,మోక్ష ప్రాప్తికి ప్రధాన కేంద్రంగా భాసిల్లుతుంది. దేశంలోని మధుర,ద్వారక,బృందవనంవంటి పుణ్య క్షేత్రాలకు ఉన్న విశిష్టత, ఇక్కడి ఈ పుణ్య క్షేత్రానికి ఉండడం ఎంతో గమనార్హం. ఈ పవిత్ర పుణ్య క్షేత్రంకు అనుకునే అక్షరాల అర్థా చంద్రకారం రూపంలో ప్రవహించే చంద్రభాగ్ నది నిత్యం ప్రవహిస్తుంది. దేశంలోని అన్ని నదుల్లోకెల్లా చంద్రుని ఆకారంలో దర్శనం ఇచ్చే నదుల్లో కేవలం ఇక్కడి చంద్రభాగ్ నది ఒక్కటే కావడం ఎంతో విశేషం. అయినప్పటికి ఈ పుణ్య క్షేత్రానికి అనుకునే చంద్రభాగ్ నది ప్రవహించేందుకు దాని వెనుకకూడ ఎంతో కథ దాగే ఉందని చెబుతారు పూర్వికులు. ఈ నదికి తుఫాను వచ్చినప్పటికి, ఆనాటినుంచి నేటివరకుకూడ ఇక్కడి పురాతన ఆలయం నేటికి చెక్కు చెదరకుండ యధావిధిగానే భక్తులకు నిత్యం దర్శనం ఇస్తోంది. ఇక్కడి పుణ్య క్షేత్రంలో స్వయంగా శ్రీ మహా విష్ణువుయే విఠలేశ్వరుడిరూపంలో ఇటుకమీద ఏకశిలా రూపంలో కొలువై ఉంటూ నిత్యం భక్తులకు దర్శనం ఇస్తున్నాడు. ఇక్కడ గమనించవల్సిన విషయం ఏమిటంటే, ద్వాపర యుగంలో స్వయంగా శ్రీకృష్ణుడు ద్వారకా,మధుర,బృందావనంలో అందరితోకల్సి తిరిగినట్లే, కలియుగంలోకూడ స్వయంగా శ్రీ మహా విష్ణువు భగవానుడే, విఠలేశ్వరుడి రూపంలో పండరీపూర్ పుణ్య క్షేత్రంలోని భక్తులతో కల్సి తిరగడం,తినడం, ఆటాడుకోవడం ఎంతో గమనార్హం. పాశ్చాత్య సంస్కృతి శృతిమించిపోతున్న తరుణంలోకూడ, నాటినుంచి నేటివరకుకూడ ఆ పుణ్య క్షేత్రం నిత్యం విఠలా....విఠలా....విఠలా....అనే నామస్మరణతో నిండిపోయి ఆధ్యాత్మిక శోభతో,భక్తికి,ముక్తికి, భజన ,కీర్తనలతో నిత్యం శోభిల్లడం ఎంతో గమనార్హం. ఆనాడు ఎంతో మంది పేరు,ప్రఖ్యాతులు గడించిన సంత్ మహాత్ములకు జన్మనిచ్చిందికూడ ఈ పుణ్య క్షేత్రమే కావడం ఎంతో విశేషం. ఈ ఆలయ ప్రాంగణంలో ఎన్నో సాధు,సంతువులకు సంబంధించిన ఆశ్రమాలు (మఠాలు)సైతం నేటికి దర్శనమిస్తుంటాయి. సుదూర ప్రాంతాలనుంచి వచ్చే భక్తులకు ఇక్కడి మఠాలవారు తగిన ఆశ్రయం కల్పించి, వారికి అధ్యాత్మిక చింతన,భక్తి,భజన,కీర్తనలు, పండరిపూర్ పుణ్య క్షేత్రం మహిమల గురించి వారికి జ్ఞానోపదేశం చేస్తారు. అందుకే ఈ పుణ్య క్షేత్రం సాక్షాత్తూ భగవత్ ప్రాప్తికి, మోక్ష ప్రాప్తికి నిలయంగా భాసిల్లుతుంది. పండరిపూర్ పుణ్య క్షేత్రం మహిమలు తెలియవారంటూ ఉండరు. సాక్షాత్తూ ఆనాడు స్వయంగా శ్రీ మహావిష్ణువు భగవానుడినే అనుక్షణం స్మరిస్తూ,భజనలు, కీర్తనలతో కాలం గడుపుతున్న "పుండరీకుడు" అనే భక్తుడి అధ్యాత్మిక శక్తికి,భక్తికి మెచ్చి, తన భక్తుడికి దర్శనం ఇచ్చేందుకు స్వయంగా విఠలేశ్వరుడిరూపంలో వైకుంఠం వదిలివచ్చిన పుణ్యక్షేత్రం "పండరీపూర్" కావడం ఎంతో విశేషం. అయితే "పుండరీకుడు" ఓవైపు భగవంతుడిని మనస్సులో స్మరిస్తూనే, మరోవైపు తల్లి దండ్రుల సేవలో మునిగిపోవడంతో, స్వయంగా వైకుంఠంను వదిలి తన భక్తుడైన పుండరీకుడికి చెంతకే విఠలేశ్వరుడువచ్చి, స్వయంగా ఒకసారి తనవైపు మళ్ళిచూడమని పుండరీకుడిని తెలిపాడు. అందుకు పొరపాటున పుండరీకుడు, విఠలేశ్వరుడివైపు చూడకుండ,తాను తల్లిదండ్రుల సేవలో మునిగిఉన్నాను, అప్పటివరకు కాస్త ఈ ఇటుకమీద ఉండు అంటూ తన చేతిలోనుంచి ఓ ఇటుకను బయటికి బలంగా విసిరాడు. దీంతో ఏక్కడైతే ఈ ఇటు ఆగిపోయిందో, ఆ ప్రాంతంలోనే "భగవాన్ విఠలేశ్వరుడు " నేటికి కొలువై భక్తులకు దర్శనం ఇస్తున్నారు. ఇలాంటి అపురూపమైన దృశ్యం దేశంలోని ఏ పుణ్య క్షేత్రాల్లోను



ఉండదం ఎంతో అరుదు. అందుకే ఈ పుణ్య క్షేత్రం ఆనాటినుంచి నేటివరకు ఎంతో పేరు,ప్రఖ్యాతులు గడించింది. ఏందుకంటారా ఇక్కడి పుణ్య క్షేత్రం సాక్షాత్తూ ఓ సామాన్య భక్తుడు తన భక్తిమార్గంద్వారా ఏకంగా మహా విష్ణువు భగవానుడిని భూలోకానికి రప్పించిన గొప్ప పుణ్య క్షేత్రం ఇది. ఏవరైతే ఆధ్యాత్మిక చింతనకోసం, భగవత్ ప్రాప్తికోసం,మోక్ష మార్గంకోసం పఠిస్తారో, ఆలాంటి వారికి ఈ పుణ్యక్షేత్రం ఎంతో జ్ఞానోదయాన్ని ప్రసాదిస్తుంది. ప్రధానంగా ఇక్కడి పుణ్య క్షేత్రం ఆలయ ముఖ ద్వారానికి వెనుకవైపున చంద్రభాగ్ నది ఉండడంతో పౌర్ణమి రాత్రి పూట చంద్రుడి ప్రతిబింబం శ్రీ విఠలేశ్వరుడి ఆలయాన్ని పెద్ద వెలుగుతో చూడముచ్చటగా ఎంతో దేదీవ్యమానంగా ఆలయ గోపురం శోభిల్లుతుంది. పురాణ గాథల్లో మహారాష్ట్ర షోలాపూర్ జిల్లాలోని పండరిపూర్ పుణ్య క్షేత్రం సంతు మహాత్ములకు నిలయంగా ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇక్కడి పుణ్య క్షేత్ర ప్రత్యేకత ఏమిటంటే, ఓ సామాన్య భక్తుడు అనుక్షణం విఠలేశ్వరుని నామస్మరణతో,భజన కీర్తనల్లోనే పూర్తిగా లీనమైపోవడంతో,అతని భక్తికి మెచ్చి విఠలేశ్వరుడే స్వయంగా వైకుంఠం వదిలి,భూలోకానికివచ్చి ఇటుకమీదే ఏక శిలాగా మారిపోవడంతో ఈ పుణ్యక్షేత్రం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ పుణ్య క్షేత్రం కుల,వర్గ,జాతులకు అతీతంగా భగవంతుడి ధ్యానంలో,స్మరణలో లీనమయ్యేందుకు ఎంతో దోహదం చేస్తోంది. ఈ క్షేత్రంలో ఎన్నో మఠాలు దర్శనమిస్తాయి. భక్తిమార్గంలో నడిచేవారికి కుల,జాతి,వర్గ,వర్ణాలు దీనిముందు తలవంచకతప్పదు. ఏ భక్తుడైతే తనను ఎంతో గాఢంగా స్మరిస్తాడో, కీర్తిస్తాడో, ఆ భక్తుడి కులం,జాతి,వర్ణంతో నిమిత్తం లేకుండ, విఠలేశ్వరుడు వెంటనే వారి చెంతకుచేరి,ఆ భక్తుడికి మోక్ష మార్గం ప్రసాదించే పుణ్య క్షేత్రాల్లో పండరిపూర్ క్షేత్రం ఎంతో ప్రత్యేకతను చాటుకుంది. ఇక్కడ గమనించవల్సిన విషయం ఏమిటంటే "భగవంతుడికి-భక్తుడికి అనుసంధానమైన పుణ్య క్షేత్రాల్లో సాక్షాత్తూ పండరిపూర్ పుణ్యక్షేత్రంకు అంతటి విశిష్టతను సంపాదించుకుంది. పండరిపూర్ పుణ్య క్షేత్రం పేరు వింటేనే దేశ,విదేశాల్లోని హిందూ భక్తుల్లో ఠక్కున శ్రీ పాండురంగ,రుక్మిణిల పుణ్యక్షేత్రంతోపాటు పుండరీకుడు,నామ్‌దేవ్,భక్త తుకారాం,సక్కుబాయి వంటి మరెందరో మహాత్ముల పేర్లు కూడ వినవస్తోంది. ఈ ఆలయంకు ఎంతో ఘనమైన చరిత్రతోపాటు ఎంతో మహాత్యం కల్గిన దేవాలయంగా, శతాబ్దాలుగా భక్తుల ఆదరణను చూరగొంటుంది. ఈ ఆలయం ప్రధాన మార్గంలోకి వెళ్ళేందుకు అన్ని దారులనుంచి చిన్నపాటి గల్లీలు దర్శనమిస్తుంటాయి. అంతేగాక ఈ ఆలయంకు సమీపంలోనే భీమా నది ప్రవహిస్తుంటుంది. ఈ భీమా నది తీరంలోనే విఠలేశ్వరుడిని తన భక్తి,నామస్మరణతో పండరిపూర్‌కు రప్పించిన భక్తుడు "పుండరీకుడి" ఆలయంకూడ ఎంతో చూడముచ్చటగా దర్శనమిస్తుంటుంది. వాస్తవానికి భీమా నదికూడ గోళ చంద్రాకార ఆకారంలో నది ప్రవహిస్తుండంతో, ఈ నది ప్రవహిస్తున్న దృశ్యం భక్తులందరిని ఎంతో ఆశ్చర్యంలో పడేస్తుంది. ఈ నది చంద్రాకారంలో ఉండడంతోనే, దీన్ని "చంద్రభాగ్" అనికూడ పిలుస్తుంటారు. నాటినుంచి నేటివరకుకూడ పండరిపూర్ పుణ్య క్షేత్రానికి విచ్చేసే భక్తులు ముందుగా భీమా నది (చంద్ర భాగ్ నదిలో) స్నానాదికాలు పూర్తి చేసిన తర్వాతనే ముందుగా అక్కడేవున్న పుండరీకుడి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాతనే, భక్తులందరు విఠలేశ్వరుడిని,రుక్మిణి మాతలను దర్శించుకోవడం తరతరాలుగా వస్తున్న ఆచారం. ఆనాటినుంచి నేటివరకుకూడ ఏ భక్తులైతే పాండురంగ, రుక్మిణిల దర్శనంకోసం ఆలయానికి విచ్చేస్తారో వారంతా ఈ పూజా విధానాన్ని పాటిస్తుండడం ఎంతో గమనార్హం. ఆలయ మహాద్వారం వద్ద గరుడ స్తంభం మెట్లు ఉండడంతో, భక్తులు అక్కడ మ్రొక్కుతూ,ఆనందోత్సవంతో నాట్యంచేస్తూ, భజనలు చేస్తూ, కీర్తనలు పాడుతూ భక్తి తన్మయత్వంలో మునిగిపోతారు. ఆలయ గర్భ గుడివద్దకు వచ్చిన భక్తులందరు తమ నుదుటిని నేలకు తాకించి, ఎంతో భక్తిభావంతో శ్రీ పాండురంగ,రుక్మిణి మాతలతో పాటు గణేశుడు, హనుమాన్ మరేన్నో దేవుళ్ళను సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు.

ఆలయ ప్రత్యేకతలు..... శ్రీ పాండురంగ,రుక్మిణిల మందిరంలోకి అడుగుపెట్టేందుకు ముందు ఆలయ ప్రాంగణంచుట్టూ మూడు ద్వారాలు కొలువై ఉన్నాయి. వాటిలో మొదటి ద్వారానికి "నామ్‌దేవ్ దర్వాజా", రెండవ ద్వారానికి "పురుషోంకి వారి దర్వాజా"(కతార్)ద్వారం,మూడవ ద్వారానికి "ఛోటా దర్వాజా" (చిన్న దర్వాజా) ద్వారాలు ఉన్నాయి. ఈ మూడు ద్వారాలతోపాటు అదనంగా దక్షిణ ద్వారం,పశ్చిమ ద్వారంకూడ వేర్వేరుగా ఉండడం ఎంతో గమనార్హం. ఉత్తర దిశన "శ్రీరుక్మిణి మాతా ద్వారం"తోపాటు గాలియారే కా ద్వారంకూడ కనిపిస్తోంది. వాస్తవానికి ఇక్కడి ఆలయంలోనున్న పాండురంగడు విగ్రహంను ఏవరు నిర్మించారో, ఏవరు ప్రతిష్టించారో దీనికి సంబంధించిన ఏలాంటి ఆధారాలు నేటికి లభించలేదు. ఇతిహాసాల్లోకూడ ఈ ఆలయంకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించలేకపోయింది. ఆలయ మహాద్వారం ముందు సంత్ చౌక మేళా సమాధి ప్రత్యేకంగా కొలువై ఉంది. భక్తులందరు ముందుగా ఇక్కడ దర్శనం చేసుకునే, ఆలయ గర్భగుడిలోకి ప్రవేశిస్తారు. వాస్తవానికి అప్పట్లో ఫల్టన్ రియాసత్‌కు చెందిన నరేష్ మల్లోజీరావు నింబాల్‌కర్‌జీయే ఈ సమాధిని జీర్ణోద్ధరణ గావించి, సమాధిమీద ప్రత్యేకంగా గొడుగును అమర్చినట్లు ఇక్కడి స్థానిక భక్తులు పేర్కొంటారు. ఇక్కడి సమాధి ప్రత్యేకత ఏమిటంటే, ఈ సమాధివద్ద నిత్యం పూజలు నిర్వహించేదిమాత్రం దళిత వర్గానికి చెందిన వ్యక్తియే పూజారిగా వ్యవహారించడం ఎంతో గమనార్హం. విఠలేశ్వరుడిని దర్శనం చేసుకునే యాత్రలో ప్రత్యేకంగా నామ్‌దేవ్ జ్ఞాపకార్థం కొన్ని మెట్లు కూడ నేటికి దర్శనం ఇస్తుంటాయి. రెండు శిలాల నిమిత్తం గోళాకారంలోప్రత్యేకంగా స్తంభాలద్వారా మంటపాలను నిర్మించారు. ఆలయ ముఖ ద్వారానికి కుడివైపున పెద్ద వట వృక్షం దర్శనం ఇస్తుంది. ఈ ఆలయ సమీపంలోనే 33కోట్ల దేవతలు కొలువైన మందిరంకూడ ఇక్కడ ఉండడం ఎంతో గమనార్హం. గణపతి ఆలయంనుంచి కిందికి దిగుతుండగా, అక్కడ ఫర్షియా సంస్కృతితో ప్రత్యేకంగా ఓ చౌక్‌ను నిర్మించారు. ఈ చౌక్ పూర్వి పశ్చిమ,దక్షిణ్‌ఉత్తర్ భాగంలో నిర్మించారు. దీనిపైన కట్టెలతో ప్రత్యేకంగా మండపం కొలువై ఉంది. దీని కుడి వైపున కన్హోబా హరిదాస్‌జీ సమాధినికూడ మండపంవద్ద నిక్షిప్తమై ఉంది. ఏప్పుడైతే ఆలయానికి అధికంగా భక్తులు తరలివచ్చినపుడు,ఆలయ నిర్వాహకులు హాథి దర్వాజాద్వారా ఆలయ గర్భగుడిలోకి పూజారులు ప్రవేశించి, స్వామివారికి నైవేద్యం సమర్పించడం అనవాయితీగా వస్తోంది. ఇక్కడేనున్న కమాన్‌నుంచే ఆలయ గర్భగుడిలోకి ప్రవేశించేందుకు తగిన మార్గం ఉంది. మొత్తానికి నడుము భాగానికి రెండు చేతులు ఉంచి,ఇటుకమీదే పాండురంగ విఠలేశ్వరుడు, అనుక్షణం భక్తులను రక్షించేందుకు ఏకశిలాగా మారి నిత్యం భక్తుల కష్టాలను తీర్చడం ఇక్కడి ఆలయ ప్రత్యేకతలు. కృష్ణ శిలా రూపంలో నిర్మితమైన విఠలేశ్వరుడి విగ్రహం తలభాగంమీద ధరించిన కిరిటం గురించి కొందరు భక్తులు దీన్ని ఈ విగ్రహాన్ని శివ లింగంగా,పరబ్రహ్మ లింగంగాకూడ ఊహించుకంటారు. విఠలేశ్వరుడి చెవులకు మకర్ కుండళ్లు భుజంవరకు వ్యాపించి ఉండడం, మెడ భాగంలో కౌస్తుభ్ దండకూడ ఎంతో శోభాయమానంగా భక్తులకు ఎంతో ఆకట్టుకుంటుంది.స్వామివారి ఏదమీద వత్సలంఛన్‌కూడ కొలువై ఉంది. నడుముకు ప్రత్యేక పట్టీలు,కుడి చేతిలో శంఖం,ఏడమ చేతిలో గులాబి పూలు ఉంటాయి,ఈ వేషాధారణల్లో కొలువై ఉన్నందున,భక్తులుసైతం విఠలేశ్వరుడి ప్రతిరూపంగా ఠక్కున గుర్తుపట్టేందుకు తగిన వీలు కలుగుతుంది.

ఆలయంలో నిత్య ప్రత్యేక పూజలు.....

ప్రతి రోజు ఉదయం 5.00 గంటలకే స్వామివారిని నిద్రనుంచి లేపి,స్నానాదికాలు చేసిన తర్వాత కాకహా హారతి,గంధం మాలవేయడం,ధూప,దీపాలు,గోమాత పాలతో తయారు చేయబడిన నేయ్యితో సామూహిక హారతి కార్యక్రమం జరుగుతుంది. వెన్నతో ప్రత్యేకంగా నైవేధ్యంను స్వామివారికి సమర్పిస్తారు. అనంతరం పుష్పాభిషేకం చేస్తారు. పంచామృతం పూజ,ముఖానికి గోవు వెన్నను పూస్తారు. మధ్యాహ్నం స్వామివారికి పాదపూజ,పంచ పదార్థాలతో నైవేద్యం సమర్పణ తదితర పూజా కార్యక్రమాలు జరుగుతుంటాయి. ప్రతి ఏటా ఆషాడం,కార్తిక మాసాల్లో భక్తులు కాలిబాటనే సుదూర ప్రాంతాలనుంచి విఠలేశ్వరుడి నామస్మరణ చేస్తూ పండరిపూర్ పుణ్య క్షేత్రానికి చేరుకుంటారు. ఈ సమయంలో పండరిపూర్ పరిసరాలు నిత్యం విఠలేశ్వరుడి నామస్మరణతో మేళా,తాళాలు,మృదంగంతో దద్దరిల్లిపోతుంది. ఇక్కడి పుణ్య క్షేత్రంలో నేటికి సాక్షాత్తూ 33కోట్ల దేవతలు, ఈ పుణ్య క్షేత్రంలోనే మొక్కలు,చెట్లరూపంలో కొలువైనట్లు ఇక్కడి పుస్తకాల్లో లిఖితమై ఉన్నాయి. ఉత్తర భాగంలో మధుర,బృందావన్,పశ్చిమ భాగంలో ఈ పుణ్య క్షేత్రం ప్రాచీన కాలంనుంచే ఎంతో పేరు,ప్రసిద్ధి గాంచింది. నామ్‌దేవ్‌లోఉన్న భక్తికి విఠలేశ్వరుడు ఎంతో ప్రసన్నుడై,ఏకంగా అతనితో భోజనం చేయడం ఎంతో గమనార్హం. సంత్ జానాబాయితోకల్సి రోళ్లు (చక్కి) నూరినారు. అదేవిధంగా దామాజీపంత్‌ను రక్షించేందుకు స్వయంగా ఓ సేవకుడి అవతారం ఏత్తి రాజ దర్బార్‌కు వెళ్ళారు. ఇంతటి పరమ పవిత్రమైన పుణ్య క్షేత్రం దేశంలోనే ఏక్కడ లేదని అధ్యాత్మిక నిపుణులే బాహాటంగా పేర్కొంటారు.

పండర్‌పూర్ పుణ్య క్షేత్రం మహిమ..... నిరంతరం భజన కీర్తనలు,నామస్మరణలోనే లీనమైన పుండరీకుడు భక్తుడి భక్తికి మెచ్చుకున్న శ్రీవిష్ణు భగవానుడు, వైకుంఠంను వదిలిపెట్టి, పుండరీకుడికి స్వయంగా దర్శనం ఇచ్చేందుకువచ్చి,ఇటుకమీద ఏక శిలాగా మారి పాండురంగ భగవానుడు ఇక్కడే కొలువై భక్తుడికి అనుసంధానంగా నిలిచిన ఆలయాల్లోనే ఈ ఆలయం ఎంతో ప్రత్యేకతను సంతరించుకుంది. ఇక్కడి పాండురంగ స్వామివారు ఆనాడు స్వయంగా భక్తులతోకల్సి సహా పంక్తి భోజనం చేయడం,ఆటాడుకోవడం, కల్సి తిరగడంవంటి ప్రధాన ఘట్టాలు పాండురంగ స్వామివారి లీలలు చరిత్రకు ప్రధాన సాక్ష్యాలుగా నేటికి భక్తులు నమ్ముతారు. అందుకే ఇక్కడి పాండురంగ స్వామివారి లీలలను అప్పట్లో భక్తులు స్వయంగా తిలకించారంటే , ఇక్కడి ఆలయానికి ఎంతటి శక్తి ఉందో అర్థం చేసుకోవచ్చు. పాండురంగ భగవానుడి ప్రత్యక్ష లీలల్లో ఏలాంటి కట్టుకథలు అసలు ఉండవు. ఈ పుణ్య క్షేత్రంలోనే ఒక రోజున శివ, పార్వతులు పంచమి రోజున వరుణుడిని కలిసేందుకు కైలాసంనుంచి బయలుదేరారు. మార్గమధ్యలో పార్వతి దేవికి దాహం వేసింది. అప్పుడు శివుడు దాహం తీర్చేందుకు తన చేతిలోనున్న త్రిశూల్ భూమిమీద రంధ్రం వేయడంతో,వెంటనే పాతాళం నుంచి జలాన్ని భూమిమీదకు తీసుకురావడంతో, ఆ జలాన్ని పార్వతి దేవి సేవించి, తన దప్పికను తీర్చుకుందని పురాణాల్లో పేర్కొనబడింది. అందుకే ఈ జలానికి భోగవతి జలంగా పేర్కొంటారు. పార్వతి మాత తాగిన జలమే నేడు "లోహ దండ్" తీర్థంగా పేర్కొంటారు. నేటికి పండరిపూర్ మందిరం ఏదురుగా భక్తులకు కనబడేది ఆ జలమే కావడం గొప్ప విశేషం. నేటికి భక్తులు ఆ నీటిలో స్నానం చేస్తుంటారు. ఆనాడు గౌతమ ఋషి శాపంవల్ల ఇంద్రుడి శరీరం అంతా మచ్చలతో నిండిపోయింది. దీంతో ఇంద్రుడు తన శరీరంలోనున్న మచ్చలనుంచి విముక్తి పొందేందుకు మహా విష్ణువు భగవానుడిని ఆశ్రయించాడు. గౌతమ ఋషిచేత శాపగ్రస్తుడైన ఇంద్రుడు జరిగిన విషయాన్ని శ్రీ విష్ణువు భగవానుడికి మొరపెట్టుకున్నాడు. అందుకు విష్ణు భగవానుడు ఓ ఇనుప కడ్డీని ఇంద్రుడికి ఇచ్చి, ఏ పుణ్య క్షేత్రంలో అయితే, ఈ ఇనుప కడ్డీ నీటిమీద మునగకుండ తేలాడుతుందో, ఆ జలంలో స్నానంచేస్తే, శరీరంలోనున్న మచ్చలన్ని మాయం అవుతాయని తెలిపారు. అందుకు ఇంద్రుడు ఇనుప కడ్డీ తీసుకుని భూలోకంలోని పలు పుణ్య క్షేత్రాలను సందర్శిస్తూ, చివరగా పండరిపూర్‌లోనున్న ప్రాంతంలో గతంలో పార్వతిదేవి దప్పికను తీర్చిన జలంలో ఇంద్రుడు తనవద్దనున్న ఇనుప కడ్డీని ఆ జలంలో వేశాడు. ఒక్కసారిగా ఆ ఇనుప కడ్డీ నీటిమీద తేలియాడింది. దీంతో ఇంద్రుడు వెంటనే ఆ జలంలో స్నానం చేయడంతో,తన శరీరంలోనున్న మచ్చలన్ని మాయం అయి,పూర్వ రూపం వచ్చింది. వెంటనే ఇంద్రుడు వైకుంఠానికివెళ్ళి విష్ణువు భగవానుడిని దర్శించుకుని ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసుకున్నాడని పురాణాల్లో పేర్కొనబడింది. ఈ జలంలో ఇనుప కడ్డీ వేయడంవల్లనే, ఈ ప్రాంతానికి "లోహ దండ్" అనే పేరువచ్చింది. సూర్య, చం ద్రులు, నక్షత్రాలు భూమిమీద ఉన్నంతవరకు లోహ దండం పేరుతో ఈ కొలను ప్రాచుర్యంలో ఉంటుందని శ్రీ విష్ణు భగవానుడు ప్రత్యేకంగా ఇంద్రుడికి వివరించి నట్లు కథనం ఉంది. ఇప్పటికి చాలా మంది భక్తులు శరీరంమీద ఏదైన మచ్చలు ఉంటే, ఇక్కడి జలంలో స్నానం చేయడం తరతరాలుగా వస్తున్న ఆచారం. ఇదిలా ఉండగా ఆనాడు శివ భగవానుడు ఈ ప్రాంతంలోనే త్రిపురాసురుడనే రాక్షసుడిని ఇక్కడే వధించి విజయాన్ని పొందారు. అప్పట్లో రాక్షసుడిని సంహరించేటపుడు శివు డి శరీరంనుంచి బయటికివచ్చిన చెమటయే, నేటి భీమా నదిగా పేర్కొనబడుతుంది. ఆ భీమా నది నీరుయే,లోహ దండ్‌లోకి చేరుకోవడం ఎంతో గమనార్హం.

కాల్యవన్ రాక్షసుడి వధ..... ద్వాపర యుగంలో ముచుకుందుడు అనే రాజు దేవతలకు, రాక్షసులకు జరిగిన యుద్ధంలో దేవతలకు తగిన సహాయం చేసినందుకు అప్పట్లో దేవతలు యుద్ధంలో విజయాన్ని సాధించారు. అప్పట్లో ముచుకుందుడు బాగా అలిసిపోవడంతో,నిద్రలోకి వెళ్ళేటపుడు దేవతలకు తనకు ఏవ్వరుకూడ నిద్ర భంగం కల్పించవద్దని, ఒకవేళ ఏవరైన తన నిద్రకు భంగం కలిగిస్తే, వారు భస్మం అవుతారని దేవతలకు తెలియజేసి, ముచుకుందుడు ఓ గుహలో నిద్రపోయాడు. అనుకోకుండ కాల్యవన్ అనే రాక్షసుడు శ్రీకృష్ణుడిని వధించేందుకు వెంటపడ్డాడు. అందుకు శ్రీకృష్ణుడు చాకచక్యంగా ముచుకుందుడు నిద్రపోతున్న గుహవైపువెళ్ళి, అతని శరీరంమీద తాను కప్పుకున్న వస్త్రాన్ని పైన కప్పి,మరోవైపు నిలబడ్డారు. అంతలోనే కోపంతో రగిలిపోయిన కాల్యవన్ రాక్షసుడు,పొరపాటున నిద్రపోతున్న ముచుకుందుడినే, శ్రీకృష్ణుడిగా భావించి, కోపంతో కాలితో తన్నాడు. తన నిద్రకు భంగం కలిగించిన కాల్యవన్ రాక్షసుడివైపు దృష్టి సారించడంతో, కాల్యవన్ రాక్షసుడు భస్మం అయ్యాడు.. వాస్తవానికి పుండరీకుడు గత జన్మలో ముచుకుందుడుగా అవతరించాడని,ప్రస్తుతం నాటి ముచుకుందుడే,నేటి పుండరీకుడు నామంతో భక్తుల ఆదరణను చూరగొంటున్నాడు. ఇదిలా ఉండగా పుండరికుడు పెరిగి పెద్ద వాడయి, సంసార జీవనాన్ని స్వీకరించి, కాశీ యాత్రకు భార్యతోకల్సి బయలుదేరాడు. కాశీ యాత్ర చేస్తుండగా, మార్గ మధ్యలో కుకుట్ మునీ ఆశ్రమం కనబడింది. కుకుట్‌మునీ తన తల్లిదండ్రులకు సేవలు అందిస్తున్న దృశ్యంను



తిలకించిన పుండరీకుడు చూసి ఎంతో ఆశ్చర్యపోయారు. గంగా, యమున, సరస్వతి ఈ ముగ్గురుకల్సి మునీ ఆశ్రమంవద్ద నీళ్లు చల్లుతుండడంచూసి,పుండరీకుడుకూడ వెంటనే లోహ దండ్‌లో వదిలిపెట్టిన తన తల్లిదండ్రులవద్దకు శరవేగంగావెళ్ళి, వారికి జరిగిన తప్పును వివరించి, తిరిగి తల్లిదండ్రులకు తగిన సేవలు అందించేందుకు సంకల్పం చేసుకున్నాడు. ధిండోరా వనంలోనున్న లోహ దండ్ తీర్థ స్థలం దగ్గరలోనే తన నివాసాన్ని ఏర్పాటు చేసుకుని నిత్యం అక్కడే వృద్ధాప్యంలోనున్న తన తల్లిదండ్రులకు సేవలు అందిస్తూనే, భగవంతుడి నామ స్మరణం చేస్తుండేవాడు. అందుకు శ్రీకృష్ణుడు అతని భక్తికి ప్రస న్నుడై ఓ రోజున ద్వారకానుంచి శ్రీకృష్ణుడు వచ్చినాడు, ఆ సమయంలో పుండరీకుడు తన తల్లిదండ్రుల సేవలో లీనమయ్యాడు. అప్పట్లో పుండరీకుడు పొరపాటున తనవద్దకు వచ్చింది శ్రీకృష్ణుడు అని తెలియక, ఓ ఇటుకను పడేసి, వాటిమీదే నిలబడమని శ్రీకృష్ణుడిని ఆదేశించాడు. కొంత సమయం తర్వాత తనవద్దకు వచ్చింది సాక్షాత్తూ శ్రీకృష్ణుడేఅని తెలుసుకుని, వెంటనే శ్రీకృష్ణుడి పాదాలమీద పడిపోయాడు. అందుకు భగవాన్ ప్రసన్నం అయి, నీకు ఏం కావాలో కోరుకోమని చెప్పగా, అందుకు పుండరీకుడు భగ వంతుడితో హే ప్రభు ! నువ్వు యుగ,యుగాలవరకు ద్వారకా నగరంను వదిలి భక్తులను ఉద్ధరించడానికి ఇక్కడే స్థిర పడి పోవాలని కోరుకున్నాడు. అందుకు శ్రీకృష్ణుడు పుండరీకుడికి ఇచ్చిన మాటకు కట్టుబడి, వెంటనే అతనికి తథాస్తు అంటూ వరం ఇచ్చాడు. భక్తుల మనో విశ్వాసాన్ని నిలబెట్టుకోడానికి స్వామివారు నడుముకు రెండు చేతులుపెట్టి,భక్తుల మనోఇష్టాలను పూర్తిచేస్తూ విఠలేశ్వరుడు రూపంలో శ్రీ మహా విష్ణువు భగవానుడే సాక్షాత్తూ పండరీపురం విఠలేశ్వరుడిగా కొలువై భక్తుల కోరిన కోర్కేలు తీర్చుతున్నా డంటే ఇందులో ఆశ్చర్యం పోవల్సిన అవసరం లేదు. ఈ లోకంలో యుగ,యుగాలవరకు ప్రపంచంలో భగవంతుడు భక్తులకోసం భక్తవత్సల్యగా, సత్యరూపుడిగా కొలువై ఉన్నాడు. భగవత్ భక్తుడిగా ద్వాపరా యుగంలో మధుర నగరంలో తన లీలలను,నేడు పండరీపూర్‌లోకూడ తన లీలలను ప్రదర్శిస్తూ, కలియుగంలోకూడ పండరీపూర్ పుణ్య క్షేత్రం నాటినుంచి నేటివరకుకూడ అధ్యాత్మికను భక్తులకు బోధిస్తూ, భక్తులను భక్తి తన్మయత్వంలో నిత్యం ముంచేత్తుండడంలో, అది కేవలం పండరీపూర్ పుణ్యక్షేత్రం కావడం ఎంతో గమనార్హం.

కలియుగ భూ వైకుంఠమే నేటి పండరిపూర్ పుణ్య క్షేత్రం.... పుండరీకుడు అనే భక్తుడిని ప్రసన్నం చేసుకునేందుకే స్వయంగా శ్రీ విష్ణు భగవానుడు వైకుంఠంను వదిలిపెట్టి,భూలోకానికివచ్చి, విఠలేశ్వరుడి అవతారం ఏత్తి ఏకంగా ఏక శిలాగా మారినందువల్లనే, ఈ పుణ్య క్షేత్రానికి భూ వైకుంఠంగా భక్తులు విశ్వసిస్తుంటారు. దేశంలోని ఏ పుణ్య క్షేత్రాల్లోలేని మహత్యం, కేవలం ఇక్కడి ఆలయంకు ఉండడం ఎంతో గమనార్హం. పుండరీకుడి భక్తుడికోసమే సాక్షాత్తూ శ్రీ మహావిష్ణువు భగవానుడు వైకుంఠాన్ని వదిలిపెట్టి, భూలోకానికివచ్చి, భక్తుల సన్నిధిలోనే సేదతీర్చుతున్నాడు.

గోగికార్ శ్రీనివాస్‌జీ, సిటీబ్యూరో.





ప్రభాస్ సరసన బాలీవుడ్ బ్యూటీ

యంగ్ రెబల్ స్టార్... ప్రభాస్ హీరోగా నాలుగు భాషల్లో భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న చిత్రం సాహో. ఈ చిత్రంలో ప్రభాస్ సరసన నటించే హీరోయిన్ ఎవరనే సస్పెన్స్ వీడింది. ప్రభాస్ సరసన బాలీవుడ్ బ్యూటీ శ్రద్ధాకపూర్ హీరోయిన్‌గా నటించే లక్కీ ఛాన్స్ కొట్టేసింది. హిందీలో ఆషికీ 2 చిత్రంతో అందరి మనసుల్లో సుస్థిర స్థానం సంపాదించుకొని... పలు సూపర్ హిట్ చిత్రాల్లో నటించిన శ్రద్ధా కపూర్ సాహో చిత్రంతో తెలుగు తెరకు పరిచయం కానుంది.
రన్ రాజా రన్ చిత్రంతో సూపర్ హిట్ అందించిన సుజీత్ సాహో చిత్రానికి దర్శకుడు. యువి క్రియేషన్స్ బ్యానర్లో వంశీ, ప్రమోద్ ఈ భారీ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ హై టెక్ యాక్షన్ డ్రామా చిత్రాన్ని ఏక కాలంలో తెలుగు, హిందీ, తమిళ భాషల్లో రూపొందించబోతున్నారు. ప్రముఖ నటీనటులు, సాంకేతిక నిపుణులు ఇందులో భాగం కానున్నారు. మైమరపించే యాక్షన్ సన్నివేశాలను అంతర్జాతీయ సాంకేతిక నిపుణుల పర్యవేక్షణ లో విదేశాల్లో చిత్రీకరిస్తున్నారు. బాలీవుడ్ టాప్ మ్యూజిక్ డైరెక్టర్స్ త్రయం శంకర్ -ఎహసాన్-లాయ్ ఈ చిత్రానికి సంగీతమందిస్తున్నారు. హిందీ లిరిక్స్ ను... అమితాబ్ భట్టాచార్య అందిస్తున్నారు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ మధి, ఆర్ట్ డైరెక్టర్ సాబు సిరిల్ లాంటి టాప్ టెక్నీషియన్స్ సాహో చిత్రానికి వర్క్ చేస్తుండడం విశేషం. ప్రేక్షకుల, అభిమానుల అంచనాలను అందుకునేలా ప్రభాస్ స్టైలిష్‌గా, ఓ కొత్త ఎనర్జీ తో కనిపించబోతున్నారు.

నాగచైతన్య చందూమొండేటి కాంబినేషన్‌లో సవ్యసాచి



నాగచైతన్య-మైత్రీ మూవీ మేకర్స్-చందు మొండేటి కాంబినేషన్‌లో సవ్యసాచి అక్కినేని నాగచైతన్య కథానాయ కుడిగా చందు మొండేటి దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తున్న ప్రొడక్షన్ నెం.4కు సవ్యసాచి అనే టైటిల్ ను నిర్ణయించారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కనున్న ఈ యాక్షన్ ఎంటర్ టైనర్ ప్రీలుక్ పోస్టర్ మరియు టైటిల్ ను నేడు విడుదల చేశారు.
ఈ సందర్భంగా చిత్ర నిర్మాతలు మాట్లాడుతూ.. చందు మొండేటి రాసిన సూపర్బ్ హీరో క్యారెక్టరైజేషన్ కు సవ్యసాచి అనేది యాప్ట్ టైటిల్. ప్రేమమ్ లాంటి సెన్సేషనల్ హిట్ అనంతరం అక్కినేని నాగచైతన్య-చందు మొండేటి కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో మంచి అంచనాలున్నాయి. హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్ టైనర్ గా సవ్యసాచి తెరకెక్కనుంది. ఆడియన్స్‌ను ఆశ్చర్యపరిచే స్థాయిలో సినిమా ఉంటుంది. సెప్టెంబర్‌లో రెగ్యులర్ షూటింగ్ మొదలవనున్న సినిమాకి సంబంధించిన పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తాం అన్నారు.

- ప్రేమమ్ లాంటి సెన్సేషనల్ హిట్ అనంతరం అక్కినేని నాగచైతన్య-చందు మొండేటి కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో మంచి అంచనాలున్నాయి.
- హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్ టైనర్‌గా సవ్యసాచి తెరకెక్కనుంది. ఆడియన్స్‌ను ఆశ్చర్య పరిచే స్థాయిలో సినిమా ఉంటుంది.
- సెప్టెంబర్‌లో రెగ్యులర్ షూటింగ్ మొదలవనున్న సినిమాకి సంబంధించిన పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తాం అన్నారు.

రెట్టింపు ఎనర్జీ తో రవితేజ టీజర్



యంగ్ ఇంటెలిజెంట్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో మాస్ మహరాజ్ హీరోగా దిల్ రాజు ప్రొడక్షన్‌లో నిర్మాత శిరీష్ సమర్పిస్తున్న చిత్రం 'రాజా ధి గ్రేట్'. ఈ చిత్ర టీజర్ ను ఇటీవలే విడుదల చేసారు యూనిట్. టీజర్ విడుదలైన ఒకే రోజులోనే మిలియన్స్ ఆఫ్ వ్యూస్ రావడం నిజంగా గ్రేట్ అనొచ్చు.. గ్రేట్ ఇమేజ్‌తో దూసుకుపోతున్న రవితేజ కెరీర్ ప్రస్తుతం యావరేజ్ స్థాయికి చేరుకుంది. ఈ తరుణం లో రాజా ది గ్రేట్ అంటూ మరోసారి తన ఎనర్జీని రెట్టింపు చేస్తూ, ఖచ్చితంగా హిట్ కొట్టాలనే కసితో ప్రేక్షకుల ముందుకు రానున్నాడని ఈ చిత్ర టీజర్ చూస్తే అర్ధమవుతోంది. 'ఐ యామ్ బ్లైండ్ బట్ ఐ యామ్ ట్రైన్డ్' అనే పవర్ ఫుల్ డైలాగ్ లోనే ఈ చిత్ర కాన్సెప్ట్ దాగుందని తెలుస్తోంది. ఈ ఒక్క డైలాగ్ చాలు మాస్ రాజ్ కెరీర్ మళ్లీ పుంజుకుంటుందని చెప్పడానికి, ఇదిలా ఉంటే... దర్శకుడు అనిల్ రావిపూడి టాలెంట్ చిత్ర టీజర్‌లోనే కనబడింది. ఇమేజ్ స్థాయిలో ఉన్న హీరో ను అంధుడిగా చూపించడం ప్రేక్షకులను మెప్పించడం లాంటివి ఇతనికి కత్తిమీద సాములాంటిదే అని చెప్పొచ్చు... ప్రకాష్ రాజ్, సంపత్, రాధిక ఇలా మోస్ట్ టాలెంటెడ్ నటీనటులు ఈ చిత్రం లో నటిస్తున్నారంటేనే దర్శకుడి కథలో ఎంత దమ్ముందో చెప్పకనే చెప్పేయొచ్చు... అల్రెడీ టాలెంటెడ్ డైరెక్టర్ గా పేరు తెచ్చుకున్న అనిల్ కు ఈ చిత్రం మరో ఛాలెంజింగ్ అవనుంది. పేరొందిన ప్రొడక్షన్‌లో ఇద్దరు ఎనర్జిటిక్ టాలెంటెడ్ పర్సన్స్ కలసి చేసిన చిత్రం ఏ రేంజ్ లో ఉంటుందో నని ఇటు ప్రేక్షకులు, అటు రవితేజ అభిమానులు ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు. బిగ్ కాస్ట్ అండ్ క్రూతో తెరకెక్కుతున్న ఈ చిత్రం సెప్టెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు రానుంది.

కె.ఎస్.రామారావు ప్రొడక్షన్ నెం.45 లో సాయిధరమ్‌తేజ్ లవ్ స్టోరీ



కె.ఎ స్.రామారావు ప్రొడక్షన్ నెం.45 లో సుప్రీమ్' హీరో సాయిధరమ్ తేజ్ హీరోగా ఎ.కరుణాకరన్ దర్శకత్వంలో హిట్ చిత్రాల నిర్మాణ సంస్థ క్రియేటివ్ కమర్షియల్స్ పతాకంపై నిర్మిస్తున్న ఈ భారీ చిత్రం పూజా కార్యక్రమాలు ఆగస్ట్ 16న హైదరాబాద్‌లోని ఫిలిం నగర్ కల్చరల్ సెంటర్‌లో జరుపుకుంది. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో హీరో సాయిధరమ్‌తేజ్, దర్శకుడు ఎ.కరుణాకరన్, సినిమాటోగ్రాఫర్ ఐ.ఆండ్రూ, మాటల రచయిత డార్లింగ్ స్వామి, ఆర్ట్ డైరె క్టర్ సాహి సురేష్, ఎడిటర్ ఎస్.ఆర్.శేఖర్, నిర్మాత కె.ఎస్.రామారావు పాల్గొ న్నారు. అనంతరం ఈయన మాట్లాడుతూ 'మా క్రియేటివ్ కమర్షియల్స్ బేనర్‌లో ఇది 45వ సినిమా. 16న ఉదయం 8.20 గంటలకు మా చిత్రం ప్రారంభోత్సవం జరిగింది. విజయదశమి రోజు నుండి ఈ చిత్రం షూటింగ్ ప్రారంభిస్తాము, డైలాగ్ రైటర్ డార్లింగ్ స్వామి మాటలు రాస్తున్నారు. ఆ కార్యక్రమాల్లో చాలా ఉత్సాహంగా పనిచేస్తున్నామని చెప్పడానికి మీ ముందుకు వచ్చాం. మా హీరో సాయిధరమ్ తేజ్‌తో సినిమా చెయ్యడం అంటే మా కుటుంబంలో ఒక యంగ్‌స్టర్‌తో చేస్తున్న ఫీలింగ్ నాకు వుంది. ఈ సినిమా ప్రారంభం కావడానికి సాయిధరమ్‌తేజ్ కృాఎషి ఎక్కువగా వుంది. ఇంతకుముందు మా బేనర్‌లో వాసు చిత్రాన్ని చేసిన కరు ణాకరన్‌గారు చెప్పిన సబ్జెక్ట్ తేజుకి నచ్చి ఈ సినిమా రామారావుగారైతే బాగా చేస్తా రని నన్ను పిలిచి మీ డైరెక్టర్‌గారితో మీరు మంచి సినిమా తియ్యండి అని మంచి స్క్రిప్ట్‌ని నాకు అందించినందుకు మా హీరో సాయిధరమ్‌తేజ్‌కి కృాఎతజ్ఞతలు తెలి యజేస్తున్నాను. అలాగే మా డైరెక్టర్‌గారు కళ్యాణ్‌బాబుతో చేసిన సినిమాలైనా, ఎవ రితో చేసిన సినిమాలైనా పవిత్రమైన ప్రేమ, సిన్సియర్ ప్రేమ వున్న మంచి సిని మాలు తీశారు. ఆయన తీసిన సినిమాలన్నీ మంచి ప్రేమతో నిండి వుంటాయి. అటువంటి మా కరుణాకరన్‌గారితో మళ్ళీ ఓ మంచి లవ్‌స్టోరీ, మ్యూజికల్ హిట్‌తో మీ ముందుకు వస్తున్నందుకు ఎంతో ధైర్యంగానూ, మరెంతో నమ్మకంగానూ వుంది. ఆల్రెడీ మ్యూజిక్ సిట్టింగ్స్ జరుగుతున్నాయి. డైరెక్టర్‌గారు ఇచ్చిన ఇన్‌స్పిరేషన్‌తో గోపీసుందర్‌గారు రెండు అద్భుతమైన ట్యూన్స్ చేశారు. మా డైరె క్టర్‌గారు చాలా మంచి సినిమా తీసి ఇస్తారన్న నమ్మకం నాకు వుంది. ఆయనకు కావాల్సినవన్నీ సమకూర్చే స్తోమత, దమ్ము, ధైర్యం వున్న ప్రొడ్యూసర్‌ని కాబట్టి నాకె లాంటి ప్రాబ్లమ్ లేదు. మా డైరెక్టర్‌గారికి చాలా ఇష్టమైన ఆండ్రూస్ ఈ సినిమాకి సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు. ఇక డైలాగ్ రైటర్ డార్లింగ్ స్వామితో కరుణాకరన్ చాలా సినిమా చేశారు. ఇంత మంచి టీమ్‌తో చేస్తున్న ఈ సినిమా మా బేనర్‌లో మరో సూపర్‌హిట్ మూవీ అవుతుందని ఆశిస్తున్నాను అన్నారు.
దర్శకుడు ఎ.కరుణాకరన్ మాట్లాడుతూ తేజుతో సినిమా చేస్తున్నందుకు చాలా ఎక్సైటెడ్‌గా వున్నాను. ఇది పూర్తిగా లవ్‌స్టోరీ. కలర్‌ఫుల్ రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్ టైన్‌మెంట్‌తో జాలీగా వుండే సినిమా ఇదని తెలిపారు. హీరో సాయిధరమ్‌తేజ్ మాట్లాడుతూ సంవత్సరం నుంచి రామారావుగారు, నేను ఒక ప్రాజెక్ట్ చేద్దామనుకుంటున్నాం. కరుణాకరన్‌గారి కథ నాకు రాసి పెట్టి వుందని నేను అనుకోలేదు. కానీ, అలా కుదిరింది. కరుణాకరన్‌గారు నాకు చిన్నప్పటి నుంచి తెలుసు. ఆల్ మోస్ట్ నాకు మరో మావయ్య. నేరేషన్ టైమ్‌లో ఈ కథ విని ఎంత ఎంజాయ్ చేసాను. మా యంగ్, డైనమిక్, ఎనర్జిటిక్ ప్రొడ్యూసర్ కె.ఎస్.రామారావుగారితో వర్క్ చేయడం చాలా ఆనందంగా వుంది. ఎన్నో గొప్ప సినిమాలు చేశారు. ఈయ నకు ఒక మంచి సినిమా ఇస్తామని కాన్ఫిడెంట్‌గా చెప్పగలను అన్నారు.

షాలిని ప్లాటినం డిస్క్ ఫంక్షన్

స్వర్ణ ప్రొడక్షన్స్ పతాకం పై ఆమోగ్ దేశపతి ,అర్చన ,శ్రేయవ్యాస్ హీరో హీరోయిన్ లు గా పార్సిల్ ఫేమ్ షెరాజ్ దర్శకత్వంలోలయన్ సాయి వెంకట్ సమర్పణలో పి. వి. సత్యనారాయణ నిర్మించిన హారర్ థ్రిల్లర్ మరియు లవ్ ఎంటర్ టైన్మెంట్ మూవీ చిత్రంషాలిని' ఇటీవల ఈ చిత్రం యొక్క పాటలు శివరంజని మ్యూజిక్ ద్వారా విడుదలై ప్రేక్షకుల నుండి మంచి స్పందన రావడం తో సోమవారం సాయంత్రం ప్రసాద్ లాబ్ లో ఈ చిత్రం ప్లాటినం డిస్క్ ని రంగ రంగ వైభవంగా చిత్ర యూనిట్ సభ్యులు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ అఫ్ కామర్స్ చైర్మన్ ప్రతాని రామకృాఎష్ణ గౌడ్,తెలంగాణ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సినీ నటి కవిత, నిర్మాత.. లయన్ సాయి వెంకట్, ప్రొడ్యూసర్ మోహన్ గౌడ్, సెన్సార్ బోర్డ్ మెంబర్ అట్లూరి రామకృాఎష్ణ తిరుమల తిరుపతి దేవస్థానం ఎ. వి. వి .సురేష్ మొదలగు వారు హాజరయ్యారు. ప్లాటినం డిస్క్ షీల్డ్ లను ప్రతాని రామకృాష్ణ గౌడ్, కవిత చేతులు మీదగా చిత్ర యూనిట్ సబ్యులకు అందచేశారు. సమర్పకుడు సాయి వెంకట్ మాట్లాడుతూ సెన్సార్ పూర్తి చేసుకున్న ఇందులో హార్రర్ ఎక్కువగా ఉండడంతో సెన్సార్ వాళ్ళు సర్టిఫికెట్ అన్నారు దాంతో మేము రీజనల్‌కు వెళ్ళాము అక్కడ జీవిత రాజశేఖర్‌గారు మాకు సహాయం అందించారు. ఇక ఈ చిత్ర పాటల విషయానికి వస్తే అల్రెడీ శివ రంజని మ్యూజిక్ ద్వారా విడుదలైన



పాటలు లక్షల వ్యుస్ ను పొందింది. టైటిల్ సాఫ్ట్ అయినా సినిమా మాత్రం భయపెడుతుంది. అన్నారు. దర్శకుడు షెరాజ్ మాట్లాడుతూ నిర్మాత సత్యనారాయణ తో ఇది నా రెండో సినిమా. ఈ కథ చెప్పిన వెంటనే ఒకే చెప్పారు . హర్రర్ ఇష్టపడే వారికి తప్పకుండా నచ్చుతుంది. డిఫరెంట్ మూవీ ప్రతి క్షణం ఉత్కంఠ కలిగిస్తుంది.



నెపోలియన్ ట్రైలర్‌ను లాంచ్ చేసిన సందీప్ కిషన్

ఆచార్య క్రియేషన్స్, ఆనంద్ రవి కాన్సెప్ట్ బ్యానర్స్‌పై రూపొందుతున్న చిత్రం 'నెపోలియన్'. ఆనంద్ రవి దర్శకుడు. భోగేంద్ర గుప్త మడుపల్లి నిర్మాత. ఈ సినిమా ట్రైలర్ విడుదల కార్యక్రమం బుధవారం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగింది. కె.ఎల్.దామోదర్ ప్రసాద్, హీరో సందీప్‌కిషన్ ట్రైలర్‌ను విడుదల చేశారు. దర్శకుడు ఆనంద్ రవి ఈ చిత్ర విషయాలను తెలుపుతూ నేను ఈ కథతో చాలా మందిని కలిశాను. 'నీడపోయింది' అనే పాయింట్ చెప్పగానే ఇది షార్ట్ ఫిలిమా అని అడిగారు. తర్వాత నేనే హీరో అనగానే నువ్వే హీరోనా అని చాలా మంది అన్నారు. ప్రొడ్యూసర్ ఎవరని చాలా మంది అడిగారు. ఇలా అందరి ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చుకుంటూ ఈ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాం. థ్రిల్లర్ జోనర్ మూవీయే అయినా, కొత్త కాన్సెప్ట్‌తో సాగుతుంది. ఇంత వరకు ప్రేక్షకులు నా సినిమాల నుండి ఏం కోరుకుంటున్నారనే అనుభవాన్నంతా కూడా ఈ సినిమాలో రాసుకున్నాను. అందరికీ కనెక్ట్ అయ్యేలా సినిమా ఉంటుందన్నారు. కె.ఎల్.దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ ఆనంద్ రవి చేసిన పేరెంట్స్ మూవీ చూసిన రోజే తప్పకుండా ఇతను మంచి దర్శకుడు అవుతాడని భావించాను. ప్రతినిధి సినిమా కూడా చాలా మంచి కథతో రన్ అవుతుంది. తను ఈ సినిమాలో నటిస్తున్నాడని తెలియగానే తను ఎందుకు నటన పట్ల ఆసక్తి చూపుతున్నాడని అనుకున్నాను. అయితే ట్రైలర్, పోస్టర్స్ చూడగానే తనైతేనే కరెక్ట్‌గా యాప్ట్ అవుతాడనిపించిందన్నారు. సందీప్ కిషన్ మాట్లాడుతూ ఆనంద్ రవితో 12 సంవత్సరాలుగా పరిచయం ఉంది. కష్టనష్టాల్లో నాకు తోడుగా నిలిచారు. ప్రతినిధి, ఈ సినిమా కూడా నేనే చేయాల్సింది కానీ కుదర లేదు. నెక్స్ట్ మూవీ అయినా చేయాలనుకుంటున్నాను. రవన్న సినిమా కథలన్నీ బావుంటాయి. ఈ నెపోలియన్ సినిమా వాటన్నింటి కంటే మరో ఎత్తులో ఉంటుందని భావిస్తున్నాను అన్నారు.
ఆనంద్ రవి, కోమలి, రవివర్మ, కేదార్ శంకర్, మధుమణి, అల్లు రమేష్ తదితరులు నటించిన ఈ చిత్రానికి ఎడిటర్: కార్తీక్ శ్రీనివాస్, మ్యూజిక్: సిద్ధార్ధ్ సదాశివుని, సినిమాటోగ్రఫీ: మార్గల్ డేవిడ్, పాటలు: బాలాజీ, ఆర్ట్: బాబ్జి, నిర్మాత: భోగేంద్ర గుప్తా మడుపల్లి, కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: ఆనంద్ రవి.

ఈ అందాల భామకు పెళ్లి కుదిరింది



మంచు మనోజ్ హీరోగా చేసిన నేను మీకు తెలుసా సినిమాలో హీరోయిన్‌గా నటించింది రియా సేన్. ఆ సినిమాలో ఈమె అందానికి మంచి స్పందనే వచ్చినా ఆ తరువాత పెద్దగా ఆఫర్లు రాలేదు. దానితో హిందీలో కూడా తీవ్రంగా ప్రయత్నాలు చేసింది. ఇప్పుడైతే ఏక్తా కపూర్ ప్రొడ్యూస్ చేస్తున్న ఒక టివి సీరియల్లో నటిస్తుంది. ఈ టివి సీరియల్ రాగిణి ఎంఎంఎస్ సినిమా ఆదారంగా తీస్తునట్లు చెబుతున్నారు. అయితే ఈ36 ఏళ్ల హింది నటి తన బోయ్ ఫ్రెండ్ మరియు ఫొటోగ్రాఫర్ శివం తో ఎప్పటి నుండో ప్రేమలో ఉంది. ఇప్పటికీ వీళ్ళు పెళ్లి చేసుకొని ఒకటికావలనే నిర్ణయం తీసుకున్నారు. రియా సేన్ తన సినిమాలు కన్నా ఇప్పుడు సోషల్ మీడియాలో ఎక్కువగా కనిపిస్తూ ఉంటుంది. హాట్ ఫోటోలు పెడుతూ తన ప్రియుడుతో సరదా గడిపిన విశేషాలు చెబుతూ హడావిడి చేస్తూ ఉంటుంది. ప్రస్తుతం రియా తన ఫొటో గ్రాఫర్ ప్రియుడు శివంతో పెళ్ళికి సిద్దమైంది. ఈ నెల తరువాత ఒక డేట్ ని ఖరారు చేసుకుంటాం అని కూడా చెబుతుంది. ఈమెకు ఒక అక్క కూడా ఉంది. రైమా సేన్ అనే నటి కూడా రియా సేన్ లానే అంతగా ఫేమస్ కాలేకపోయింది. కొన్ని మంచి ప్రాంతీయ చిత్రాలలో నటించినా ఎందుకో ఈ అక్కచెల్లలుకు అంతగా గుర్తింపు రాలేదు. కొంత మంది హీరోయిన్లు వస్తారు చాలా కాలం ఉంటారు. కానీ పెద్దగా స్టార్ హీరోయిన్ కాకుండగానే సినిమాను వదిలి వెళ్లిపోతారు. సినిమా హీరోయిన్లు అయితే చిన్న వయసులోనే వస్తారు. కొంచం మంచి హిట్లు వస్తే ఎక్కువ కాలం ఉండటానికి ప్రయత్నం చేస్తారు లేకపోతే పెళ్లి కుదిరేవరకు ఏదో వచ్చిన సినిమాలు చేస్తూ ఉంటారు.



హిందూ అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకున్న 'లవ్ జీహాదీ'పై ఎన్ఐఏ విచారణకు సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ : 'లవ్ జీహాద్' పేరిట హిందూ యువతిని ప్రేమించి పెళ్లి చేసుకుని, ఆపై మతం మార్చిన వ్యవహారంపై ఎన్ఐఏ (నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ)తో విచారణ జరిపించాలని సుప్రీం కోర్టు కీలక ఆదేశాలను జారీ చేసింది. అఖిల అనే కేరళకు చెందిన హోమియోపతి విద్యార్థిని ముస్లిం యువకుడిని వివాహం చేసుకుని హాదీ యాగా పేరు మార్చుకుని, మతం మారిన ఘటనపై బుధవారం విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. చీఫ్ జస్టిస్ జగదీశ్ సింగ్ ఖేహార్, జస్టిస్ డీవీ చంద్రచూడ్ నేతృత్వంలోని బెంచ్ 'లవ్ జీహాద్'పై విచారించి నివేదిక ఇవ్వాలని ఎన్ఐఏను ఆదేశించింది. ఈ వివాహం గత సంవత్సరం జరగగా, తమ కుమార్తెను మోసం చేశారని అఖిల తల్లిదండ్రులు కేరళ హైకోర్టును ఆశ్రయించగా, వివాహాన్ని రద్దు చేస్తున్నట్టు తీర్పు వెలువడిన సంగతి తెలిసిందే. దీనిపై ఆమె భర్త షాఫిన్ జహాన్ అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, విచారణ తరువాత నిజానిజాలను వెలికి తీసే బాధ్యతను ఎన్ఐఏకు అప్పగించింది. ఇది చాలా తీవ్రమైన సమస్య అని, సున్నితమైనదని ధర్మాసనం అభిప్రాయపడింది. కేరళ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు, స్వతంత్ర భారతావనిలో ఓ మహిళ హక్కును హరించేదేనని జహాన్ చాలెంజ్ చేయ గా, తన బిడ్డను బ్రెయిన్ వాష్ చేసి, ఆమె మనసు మార్చారని, బలవంతంగా ఇస్లాం మతం లోకి మార్చారని అఖిల తండ్రి తరఫున న్యాయవాది మాధవి వాదనలు వినిపించారు.

భారత్‌లో అక్రమ చొరబాటుపై స్పందించిన చైనా

తమకేం తెలియదని వ్యాఖ్య

- మీరు మీరు మాట్లాడి తేల్చుకోండి: భారత్, చైనాలకు అమెరికా సలహా
- మేము చూస్తూ ఊరుకోం: తమ దేశంపై విచారణకు ఆదేశించడంతో అమెరికాను హెచ్చరించిన చైనా
- స్వాతంత్ర్య దినోత్సవం వేళ భారత్‌లోకి చొరబడేందుకు యత్నించిన చైనా ఆర్మీ, రాళ్ల దాడి... తీవ్ర పెనుగులాట
- చైనా దృష్టిలో 'పరిమిత సైనిక చర్య' అంటే రాళ్ల దాడి అన్నమాట!



బీజింగ్ : చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పీఎల్ఏ) మంగళవారం లడఖ్ ప్రాంతంలోకి ప్రవేశించడానికి యత్నించగా భారత సైన్యం వారి చొరబాటును తిప్పికొట్టిన విషయం తెలిసిందే. ఈ విషయంపై స్పందించిన చైనా దీనిపై తమకు అసలు సమాచారం లేదని వ్యాఖ్యానించింది. సరిహద్దుల వెంబడి శాంతి, సుస్థిరతకు తాము కట్టుబడి ఉంటామని చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి హు చున్యింగ్ చెప్పుకొచ్చారు. తమ భూభాగం వైపు వాస్తవాధీన రేఖ వెంబడే తమ బలగాలు ఎప్పుడూ గస్తీ తిరుగుతుంటాయని అన్నారు. భారత్, చైనా మధ్య వాస్తవాధీన రేఖపై ఉన్న ఒప్పందాలపై తాము కట్టుబడి ఉన్నామని, భారత్ కూడా కట్టుబడి ఉండాలని ఆయన వ్యాఖ్యానించారు.

మీరు మీరు మాట్లాడి తేల్చుకోండి: భారత్, చైనాలకు అమెరికా సలహా

డోక్లామ్ ప్రాంతంలోని ట్రై జంక్షన్ ప్రాంతంలో భారత్, చైనా మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న వేళ, సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని, అందుకు చర్చలు ఒక్కటే మార్గమని అమెరికా సలహా ఇచ్చింది. 'రెండు వర్గాలనూ కూర్చుని చర్చలు జరపాలని మాత్రమే మేము చెప్పగలము. అంత కన్నా ఇంకేమీ చేయలేము' అని అమెరికా ప్రతినిధి హెదర్ నౌరెట్ వ్యాఖ్యానించారు. రెండు దేశాల మధ్య ఈ తరహా ఉద్రిక్త పరిస్థితి ఆ దేశాలకూ మంచిది కాదని ఆయన అన్నారు. కాగా, గత జూన్‌లో డోక్లామ్ ప్రాంతంలో డ్రాగన్ సైన్యం రహదారి నిర్మాణానికి పూనుకోగా, భారత్ సైన్యం అడ్డుకున్నప్పటి నుంచి ఈ ప్రాంతంలో పరిస్థితి మారిపోయింది. ఈ ప్రాంతం తమదంటే తమదని రెండు దేశాలూ వాదనలకు దిగుతూ, ఇరు వైపులా తమ సైన్యాలను మోహరించాయి. ట్రై జంక్షన్ పాయింట్లను చైనా అతిక్రమిస్తోందని భారత్ ఆరోపిస్తుండగా, ఈ ప్రాంతం తమదేనని నెహ్రూ హయాంలోనే రాతకోతలు జరిగాయని చైనా వాదిస్తోంది.

మేము చూస్తూ ఊరుకోం: తమ దేశంపై విచారణకు ఆదేశించడంతో అమెరికాను హెచ్చరించిన చైనా

తమ దేశ మేధో సంపత్తిని తస్కరించిందన్న ఆరోపణలతో చైనాపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దర్యాప్తునకు ఆదేశించిన విషయం తెలిసిందే. ఆ పని చేస్తే అమెరికాకే నష్టం అంటూ అంతకు ముందు వ్యాఖ్యలు చేసిన చైనా తాజాగా మరోసారి స్పంటదించింది. పరస్పర వ్యాపార ప్రయోజనాలను దెబ్బ తీసేలా వ్యవహరిస్తే తాము చూస్తూ ఊరుకోబోమని చైనా హెచ్చరించింది. ఇందుకు సంబంధించి చెనా వాణిజ్య శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. తమ దేశ చట్టబద్ధమైన హక్కులు, ప్రయోజనాలను కాపాడుకునేందుకు తాము ఈ విషయంపై అన్ని చర్యలు తీసుకుంటామని తేల్చి చెప్పింది. మరో వైపు అమెరికా అధ్యక్షుడు తమ దేశస్థుల ఉద్యోగాలు, సాంకేతిక పరిజ్ఞానం, పరిశ్రమలను కాపాడుకోవడమే తమ లక్ష్యమని ఇంతకు ముందే స్పష్టం చేశారు.

స్వాతంత్ర్య దినోత్సవం వేళ భారత్‌లోకి చొరబడేందుకు యత్నించిన చైనా ఆర్మీ, రాళ్ల దాడి... తీవ్ర పెనుగులాట

దేశం మొత్తం స్వాతంత్ర్య దినోత్సవం సంబరాల్లో మునిగిపోయిన వేళ డోక్లామ్ సరిహద్దులో మరో మారు చైనా దుందుడుకు చర్యలకు పాల్పడింది. వెస్టర్న్ సెక్టార్‌లోని లడఖ్ వద్ద అదీన రేఖ వెంబడి చైనా సైనికులు భారత్ భూభాగంలోకి అడుగు పెట్టేందుకు ప్రయత్నించారు. భారత బలగాలు వారిని విజయవంతంగా అడ్డుకున్నాయి. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య తీవ్ర పెనుగులాట జరిగింది. భారత్, చైనా సైనికులు ఒకరిపై ఒకరు రాళ్ల దాడికి కూడా దిగారు. తూర్పు లడఖ్‌లోని ప్యాంగాంగ్ లేక్ ఉత్తర తీరం వద్ద ఈ ఘటన జరిగినట్టు అధికారులు తెలిపారు. టిబెట్ నుంచి భారత్ వరకు విస్తరించి ఉన్న ఈ ప్రాంతంలోని మూడింట రెండు వంతుల భాగాన్ని చైనా నియంత్రిస్తోంది. ఫింగర్-4, ఫింగర్-5 ప్రాంతాల్లో చొరబడేందుకు మంగళవారం ఉదయం చైనా సైనికులు చేసిన ప్రయత్నాలను అడ్డుకున్నట్టు ఆర్మీ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా ఇరు వర్గాల్లోని కొందరు సైనికులు గాయపడినట్టు తెలుస్తోంది. బ్యానర్ డ్రిల్స్ అనంతరం పరిస్థితి కొలిక్కి వచ్చినట్టు అధికారులు వివరించారు.

చైనా దృష్టిలో 'పరిమిత సైనిక చర్య' అంటే రాళ్ల దాడి అన్నమాట!

తమ భూభాగంలోకి భారత సైనికులు చొరబడ్డారని ఆరోపిస్తూ, వారిపై పరిమిత సైనిక చర్య తీసుకునేందుకు చైనా ప్రభుత్వం అనుమతి ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇది జరిగి మూడు రోజులైంది. ఇక ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చిందే చాలన్నట్టుగా, సరిహద్దుల్లో చైనా జవాన్లు తమ తుపాకులను పక్కన పెట్టి రాళ్లను చేతబట్టారు. డోక్లామ్‌లో పరిస్థితి ఉద్రిక్తంగానే ఉన్న వేళ, లడఖ్‌లో చొరబాటుకు ప్రయత్నించి భారత సైనికులపై రాళ్ల దాడికి దిగారు. భారత భూభాగంలోకి చొరబడి మన జవాన్లపై రాళ్ల వర్షం కురిపించి, పలువురిని గాయపరిచారు. చైనా సైనికులను ప్రతిఘటించేందుకు భారత జవాన్లు సైతం రాళ్లను ఆశ్రయించక తప్పలేదు. ప్రస్తుతానికి ఈ దాడి రాళ్ల వరకే పరిమితమైనా, భవిష్యత్తులో తుపాకుల వరకూ కూడా వెళుతుందేమోనన్న అనుమానాలు పెరుగుతున్నాయి. భారత్‌పై ఒత్తిడిని పెంచాలన్న ఉద్దేశంతోనే డోక్లామ్‌లో సైన్యాన్ని కొనసాగిస్తూనే లడఖ్ ప్రాంతంలో చొరబాటు యత్నాలను చైనా ప్రారంభించిందని తెలుస్తోంది. ఇటీవలి కాలంలో లడఖ్‌లో చైనా, భారత సైనికుల మధ్య ఇటువంటి దాడులు జరగడం ఇదే తొలిసారి.

లాలూ యాదవ్‌కు మరో షాక్



పాట్నా : ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌కు మరో షాక్ తగిలింది. ఆర్జేడీ కీలక నేతల్లో ఒకరైన ప్రగతి మెహతా సొంత పార్టీకి గుడ్‌బై చెప్పి నితీష్ కుమార్ పార్టీ జేడీయూలో చేరారు. లాలూతో పాటు ఆయన కుమారులపై అవినీతి ఆరోపణల నేపథ్యంలో మహా కూటమితో బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తెగతెంపులు చేసుకున్న సంగతి తెలిసిందే. ఆ తరువాత బీజేపీతో కలసి నితీష్ కుమార్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. దీంతో, ఇప్పటికే గుర్రుగా ఉన్న లాలూకు ప్రగతి మెహతా పార్టీ ఫిరాయింపు మరింత ఇబ్బంది కలిగిస్తోంది.

కరుణానిధికి అస్వస్థత

హుటాహుటిని కావేరీ ఆసుపత్రికి తరలింపు, కార్యకర్తల్లో టెన్షన్



చెన్నై : డీఎంకే అధినేత, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి బుధవారం తెల్లవారు జామున అకస్మాత్తుగా అనారోగ్యం పాలయ్యారు. ఆ వెంటనే ఆయన కుటుంబీకులు చెన్నైలోని కావేరీ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న డీఎంకే కార్యకర్తలు, కరుణానిధి అభిమానులు భారీ సంఖ్యలో కావేరీ ఆసుపత్రి వద్దకు చేరారు. తమ అధినేత ఆరోగ్యంపై ఆరా తీశారు. ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. అయితే, కరుణానిధి ఆరోగ్య స్థితి గురించి తాజా సమాచారం ఇంకా వెలువడ వలసి ఉంది. గత సంవత్సరం డిసెంబర్‌లోనూ గొంత, శ్వాసకోశ సమస్యలతో బాధపడుతూ కరుణానిధి ఆసుపత్రిలో చేరిన సంగతి తెలిసిందే.

భారత రాజ్యాంగం గొప్పతనానికి వారే నిదర్శనం: సీజేఐ జస్టిస్ ఖేహర్



న్యూఢిల్లీ : దేశంలో అత్యున్నత పదవులైన రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధాని పదవులను అలంకరించిన రామ్‌నాథ్ కోవింద్, వెంకయ్య నాయుడు, నరేంద్ర మోడీ భారత రాజ్యాంగ గొప్పతనానికి నిదర్శనమని సీజేఐ జస్టిస్ ఖేహర్ కొనియాడారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సుప్రీం కోర్టు ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఆయన జెండా ఆవిష్కరించి, ప్రసంగించారు. దళిత వర్గానికి చెందిన రామ్‌నాథ్ కోవింద్, రైతు బిడ్డ వెంకయ్య నాయుడు, చాయ్ వాలాగా పని చేసిన మోడీ దేశంలో అత్యున్నత పదవులను అధిష్ఠించి భారత రాజ్యాంగం కుల, మత, ప్రాంతాలకు అతీతంగా పని చేస్తుందని నిరూపించారని ఆయన అన్నారు. తాను ఈ దేశంలో జన్మించనప్పటికీ, పౌరసత్వం వచ్చిన తరువాత అందరితో పాటు సమానంగా అవకాశాలను అందిపుచ్చుకున్నానని, ఒకరు ఎక్కువ, ఒకరు తక్కువ అని కాకుండా భారత రాజ్యాంగం తనకు ప్రధాన న్యాయమూర్తి స్థాయికి ఎదిగే అవకాశం కల్పించిందని ఆయన తన అనుభవాలను చెప్పుకొచ్చారు. జస్టిస్ ఖేహర్ కెన్యాలో జన్మించారు. ఆయన పూర్వీకులు బ్రిటీష్ పాలనలో భారత్ నుంచి కెన్యాకు వలస వెళ్లిపోయారు. స్వాతంత్ర్యం అనంతరం తిరిగి స్వదేశానికి వచ్చేశారు.

దుకాణదారుడిపై చేయి చేసుకున్న తృణమూల్ ఎమ్మెల్యే



కోలకతా : పశ్చిమ బెంగాల్‌లో అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే స్వపన్ బెల్కారియా నడిరోడ్డుపై ఓ దుకాణదారు డిని కొట్టారు. కొసిపూర్‌లోని రద్దీగా ఉండే ఓ బజార్లో రోడ్డు పక్కన పలువురు దుకాణాలు ఏర్పాటు చేశారు. దీంతో ఆ ప్రాంతం గుండా వెళ్లే వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో స్థానికులు దానిపై ఆ ఫిర్యాదు చేశారు. అక్కడకు చేరుకొని వాటిని తొలగించాలని ఆ ఎమ్మెల్యే చెప్పగా ఓ దుకాణదారుడు అందుకు ససేమిరా అన్నాడు. దీంతో అతడితో గొడవ పడిన ఎమ్మెల్యే ఆయనపై చేయి చేసుకున్నారు. అయితే, ఈ వార్త హల్‌చల్ చేస్తుండడంతో ఎమ్మెల్యే స్వపన్ వివరణ ఇచ్చారు. రద్దీగా ఉన్న మార్కెట్ వద్ద గొడవ జరుగుతోందని తెలుసుకొని పరిష్కరించేందుకు అక్కడికి వెళ్లానని, ఎవరినీ కొట్టలేదని చెప్పుకొచ్చారు. ఇందుకు సంబంధించిన ఓ వీడియో బయటకు వచ్చింది.

హార్వర్డ్ యూనివర్సిటీలో రామాయణ, మహా భారత పాఠాలు

హార్వర్డ్ : రానున్న విద్యా కాలం నుంచి హార్వర్డ్ యూనివర్సిటీ విద్యార్థులకు రామాయణ, మహా భారత పాఠాలు బోధించనున్నారు. 'ఇతిహాసాల నుంచి భారత మత విధానాలు' అనే అంశం నేర్పడం కోసం ఈ పురాణ గ్రంథాలను సిలబస్‌లో చేర్చినట్లు హార్వర్డ్ యూనివర్సిటీ అధ్యాపకురాలు యానీ ఇ. మోనియస్ తెలిపారు. ఆమె హార్వర్డ్‌లో దక్షిణాసియా మతాల అధ్యాపకురాలిగా పని చేస్తున్నారు. రామాయణ, మహా భారత ఇతిహాసాల్లో శ్లోకాల రూపంలో వర్ణించిన మత పరిస్థితులను ఈ సిలబస్‌లో చేర్చారు. వ్యాసుడు, వాల్మీకి చెప్పిన విషయాలను ఆధునిక మత పరిస్థితులకు అనుసంధానించి ఈ పాఠాల ద్వారా విద్యార్థులకు బోధించనున్నారు. భూమి మీద మానవుడు జీవించడానికి అన్ని రకాల మార్గదర్శకాలను ఈ రెండు గ్రంథాలు చూపించాయని, వీటిని బోధించడం వల్ల విద్యార్థులు చాలా నేర్చుకుంటారని యానీ అన్నారు.

మోడీ కీలక నిర్ణయం

తీర రక్షణకు రూ. 32 వేల కోట్లు



న్యూఢిల్లీ : వచ్చే ఐదు సంవత్సరాల వ్యవధిలో భారత తీర ప్రాంత రక్షక దళాన్ని మరింతగా విస్తరించేందుకు రూ. 31,748 కోట్లను కేటాయించాలని నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం నిర్ణయించింది. ఆర్మీ, ఐఏఎఫ్, నేవీల తరువాత రక్షణ మంత్రిత్వశాఖలో చిన్న విభాగంగా ఉన్న కోస్ట్ గార్డ్ దళానికి మరిన్ని పెట్రోలింగ్ బోట్లు, హెలికాప్టర్లు, విమానాలు, మౌలిక వసతులను కల్పించాలని రక్షణ శాఖ కార్యదర్శి సంజయ్ మిత్రా అధ్యక్షతన సమావేశమైన కార్యదర్శుల స్థాయి సమావేశం నిర్ణయం తీసుకోగా, ఆ మేరకు మోడీ సర్కార్ నిధులు ఇచ్చేందుకు అంగీకరించింది. 2022 నాటికి 175 షిప్‌లు, 110 ఎయిర్‌క్రాఫ్ట్ ఫోర్స్‌తో కోస్ట్ గార్డ్ దళాన్ని ఆధునికీకరించాలన్న లక్ష్యంతో ముందడుగు వేయనున్నట్టు అధికారులు తెలిపారు. కాగా, ఇండియాకు 7,516 కిలో మీటర్ల తీర ప్రాంతం ఉండగా, తీరానికి సమీపంలో 1,382 చిన్న చిన్న ద్వీపాలు ఉన్నాయి. తీరంలో 20 లక్షల చదరపు కిలో మీటర్ల పరిధిలో ఎకనామిక్ జోన్లు నడుస్తున్నాయి. దీంతో తీర రక్షణ అత్యంత కీలకమైంది. ప్రస్తుతం కోస్ట్ గార్డ్ వద్ద 130 సర్ఫేస్ యూనిట్లు ఉన్నాయి. వీటిల్లో ఆఫ్ షోర్ పెట్రోల్ వెసెల్స్, ఫాస్ట్ పెట్రోల్ వెసెల్స్, పొల్యూషన్ కంట్రోల్ వెసెల్స్ మొత్తం 60 వరకూ ఉండగా, 18 హోవర్ క్రాఫ్టులు, 52 చిన్న ఇంటర్‌సెప్టార్ బోట్లు, 39 డార్నియర్ విమానాలు, 19 చేతక్ హెలికాప్టర్, 4 ధ్రువ్ అడ్వాన్స్డ్ లైట్ హెలికాప్టర్లు ఉన్నాయి. ప్రస్తుతం తయారీ దశలో 65 చిన్న షిప్‌లు, బోట్లు ఉండగా, రూ. 5 వేల కోట్లతో 30 హెలికాప్టర్లను కొనుగోలు చేశామని, అవి డెలివరీ కానున్నాయని అధికారులు వెల్లడించారు. హిందుస్థాన్ ఏరోనాటిక్స్‌కు 16 దేశవాళీ ధ్రువ్ చాపర్ల కోసం ఆర్డర్ ఇచ్చామని, మరో 14 ట్విన్ ఇంజన్ ఈసీ-725 చాపర్లు ఎయిర్‌బస్ అందించాల్సి ఉందని తెలిపారు.

ఘోర కలి : కొండచరియలు విరిగిపడి 400 మంది సజీవ సమాధి



ఫ్రీ టౌన్ : పశ్చిమ ఆఫ్రికా దేశమైన సియెర్రా లియోన్‌లో పెను విషాదం చోటు చేసుకుంది. రాజధాని ఫ్రీ టౌన్‌లో కొండ చరియలు విరిగిపడి ఏకంగా 400 మంది సజీవ సమాధి అయ్యారు. మరి 600 మంది జాడ లేకుండా పోయింది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని రెడ్ క్రాస్ తెలిపింది. భారీ వర్షాల వల్ల వరదలు ఉప్పొంగడంతో వేలాది మంది నిరాశ్రయులయ్యారు. మట్టిపెళ్లల కింద, బురదలో చిక్కుకుపోయిన వారిని రక్షించేందుకు సహాయక బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఇప్పటి వరకు 297 మృతదేహాలను బయటకు తీశారు. వారిలో 109 మంది పురుషులు కాగా 83 మంది మహిళలు, 105 మంది చిన్నారులు ఉన్నారు. కొందరి మృతదేహాలు సముద్రంలోకి కొట్టుకుపోయాయి. సియర్రా లియోన్ అధ్యక్షుడు ఎర్నెస్ట్ బై కొరోమా మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. బుధవారం నుంచి దేశంలో ఏడు రోజులు సంతాప దినాలు ప్రకటించారు. ఘోర కలికి స్పందించిన ఐక్యరాజ్య సమితి అత్యవసర సహాయానికి ముందుకు వచ్చింది.

త్రిపుర ముఖ్యమంత్రి ప్రసంగాన్ని ప్రసారం చేసేందుకు దూరదర్శన్ నిరాకరణ



అగర్తలా : త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగాన్ని ప్రసారం చేసేందుకు దూరదర్శన్, ఆలిండియా రేడియో నిరాకరించడంపై సీపీఐ (ఎం) మండిపడుతోంది. అప్రకటిత ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడతామని హెచ్చరించింది. సీపీఐ (ఎం) ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరి మాట్లాడుతూ, దూరదర్శన్ ప్రైవేటు ఆస్తి కాదని పేర్కొన్నారు. ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు బీజేపీ- ఆరెస్సెస్, ప్రధాని నరేంద్ర మోడీ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కాగా, తాజా వివాదంపై ప్రసారభారతి ఇప్పటి వరకు స్పందించలేదు. కార్పొరేట్ ఫెడరలిజం గురించి తరచూ ప్రసంగాలు దంచే ప్రధాని చెప్పేది ఇదేనా అని సీతారామ్ ఏచూరి ట్విట్టర్ వేదికగా ప్రశ్నించారు. ఇది చాలా అవమానకరమని ఆయన అన్నారు. మంగళవారం ఉదయం 6.30 గంటల ప్రాంతంలో సీఎం మాణిక్ సర్కార్ ఆరు నిమిషాల ప్రసంగాన్ని ప్రసార భారతి ప్రసారం చేయాల్సి ఉంది.

అయితే, ప్రసంగంలో కొన్ని మార్పులు చేయాలని ప్రసార భారతి సూచించింది. దీనికి మాణిక్ సర్కార్ ప్రభుత్వం నిరాకరించడంతో ప్రసారం చేసేందుకు ప్రసారభారతి అనుమతించలేదు. కాగా, సీపీఐ (ఎం) ఆరోపణలపై సీనియర్ ప్రభుత్వ అధికారి ఒకరు మాట్లాడుతూ, ప్రసంగం ప్రసారం చేయకపోవడంలో ఎక్కడా నిబంధనలు ఉల్లంఘించలేదని పేర్కొన్నారు.

దిలీప్ కుమార్‌ను పరామర్శించిన షారుఖ్

ముంబయి : గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతున్న అలనాటి బాలీవుడ్ నటుడు దిలీప్ కుమార్‌ను బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్ పరామర్శించాడు. ప్రస్తుతం ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయి ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న దిలీప్ కుమార్‌ను షారుఖ్ పరామర్శించాడు. ఈ విషయాన్ని దిలీప్ భార్య సైరా బాను ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. దిలీప్ నుదుటిపై షారుఖ్ ప్రేమగా ముద్దు పెడుతున్న ఫొటోలను కూడా ఆమె షేర్ చేశారు. అలాగే ప్రస్తుతం దిలీప్ ఆరోగ్యం నిలకడగా ఉందని ఆమె తెలియజేశారు.

బెంగళూరు అతలాకుతలం


- 127 ఏళ్ల వర్షం రికార్డు బద్దలు
- నీట మునిగిన వేలాది అపార్ట్‌మెంట్లు



ఉత్తర హళ్లి, హెచ్ఎస్ఆర్ లే అవుట్ తదితర ప్రాంతాల్లో వరద ప్రభావం అధికంగా ఉందని తెలిపారు.

బెంగళూరు : గడచిన రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు బెంగళూరు అతలాకుతలమైంది. ఎక్కడ చూసినా వరద నీరే కనిపిస్తోంది. ఐటీ కంపెనీలు అత్యధికంగా ఉండే కోరమంగళతో పాటు యలహంక తదితర ప్రాంతాల్లో వేలాది అపార్ట్‌మెంట్‌లు నీట మునిగాయి. వందలాది వాహనాలు రోడ్లపై కదలక మొరాయించడంతో ట్రాఫిక్ గంటల కొద్దీ స్తంభించింది. 127 ఏళ్ల నాడు ఇంత భారీ వర్షం కురిసిందని, 1890 ఆగస్టు 27న 16 సెంటీ మీటర్ల వర్షం కురవగా, ఆపై మంగళవారం 14 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైందని అధికారులు వెల్లడించారు. సోమవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమైన వర్షం మంగళవారం సాయంత్రం వరకూ పడుతూనే ఉందని, తీవ్రంగా ప్రభావితమైన ప్రాంతాల్లో రాష్ట్ర డిజాస్టర్ మానిటరింగ్ సెంటర్ సిబ్బంది రంగంలోకి దిగారని అధికారులు తెలిపారు. బైలికహళ్లి ప్రాంతంలో అత్యధికంగా 18 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైందని తెలిపారు. బాధిత కుటుంబాలకు ఆహారం, మంచి నీటిని అందించేందుకు ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని రంగంలోకి దించామని, కోరమంగళ ప్రాంతంలోని ఎస్టీ బెడ్ ఏరియాలో 40 రెస్క్యూ బోట్లతో నీటిలో చిక్కుకున్న వారిని బయటకు తెస్తున్నామని తెలిపారు. జయనగర్, బెన్నార్ ఘట్ట రోడ్డు, రాజరాజేశ్వరీ నగర్, జేపీ నగర్, నాగభైరవి,

రజనీకాంత్ కుటుంబానికి ఎదురుదెబ్బ



చెన్నై : దక్షిణాది సూపర్ స్టార్ రజనీకాంత్ కుటుంబానికి ఎదురుదెబ్బ తగిలింది. చెన్నైలోని ఆశ్రమ్ మెట్రిక్యులేషన్ స్కూల్ రజనీ సతీమణి లత నేతృత్వంలో నడుస్తున్న విషయం తెలిసిందే. గిండీలోని పాఠశాల భవనానికి పెద్ద మొత్తంలో అద్దె బకాయిలు పడడంతో బుధవారం ఉదయం సీజ్ చేసినట్లు సమాచారం. దీంతో ఈ స్కూల్‌లో చదువుతున్న 300 మంది విద్యార్థులను వేళాచ్చెరిలోని ఐసీఎస్ఈ స్కూల్ (ఆశ్రమ్ మెట్రిక్యులేషన్ స్కూల్ అనుబంధ సంస్థ)కు తరలించారు. కాగా భవనం యజమాని వెంకటేశ్వర్లు మంగళవారం రాత్రి స్కూల్‌కు తాళం వేసినట్లు తెలుస్తోంది. 2002లో భవనాన్ని అద్దెకు ఇచ్చామని, అయితే, సకాలంలో అద్దె చెల్లించకపోవడంతో 2013లోనూ ఖాళీ చేయాలని స్కూల్ మేనేజ్‌మెంట్‌ను కోరినట్లు సమాచారం. ఇందుకు సంబంధించి పది కోట్ల రూపాయలు చెల్లించాలంటూ బిల్డింగ్ యజమాని కోర్టును కూడా ఆశ్రయించారు. అయితే, అంత మొత్తాన్ని ఒకేసారి చెల్లించలేమంటూ స్కూల్ యాజమాన్యం తరఫు న్యాయవాది కేవలం రూ. 2 కోట్లు చెల్లించినట్లు తెలుస్తున్నది. అప్పటి నుంచి మిగతా బకాయిలు చెల్లించకపోవడమే కాకుండా, లతా రజనీకాంత్ నుంచి కూడా ఎలాంటి సమాధానమూ రాకపోవడంతో స్కూల్‌కు తాళం వేసినట్లు సమాచారం.

ఒమన్‌లో రోడ్డున పడ్డ భారతీయ కార్మికులు



హైదరాబాద్ : ఒమన్‌లోని పెట్రోన్ గల్ఫ్ కంపెనీ మూతపడడంతో 900 మంది భారతీయ కార్మికులు రోడ్డున పడ్డారు. గత నాలుగు నెలలుగా జీతాలు రాక, తిండి లేక వారందరూ అలమటిస్తున్నారు. వారిలో 30 మంది తెలంగాణ, 170 మంది ఆంధ్ర ప్రదేశ్‌కు చెందినవారు కూడా ఉన్నారు. గత ఎనిమిది నుండి పదేళ్లుగా పెట్రోన్ గల్ఫ్ కంపెనీలో పని చేస్తున్న వారికి నాలుగు నెలల జీతం, గ్రాట్యుటీ కలిపి ఒక్కొక్కరికి రూ. 3 నుంచి రూ. 4 లక్షల వరకు బకాయిలు రావాల్సి ఉంది. కార్మికులు తమకు రావాల్సిన బకాయిలను రాబట్టుకోవడానికి లేబర్ కోర్టులో కేసు వేసి పోరాడడానికి మస్కట్‌లోని ఇండియన్ ఎంబసీ పేరిట పవర్ ఆఫ్ అటార్నీ అధికారం ఇచ్చారు. మొదటి విడతగా వివిధ రాష్ట్రాలకు చెందిన 50 మందికి ఇండియన్ ఎంబసీ ఉచిత విమాన టిక్కెట్లు సమకూర్చి బుధవారం మస్కట్ నుండి ఇండియాకు పంపించారు. తెలంగాణలోని వికారాబాద్ జిల్లా పరిగి మండలం ఇబ్రహీంపూర్‌కు చెందిన జడల బాబయ్య, నిజామాబాద్ జిల్లా నవీపేట్‌కు చెందిన హొటార్కర్ భూమేష్, ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన గుజ్జు లక్ష్మణ మూర్తి, చింత తులసి రావు, మోటూరి గణేష్ బుధవారం ఉదయం మస్కట్ నుండి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఇండియన్ సోషల్ క్లబ్ తెలంగాణ వింగ్ కన్వీనర్ గణేష్ గుండేటి చేతి ఖర్చులకు తెలంగాణ వారికి ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు అందజేసినట్లు వారు తెలిపారు.

పునరావాసం, న్యాయ సహాయం కావాలి

ఒమన్‌లో పెట్రోన్ గల్ఫ్ కంపెనీ యాజమాన్యం మోసానికి గురైన వలస కార్మికులకు ఉభయ తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు పునరావాసం కల్పించి, సంక్షేమ పథకాలలో లబ్ధిదారులుగా ఎంపిక చేసి ఆదుకోవాలని తెలంగాణ గల్ఫ్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నంగి దేవేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బకాయిలు రాబట్టుకోవడానికి న్యాయ సహాయం అందించాలని కోరారు. ఉద్యోగాలు కోల్పోయిన కార్మికులకు అవకాశం ఉన్న చోట ఉద్యోగాలు కల్పించాలని మస్కట్‌లోని భారత రాయబారి ఇంద్రామణి పాండే ఒమన్‌లోని పలు కంపెనీలను సంప్రదించడాన్ని దేవేందర్ రెడ్డి అభినందించారు.

'వైస్ కెప్టెన్‌గా ఎంపిక కావడం గర్వంగా ఉంది'



పల్లెకెలె : శ్రీలంకతో పరిమిత ఓవర్ల క్రికెట్ సిరీస్‌కు టీమిండియా వైస్ కెప్టెన్‌గా ఎంపికవ్వడం తనకు అత్యంత గౌరవమని ఓపెనర్ రోహిత్‌శర్మ అన్నాడు. పదేళ్ల క్రితం తాను భారత్ తరవున ఆడాలని కోరుకున్నట్టు తెలిపాడు. ఇప్పుడు వైస్ కెప్టెన్ అవ్వడం నిజంగా చాలా సంతోషంగా ఉందన్నాడు. ఐతే ఉప సారథ్యం గురించి అతిగా ఆలోచించకుండా ఆటను ఆస్వాదించాలని కోరుకుంటున్నట్టు పేర్కొన్నాడు. ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ సారథ్యానికి టీమిండియాకు చాలా వెరుధ్యం ఉంటుందన్నాడు. ఐపీఎల్‌తో పోలిస్తే అంతర్జాతీయ క్రికెట్ భిన్నంగా సాగుతుందన్నాడు. ఉత్సాహం మాత్రం అలాగే ఉంటుందని చెప్పాడు. పదేళ్ల కెరీర్‌లో ఎన్నో ఎత్తుపల్లాలు చవిచూశానని వాటి నుంచి పాఠాలు నేర్చుకున్నానన్నాడు. అలాంటప్పుడు అవకాశం కోసం ఎదురుచూసే వాడినన్నాడు. క్రికెట్‌లో ప్రతి రోజూ ఓ కొత్త పాఠం నేర్చుకుంటారని ఈ రోజు స్వీప్, రివర్స్ స్వీప్ షాట్లు నేర్చుకున్నానని తెలిపాడు. రిజర్వు బెంచీపై కూర్చోవడానికి ఎవరూ ఇష్టపడరని ఐతే జట్టు కూర్పును బట్టి కొన్ని సార్లు తప్పదన్నాడు. శ్రీలంకపై తనకు మంచి రికార్డు ఉందని దాన్నే కొనసాగిస్తానని ఆశాభావం వ్యక్తం చేశాడు.

కొనసాగుతున్న మన హాకీ జోరు



- రెండో మ్యాచ్‌లోనూ నెదర్లాండ్స్‌పై విజయం
- 2-0తో సీరీస్ కైవసం చేసుకున్న భారత్

ఆమ్‌స్టర్‌డామ్ : యూరోప్ పర్యటన లో భారత హాకీ జట్టుకు చక్కటి విజ యం లభించింది. ప్రపంచ నాలుగో ర్యాంకర్ నెదర్లాండ్స్‌తో జరిగిన రెండు మ్యాచ్‌ల సిరీస్‌ను భారత్ 20 తో సొంతం చేసుకుంది. రెండో మ్యా చ్‌లో భారత్ 2-1 గోల్స్ తేడాతో నెద ర్లాండ్స్‌ను బోల్తా కొట్టించింది. భారత జట్టులో 9 మంది జూనియర్ ఆటగాళ్లు ఉన్నా... పటిష్టమైన నెదర్లాండ్స్‌పై మనదే పైచేయి కావడం విశేషం. 4వ నిమిషంలో గుర్జంత్ సింగ్, 51వ నిమిషంలో మన్‌దీప్ సింగ్ ఒక్కో గోల్‌చేసి భారత్‌ను విజేతగా నిలిపారు. మ్యాచ్ నాలుగో నిమిషంలో వరుణ్ డ్రాగ్ ఫ్లిక్ ద్వారా గోల్ చేసే ప్రయత్నం చేయగా డచ్ కీపర్ దానిని అడ్డుకున్నాడు. అయితే రీబౌండ్‌లో రివర్స్ స్టిక్‌తో బంతిని పోస్ట్‌లోకి పంపించిన గుర్జంత్ అంతర్జాతీయ హాకీలో తనతొలి గోల్ నమోదు చేశాడు. ఆ తర్వా త భారత్ పదే పదే ప్రత్యర్థిపై ఎదురుదాడి చేసింది. అర్మాన్ ఖురేషీకి గోల్ చేసేందుకు మంచి అవకాశం వచ్చినా... దురదృష్టవశాత్తూ బంతి గోల్‌పోస్ట్‌కు కాస్త దూరంగా వెళ్లింది. చివరి క్వార్టర్‌లో పెనాల్టీని మన్‌దీప్ గోల్‌గా మలచడంతో ఆధిక్యం 20కు పెరిగింది. చివరకు 58వ నిమిషంలో నెదర్లాండ్స్ ఆటగాడు సాండర్ గోల్ సాధించినా... అది ఆ జట్టును పరాజయం నుంచి కాపాడలేకపోయింది.

టైటన్స్ మళ్లీ ధమాల్



- గుజరాత్ దెబ్బకు విలవిల
- 19-29 తేడాతో చిత్తు
- 9 మ్యాచ్‌ల్లో గెలిచింది 1
- 7 పరాజయాలు 1 టై

అహ్మదాబాద్ : ఐదో సీజన్‌లో తెలుగు టైటాన్స్ పరాజయాల పరంపరకు బ్రేక్ పడడం లేదు. ఈ సీజన్ ఇంటర్ జోన్‌లో భాగంగా బుధవారం నాడు గుజరాత్ ఫార్చ్యూన్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో చిత్తుగా ఓడిపోయింది. ప్రత్యర్థి జట్టులో సచిన్ 10, సుకేశ్ హెగ్డే 7 రైడ్ పాయింట్లతో చెలరేగడంతో 19-29 తేడాతో టైటాన్స్ కంగుతింది. పదేపదే డిఫెండర్లు పొరపాట్లు చేయడం, ప్రధాన రైడన్ రాహుల్ చౌదరి 20 నిమిషాలు కోర్టు బయటే ఉండటంతో అస్సలు పోటీలోకే రాలేదు. మొత్తంగా టోర్నీలో ఏడు మ్యాచ్‌లు ఓడిపోయింది.



మరోవైపు గుజరాత్ వరుసగా ఐదో మ్యాచ్ గెలిచి సొంతవేదికలో సత్తా చాటింది.

తలైవాస్-స్టీలర్స్ మ్యాచ్ టై

ప్రొ కబడ్డీ ఐదో సీజన్‌లో ఇంటర్ జోన్ విభాగంలో హరియాణా స్టీలర్స్, తమిళ్ తలైవాస్ మధ్య జరిగిన మ్యాచ్ టై అయింది. ఆది నుంచి రెండు జట్లు నువ్వానేనా అన్నట్టు తలపడడంతో 25-25తో మ్యాచ్ టైగా ముగిసింది. తలైవాస్‌లో ప్రపంజన్ 7 రైడ్, అమిత్ హుడా 6 ట్యాకిల్ పాయింట్లతో అదరగొట్టారు. ప్రత్యర్థులు ఇద్దరూ 12 రైడ్, 10 ట్యాకిల్ పాయింట్లతో సమంగా నిలిచారు.

ఏటీపీ పురుషుల సింగిల్స్‌లో
నాదల్ నంబర్.1



ఒహాయో : స్పెయిన్ టెన్నిస్ స్టార్ రాఫెల్ నాదల్ మళ్లీ ప్రపంచ నంబర్.1 ర్యాంక్‌కు చేరుకోనున్నాడు. ఈ నెల 21న అధికారికంగా ప్రకటించనున్న ఏటీపీ సింగిల్స్ ర్యాంకుల్లో అతను టాప్ ర్యాంకులో నిలువనున్నాడు. దీంతో మూడేళ్ల తర్వాత అతను అగ్రస్థానానికి చేరుకోనున్నాడు. ఈ 31 ఏళ్ల స్పెయిన్ దిగ్గజం చివరిసారిగా 2014 జూన్‌లో ప్రపంచ నంబర్‌వన్ ర్యాంక్‌లో నిలిచాడు. సిన్సినాటి మాస్టర్స్ సిరీస్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్‌లో నాదల్ టాప్ సీడ్‌గా బరిలోకి దిగుతున్నాడు. ఈ టోర్నీ నుంచి స్విట్జర్లాండ్ స్టార్ రోజర్ ఫెడరర్, ప్రస్తుత నంబర్‌వన్ ర్యాంకర్ ఆండీ ముర్రే తప్పుకోవడంతో నాదల్ టాప్ ర్యాంక్‌కు మార్గం సుగమమైంది. రికార్డు స్థాయిలో 19 గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ గెలిచిన ఫెడరర్... ఈ ఏడాది ఆస్ట్రేలియా, వింబుల్డన్ టైటిళ్లతో తన ఫామ్ చాటాడు. మరోవైపు పదో ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్‌తో చరిత్ర సృష్టించిన నాదల్ కెరీర్‌లో 15 గ్రాండ్‌స్లామ్ సింగిల్స్ టైటిళ్లున్నాయి. త్వరలోనే యూఎస్ ఓపెన్‌కు సన్నద్ధమవుతున్న అతనికి సిన్సినాటి ఈవెంట్ సన్నాహకంగా ఉపయోగపడనుంది.

పేలవమైన ప్రదర్శనపై నివేదిక ఇవ్వండి

కొలంబో : భారత్‌తో మూడు మ్యాచ్‌ల టెస్టు సీరీస్‌లో పేవలమైన ప్రదర్శన చేసిన శ్రీలంక జట్టుపై విమర్శలు పెరిగాయి. అక్కడి అభిమానులు శ్రీలంక క్రికెట్ బోర్డు (ఎస్ఎల్‌సీ), సెలక్షన్ కమిటీపై గుర్రుగా ఉన్నారు. ఈ నేపథ్యంలో జట్టు ఘోర ఓటమిపై నివేదిక సమర్పించాలని ఆ దేశ క్రీడా మంత్రి దయాసిరి జయ శేఖర బోర్డును ఆదేశించారు. ప్రస్తుత జట్టు సామర్థ్యంపై తనకెలాంటి సందేహాలు లేవని దయాసిరి అన్నారు. అయితే ఓటమికి గల కారణాలను కచ్చితంగా తెలుసుకోవాలన్నారు. వెట్‌వాష్‌పై ఇప్పటికే రెండు గంటలు సమావేశంలో చర్చించామన్నారు. టీమిండియా ప్రపంచంలోనే అత్యుత్తమ జట్టన్న సంగతి మరిచిపోరాదన్నారు. ఓటమిని ఆ కోణంలోనూ పరిశీలించాల్సి ఉందని తెలిపారు. మాజీ సారథి, మంత్రి అర్జున రణతుంగ శ్రీలంక క్రికెట్ బోర్డును రద్దు చేయాలని కోరుతున్న సంగతి తెలిసిందే.

లంకలో వాలిన ప్రేమ జంట

- టెస్టు మ్యాచ్ తరువాత లభించిన గ్యాప్
- ఎంజాయ్ చేస్తున్న కోహ్లీ-అనుష్క జోడీ
- నెట్టింట్లో హల్‌చల్ చేస్తున్న ఫోటోలు



కొలంబో : మూడు టెస్టు మ్యాచ్‌ల సీరీస్‌ని 3-0తో కైవసం చేసుకున్న కోహ్లీ తన ప్రియురాలు, బాలీవుడ్ భామ అనుష్క శర్మతో కలిసి శ్రీలంకలో చక్కర్లు కొడుతున్నాడు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ఇప్పుడు నెట్టింట్లో హల్‌చల్ చేస్తున్నాయి. ఆతిథ్య శ్రీలంకతో వన్డే సిరీస్ ప్రారంభానికి కాస్త విరామం దొరకడంతో భారత క్రికెట్ జట్టు సారథి విరాట్ కోహ్లీ లంకలో అనుష్క శర్మతో కలిసి సేద తీరుతున్నాడు. ఈ నేపథ్యంలో ఓ హోటల్‌కి వెళ్లిన సమయంలో అభిమానులతో కలిసి ఫొటోలకు ఫోజిలిచ్చారు. ఇప్పుడు ఈ ఫొటోలే సామాజిక మాధ్యమాల్లో సందడి చేస్తున్నాయి. ఈ ఫొటోలో కోచ్ రవిశాస్త్రి కూడా ఉన్నారు. వెస్టిండీస్ పర్యటన అనంతరం కోహ్లీ.. తన అనుష్కతో కలిసి దిగిన ఫొటోని అభిమానులతో పంచుకున్న సంగతి తెలిసిందే. ఐదు వన్డేల సిరీస్‌లో భాగంగా భారత్-శ్రీలంక మధ్య తొలి వన్డే ఈ నెల 20న జరగనుంది.

దుబాయిలో ధోనీ క్రికెట్ అకాడమీ



కొలంబో : భారత క్రికెట్ జట్టు మాజీ ఆటగాళ్లు సౌరభ్ గంగూలీ, వీవీఎస్ లక్ష్మణ్, వీరేంద్ర సెహ్వాగ్ బాటలోనే మాజీ సారథి మహేం ద్ర సింగ్ ధోనీ కూడా పయనిస్తున్నాడు. ఇంతకీ ఏ బాట అన్నది అర్థం కాలేదా! క్రికెట్ అకాడమీని ప్రారంభించడంలో. ధోనీ త్వరలో ఓ క్రికెట్ అకాడమీని ప్రారంభించబోతున్నాడు. కాకపోతే అది ఇండియాలో కాదు యుఏఈలో. దుబాయ్ పసిఫిక్ స్పోర్ట్స్ క్లబ్ (పీఎస్‌సీ)తో సంయుక్తంగా కలిసి ధోనీ ఈ అకాడమీని నెలకొల్పనున్నాడు. దీనికి ధోనీనే బ్రాండ్ అంబాసిడర్. ధోనీతో కలిసి పని చేసేందుకు ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నట్లు ఈ సందర్భంగా పసిఫిక్ వెంచర్స్ ప్రతినిధి పర్వేజ్‌ఖాన్ తెలిపారు. ఈ అకాడమీ కి ఎమ్ఎస్ ధోనీ క్రికెట్ అకాడమీ (ఎమ్ఎస్‌డీసీఏ) పేరును పరిశీలిస్తున్నట్లు ఆయన చెప్పారు. యూఏఈలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఏర్పాటు చేయబోయే ఎమ్ఎస్‌డీసీఏ పై ధోనీకి సర్వ హక్కులు కలిగి ఉంటాయని, ఓ క్రికెటర్‌తో కలిసి కొత్త ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టడం ఇదే మొదటిసారని ఖాన్ అన్నారు. క్రికెట్ అకాడమీ ఏర్పాటు కోసం పీఎస్‌సీతో కలిసి పని చేయడం పట్ల ధోనీ సంతోషం వ్యక్తం చేశాడు. ఐదు వన్డేల సిరీస్ కోసం ధోనీ ప్రస్తుతం శ్రీలంకలో పర్యటిస్తున్నాడు.

బౌన్సర్ దెబ్బకు మరో క్రికెటర్ బలి



కరాచీ : బ్యాటింగ్ చేస్తున్నప్పుడు హెల్మెట్ ధరించకపోవడం ఆ యువ క్రికెటర్ ప్రాణాలను బలిగొంది. బౌలర్ విసిరిన రాకాసి బౌన్సర్‌కు బలయ్యాడు పాకిస్థాన్ బ్యాట్స్‌మన్ జుబైర్ అహ్మద్. ఆ దేశంలోని మర్దన్‌లో ఆగస్టు 14న జరిగిన ఓ మ్యాచ్‌లో ఈ ఘటన చోటు చేసుకొంది. అహ్మద్ నాలుగు లిస్ట్-ఏ మ్యాచ్‌లు ఆడాడు. టీ20ల్లో క్వెట్టా బియర్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు. యువ క్రికెటర్ మృతికి పాకిస్థాన్ క్రికెట్ బోర్డు సంతాపం ప్రకటించింది. జుబైర్ అహ్మద్ అకాల మరణం సురక్షితంగా ఉండాలన్న విషయాన్ని మరోసారి నొక్కిచెబుతోంది. అన్నివేళలా తప్పకుండా హెల్మెట్ ధరించాలి. జుబైర్ కుటుంబానికి మా ప్రగాఢ సంతాపం అని పీసీబీ అధికారిక ట్విటర్ ద్వారా తెలిపింది. ఆస్ట్రేలియా క్రికెటర్ ఫిలిఫ్ హ్యూస్ రాకాసి బౌన్సర్‌కే గాయపడి చనిపోయిన సంగతి తెలిసిందే.

బీసీసీఐ పాలకుల కమిటీ మరో నిర్ణయం
ఆఫీస్ బేరర్లను తొలగించాలని సుప్రీంకు వినతి

న్యూఢిల్లీ : సుప్రీం కోర్టు నియమించిన బీసీసీఐ పాలకుల కమిటీ మరో కీలక నిర్ణయం తీసుకుంది. తాత్కాలిక అధ్యక్షుడు సీకే ఖన్నా, కార్యదర్శి అమితాబ్ చౌదరి, కోశాధికారి అనిరుధ్ చౌదరి సహా బీసీసీఐ ఆఫీస్ బేరర్లందరినీ తొలగించాలని కోరింది. జస్టిస్ ఆర్ఎం లోధా బృందం సూచించిన సంస్కరణలు అమలు చేయడంలో వీరంతా విఫలమయ్యారని కోర్టుకు సమర్పించిన స్టేటస్ రిపోర్టులో నివేదించింది. తిరిగి ఎన్నికలయ్యేంత వరకు బోర్డు పరిపాలన, నిర్వహణ బాధ్యతలు తమకు, సీఈవో రాహుల్ జోహ్రీ నేతృత్వంలోని ప్రొఫెషనల్ కమిటీకి అప్పగించారని తెలిపింది.

అనురాగ్ ఠాకూర్, అజయ్ షిర్కే తరహాలోనే ప్రస్తుత పాలకులు సంస్కరణ అమల్లో నిర్లక్ష్యం వహించడంతో మరో ఆర్నెల్లు వృథా అయిందన్నారు. వీరంతా సంస్కరణలు అమలు చేసేంత పటిష్ఠ స్థితిలో లేరని వివరించింది. విధులు, బాధ్యతలు, అధికారాల విభజనలో ప్రొఫెషనల్ కమిటీతో బీసీసీఐ వ్యవహరించిన తీరును కోర్టుకు తెలిపారు. 2016 సెప్టెంబర్‌లో జస్టిస్ ఏపీ షా పదవీకాలం ముగిసిన తర్వాత అంబుడ్స్‌మన్ నియామకం చేయలేదన్నారు.

రిలయన్స్ జాతీయ ఫుట్‌బాల్ టోర్నమెంట్
రెండో సీజన్ షురూ



- కొచ్చీలో అట్టహాసంగా ప్రారంభించిన నీతా
- మూడు వేల విద్యా సంస్థలు, 60 వేల మంది విద్యార్థులు ప్రాతినిధ్యం
- 30 నగరాల్లో మ్యాచ్‌ల నిర్వహణకు శ్రీకారం

హైదరాబాద్ : రిలయన్స్ ఫౌండేషన్ యూత్ స్పోర్ట్స్(ఆర్ఎఫ్‌వైఎస్) జాతీయ ఫుట్‌బాల్ టోర్నమెంటు రెండో సీజన్ బుధవారం ప్రారంభమైంది. సమీప భవిష్యత్తులో భారత్‌ను బహుళ క్రీడల దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రారంభమైన ఈ టోర్నమెంట్ తొలి సీజన్‌ను విజయవంతంగా పూర్తి చేసుకొని రెండో సీజన్‌కు రెడీ అయింది. టోర్నీ నిర్వహక సంస్థ (ఆర్ఎఫ్‌వైఎస్) చైర్‌పర్సన్ నీతా అంబానీ ఈ టోర్నీని కోచిలో ప్రారంభించారు. రాజగిరి పబ్లిక్ స్కూల్‌లో వందలాది మంది పాఠశాల విద్యార్థుల కేరింత నడుమ భారత స్ట్రైకర్ సి.కే.వినీత్‌తో కలిసి నీతా అంబానీ ఈ సీజన్‌ను లాంఛనంగా ప్రారంభించారు. దేశంలోని 30 నగరాల్లో జరిగే ఈ టోర్నీకి ఆమె శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నీతా మాట్లాడుతూ... 'రిలయన్స్ ఫౌండేషన్ యూత్ స్పోర్ట్స్ పాఠశాలలు, కళాశాలల్లో క్రీడా స్ఫూర్తిని పెంచుతుంది. ఆర్ఎఫ్‌వైఎస్ ద్వారా ఏకీకృత క్రీడా వ్యవస్థను రూపొందించడమే మా లక్ష్యం. దీనిలో భాగంగా ఒలింపిక్ ప్రధాన క్రీడలన్నింటికీ సంపూర్ణ ప్రణాళిక మా దగ్గర ఉంది. దేశంలోని యువతకు క్రీడల ద్వారా తగిన అవకాశాలు కల్పించాలని కోరుకుంటున్నాం' అని నీతా అంబానీ అన్నారు. దేశంలో గ్రామీణ స్థాయి నుంచి ఆటను ప్రోత్సహించడంలో ఆర్ఎఫ్‌వైఎస్ అతిపెద్ద టోర్నీగా అవతరించనుంది. వచ్చే ఐదు నెలల్లో 3000 విద్యా సంస్థల నుంచి 60 వేలకు పైగా చిన్నారులు ఈ టోర్నీలో పాల్గొననున్నారు. తొలి ఏడాది 8 ఐఎస్ఎల్ జట్ల వేదికల్లో ప్రారంభమైన ఈ టోర్నీ ఈ సారి బెంగళూరు, అహ్మదాబాద్, షిల్లాంగ్, ఐజ్వాల్, ఇంఫాల్, హైదరాబాద్, జంషెడ్‌పూర్‌లలో కూడా జరుగనుంది. ఫుట్‌బాల్‌లో ప్రతిభకు పెట్టింది పేరైన కేరళ, గోవాలలోని ప్రతి పాఠశాల, కళాశాలకు ఆర్ఎఫ్‌వైఎస్ 2016-18 సీజన్ విస్తరించింది.



ఈ జాతీయ ఫుట్‌బాల్ టోర్నీ నాలుగు విభాగాల్లో జరుగుతోంది. జూనలియర్ బాలురు, సీనియర్ బాలురు, సీనియర్ బాలికలు, కళాశాల బాలురు విభాగాల్లో పోటీలు ఉంటాయి. ప్రతి నగరంలో ప్రీ క్వాలిఫయింగ్ రౌండ్‌లతో పోటీలు ప్రారంభమవుతాయి. అందులో సత్తాచాటిన జట్లు మెయిన్ డ్రాలో బరిలో దిగుతాయి. విజేతలుగా నిలిచిన జట్లు జాతీయ స్థాయిలో తలపడతాయి. మెయిన్ డ్రా నుంచి ఫైనల్స్ వరకు మ్యాచ్‌ల వీడియో ఫుటేజీలను రిలయన్స్ ఫౌండేషన్ యూత్ స్పోర్ట్స్ అందుబాటులో ఉంచనుంది.

ప్రతిభావంతుల్ని గుర్తించేందుకే...

దేవవ్యాప్తంగా ఉన్న సహజసిద్ధమైన ప్రతిభావంతుల్ని గుర్తించడానికి ఇదెంతగానో ఉపయోగపడుతుంది. అంతేకాకుండా వీడియో ఫుటేజీలను సాంకేతిక విశ్లేషణ కోసం పంపిస్తారు. ఇలా చేయడం ద్వారా ప్రారంభ దశలోనే విద్యార్థుల లోపాల్ని సరిదిద్దవచ్చు. దేశంలో గ్రామీణ స్థాయిలో క్రీడా వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు చిన్నారులు, యువత క్రీడ పట్ల ఆకర్షితులవడానికి ఈ టోర్నీ దోహదం చేయాలన్నది తన లక్ష్యమని అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ సభ్యురాలు నీతా అంబానీ అన్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·